ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించు వాటిని సహజ వనరుల అని పిలుస్తాం. నదులు, అడవులు, లోయలు, జలపాతాలు, ఖనిజాలు, గనులు, వన్య మృగాలు, మట్టి మొదలగునవి అన్ని ప్రకృతి మనకు ఇచ్చిన సంపద. ఈ విభాగం ఉష్ణమండల మాన్సూన్ శీతోష్ణస్థితి కలిగియుంది. అయితే విభాగంలోని అన్ని జిల్లాలలో ఏకరూప వాతావరణం లేదు. కోలార జిల్లా అతి ఉష్ణ మండలానికి చేరగా, శివమొగ్గ జిల్లా అత్యధిక వర్షం కురిసే ప్రదేశం అయితే, చిత్రదుర్గ అత్యల్ప వర్షం కురిసే జిల్లా మిగిలిన తుమకూరు, దావణగెరె, బెంగళూరు దక్షిణ (రామనగర), చిక్కబళ్ళాపురం సాధారణ వర్షం కురిసే జిల్లాలు.

ఈ విభాగంలోని అనేక ముఖ్య నదులు పశ్చిమ కనుమలలో జన్మిస్తాయి. ఈ విభాగపు ప్రముఖ నదులు – ఉత్తర పినాకిని, దక్షిణ పినాకిని, వేదావతి, శింషా, తుంగభద్రా, శరావతి, వరదా మొదలగునవి. శరావతి పశ్చిమ దిక్కుకు ప్రవహించు నది. దీనివలన ప్రపంచ ప్రసిద్ధి చెందిన జోగ్ జలపాతం శివమొగ్గ జిల్లాలో ఉంది. ముత్యాలమడు అను జలాశయం బెంగళూరు నగర జిల్లాలో ఉంది. గాజనూరు ఆనకట్ట లేదా తుంగా ఆనకట్టలు శివమొగ్గ జిల్లాలో ఉన్నాయి. ఈ విభాగంలో వందలాది ప్రసిద్ధ చెరువులున్నాలు. మైసూరు రాజులు అనేక ఆనకట్టలను నిర్మించారు. వాణివిలాస్ ఆనకట్ట అలాంటి వాటిలో ఒక నీటిపారుదల పథకం. ఇది చిత్రదుర్గ జిల్లాలోని హిరియూరు తాలూకాలో ఉంది. అదే విధంగా మార్కోనహళ్ళి జలాశయం తుమకూరు జిల్లా కుణిగల్ తాలుకాలో ఉంది.

© KTBS NOT TO BE REPUBLISHED

పర్యావరణ కాలుష్యం, అటవీ నాశనం, అతిగా నగరీకరణం మొదలగు కారణాలవలన చాలా నదులు పూడుకు పోతున్నాయి. బెంగళూరు నగర జిల్లాలోని అనేక నదులు నశించిపోయాయి. అనేక చెరువులు భూ ఆక్రమణ మరియు పరివర్తన వలన నాశనం అవుతున్నాయి. చెరువులు, జలమూలాలు మరియు భూగర్భజల రక్షణకు మనమందరం దృష్టి సారించవలసిన అవసరం ఉంది.

ఈ విభాగంలో అనేక ఖనిజ నిక్షేపాలున్నాయి. మొత్తం దేశంలో సమృద్ధమైన బంగారు గనులు కర్ణాటక రాష్ట్రంలో ఉండి, కోలార్ బంగారుగనిగా ప్రసిద్ధమైనది. అయితే అక్కడ బంగారం ఖనిజం అంత్యమైంది. చిత్రదుర్గ మరియు తుమకూరు జిల్లాలో ఇనుప ఖనిజ నిక్షేపాలున్నాయి. చిత్రదుర్గలో రాగి గనులున్నాయి.

1.1.3 అడవులు, వన్యజీవులు, జాతీయ ఉద్యానవనాలు

బెంగళూరు విభాగంలోని శివమొగ్గ జిల్లాలో దట్టమైన అడవులున్నాయి. బెంగళూరు నగర జిల్లాలో అటవీ ప్రదేశ విస్తీర్ణం తక్కువ. ఈ విభాగపు జిల్లాలలో నిత్య హరితారణ్య అడవుల నుండి ఆకులురాల్చే అడవులు వరకు అనేక రకాలైన అడవులున్నాయి. సహ్యాద్రి పర్వతశ్రేణి శివమొగ్గ జిల్లా సరిహద్దు భాగంలో సాగిపోతుంది. వెదురు, మర్రిచెట్లు, చింతచెట్లు, శ్రీగందం, దిండిగ, టేకు, తుమ్మ, మామిడి, వేపచెట్లు మొదలగునవి అక్కడి అడవులలో పెరుగుతాయి. చిరు అటవీ ఉత్పత్తులు చాలా మందికి ఆదాయ మూలాలు. ఈ విభాగంలోని చాలా ఎత్తైన కొండ చిత్రదుర్గ జిల్లాలోని హొలురామేశ్వర గుడ్డ. కవలదుర్గ, చంద్రగుత్తి, కొడచాద్రి, నందిదుర్గ మొదలగునవి ఇతర ప్రసిద్ధ కొండలు.

ఈ విభాగంలో చాలా రకాల వన్యజీవులున్నాయి. అవి అడవిపిల్లి, పులి, చిరుత, అడవి ఎనుము, అడవి పంది, ఎలుగుబంటి, తోడేలు మొదలగునవి. అటవీ రక్షణ కొరకు మరియు వన్యజీవుల పోషణకొరకు చాలా అటవీ సంరక్షణా కేంద్రాలు. వన్యజీవి సంరక్షణా కేంద్రాలు, జాతీయ ఉద్యానవనాలు స్థాపించబడ్డాయి. బెంగళూరు విభాగంలోని ప్రముఖ ధామాలు కింది విధంగా ఉన్నాయి.

జోగిమట్టి అడవీ సంరక్షణా కేంద్రం – చిత్రదుర్గ, బన్నేరుఘట్ట జాతీయ ఉద్యానవనం – బెంగళూరు, భద్ర వన్యప్రాణులధామం – శివమొగ్గ, శరావతి వన్యజీవుల ధామం – శివమొగ్గ,శెట్టిహళ్ళి వన్యప్రాణుల ధామం – శివమొగ్గ, గుడవి పక్షిధామం – శివమొగ్గ, కగ్గలడు పక్షిధామం–తుమకూరు, మండగద్దె పక్షిధామం – శివమొగ్గ, కగి రామదేవరబెట్ట డేగ పక్షిధామం – బెంగళూరు దక్షిణ (రామనగర), జయమంగలి కృష్ణమృగం వన్యప్రాణుల ధామం – తుమకూరు జిల్లా.

© KTBS NOT TO BE REPUBLISHED



పులి – బన్నేరుఘట్ట జాతీయ ఉద్యానవనం

పిల్లలూ, మీరు వన్యప్రాణులైన పులి, ఎలుగుబంటు, చిరుత, ఏనుగు, జింక మొదలగు వాటిని అటవీ ప్రదేశంలో చూడటానికి ఇష్టపడతారా? అలాగయితే మీ విభాగంలోగల వన్యప్రాణుల సంరక్షణా కేంద్రాలు, పక్షిధామాలను సందర్శించండి అడవులలోని జంతువులను చూసి సంతోషించండి.

© @KTBS NOT TO BE REPUBLISHED

1.1.4 వ్యవసాయం మరియు పరిశ్రమల అభివృద్ధి

వ్యవసాయం బెంగళూరు విభాగంలోని ప్రజల ప్రధాన వృత్తి. ఈ జిల్లాలో ఎక్కువగా మెట్ట (పొడి) భూమి వ్యవసాయం ఉంది. వర్షాన్ని నమ్ముకొనే ఇక్కడ వ్యవసాయం జరుగుతుంది. శివమొగ్గ జిల్లాలో చాలా ఎక్కువ చెరువుల నీటి పారుదల ప్రదేశం ఉంది. ఈ విభాగంలో ఇసుక మిశ్రమ ఎర్రమట్టి అధికంగా ఉంది. కొన్ని ప్రాంతాలలో నల్లమట్టి ఉంది. రాగి, మొక్కజొన్న, వరి, వేరుశెనగ, ద్విదళ ధాన్యాలు మొదలుగునవి ఈ విభాగంలోని ప్రముఖ పంటలు. కొబ్బరి కాయలు, వక్కలు, పత్తి, చెరకు మొదలైనవి ప్రముఖ వాణిజ్య పంటలు. పట్టు పరిశ్రమకు మూలమైన మల్బరీ ఆకులను బెంగళూరు గ్రామీణ, బెంగళూరు దక్షిణ (రామనగర) జిల్లాలలో పండిస్తారు. సపోట, బొప్పాయి, పనస, కమలా, అరటి మొదలగు పండ్లను పండించబడుతున్నాయి.

ఈ విభాగంలో నిత్యం ప్రజల ఎక్కువగా రాగిముద్ద మరియు అన్నం వినియోగిస్తారు. రాగి మరియు బియ్యం రొట్టెలు తింటారు. ఇటీవల గోధుమ చపాతీలు ఉపయోగించడం అలవాటు చేసుకొన్నారు, పండుగ రోజులలో పాయసం, హోళిగలు (ఒబ్బట్లు), తీపి పొంగల్, సేమియా మొదలగు తియ్యటి పదార్థాలు మరియు కొన్ని పండుగలలో మాంసాహారం సేవించే పద్ధతి ఉంది.

ప్రతి జిల్లా మరియు తాల్లూకాలలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌ను ప్రభుత్వం స్థాపించింది. అక్కడ రైతులు తమ సరుకులను అమ్మవచ్చు. ప్రభుత్వం జిల్లా మరియు తాలుకా కేంద్రాలలో గోదాములు నిర్మించింది. అక్కడ రైతులు తమ ఉత్పత్తులను నిల్వచేసుకోవచ్చు.

పరిశ్రమలు



సర్ యం. విశ్వేశ్వరయ్య



నాల్వడి కృష్ణరాజ ఒడెయర్

©KTBS NOT TO BE REPUBLISHED

మన రాష్ట్ర వివిధ రాజుల దివానుల కాలంలో అనేక కర్మాగారాలు అభివృద్ధి చెందాయి. కే. శేషాద్రిగారి దివాను కాలంలో శివన సముద్ర జల విద్యుత్‌శక్తి కేంద్రాన్ని ప్రారంభించబడింది. కె.జి. యఫ్ బంగారు గణి ప్రారంభానికి నాంది పలికింది. ఆ తరువాత సర్.యం. విశ్వేశ్వరయ్య, మిర్జా ఇస్మాయిల్ వారి కాలంలో అనేక పరిశ్రమలు ప్రారంభించబడ్డాయి. ప్రత్యేకంగా సర్.ఎం. విశ్వేశ్వరయ్య బహుమతలు అపారమైనవి. రాష్ట్ర పారిశ్రామిక వలయ నిర్మాత. సర్. ఎం. విశ్వేశ్వరయ్య, నాల్వడి కృష్ణరాజ ఒడెయరల ముందు చూపు కార్యరూపానికి ఇచ్చారు. దేశంలోనే ప్రముఖ పారిశ్రామిక కేంద్రం అయింది. శివమొగ్గ జిల్లాలోని భద్రావతిలో ఇనుము మరియు ఉక్కు కర్మాగారం ఉంది. అది 1923లో స్థాపించబడింది. దీనిని ఇప్పడు విశ్వేశ్వరయ్య ఇనుము మరియు ఉక్కు కర్మాగారంగా పిలువబడుతోంది. అక్కడ కాగిత పరిశ్రమ కూడా ఉంది. దీనిని 1936 లో స్థాపించారు. రాష్ట్రంలోని మొదటి సిమెంట్ కర్మాగారం భద్రావతిలో స్థాపించబడింది. తుమకూరు జిల్లాలోని అమ్మసంద్రంలో బిర్లా కంపెనికి చెందిన సిమెంట్ కర్మాగారం వుంది. బెంగళూరులో సమాచార సాంకేతిక జ్ఞానం మరియు బయోటెక్నాలజీ పరిశ్రమలు ఉన్నాయి, పరిశ్రమలు ఉద్యోగానికి మూలంగా ఉన్నాయి.

దుస్తుల ఎగుమతి వ్యాపారంలో కర్ణాటక దేశంలోనే రెండవ స్థానంలో ఉంది. దొడ్డబళ్ళాపుర మరియు ఆనేకల్‌లో ప్రభుత్వం సిద్ధదుస్తుల పార్కును స్థాపించింది. బెంగళూరులో విమాన పరిశ్రమ (ఎరోనాటిక్స్), ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక జ్ఞానం మరియు జీవ సాంకేతిక జ్ఞానం (Bio-technology) పరిశ్రమలు పని చేస్తున్నాయి. కొన్ని పరిశ్రమలు ప్రభుత్వం రంగంలో ఉండగా, మిగినవి ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్నాయి.

1.1.5. కళలు, సాహిత్యం, జానపదాలు, నాటకాలు, నృత్యం

ప్రాచీన కాలం నుండి కూడా ఈ విభాగం కళలు, సాహిత్యానికి ప్రసిద్ధి చెందింది. పన్నెండవ శతాబ్ధం వచన సాహిత్యానికి అపారమైన సేవ చేసిన అక్కమహాదేవి మరియు అల్లమ ప్రభువులు శివమొగ్గ జిల్లాలోని బళ్ళిగావెకు చెందినవారు. అదే విధంగా దాసుల పరంపరకు చెందిన శ్రీపాదరాయలు మొదలగువారు బెంగళూరు విభాగానికి చెందినవారు.



మాస్తివెంకటేశ్ అయ్యంగార్



కువెంపు




యు.ఆర్. అనంతమూర్తి



జి.ఎస్. శివరుద్రప్ప



నిసార్ అహ్మద్



పి. లంకేశ్



డి.వి. గుండప్ప



అనుపమనిరంజన్



యం.కె ఇందిరా



నా. డిసోజ



డా. సిద్ధలింగయ్య

© TEXT BOOK TO BE REPUBLISHED

ఆధునిక కాలానికి వస్తే రాష్ట్రకవి, అలాగే జ్ఞానపీఠ ప్రశస్తి పొందిన రచయిత కువెంపు ఈ విభాగానికి చేందినవారు. ఈ విభాగపు జ్ఞానపీఠ ప్రశస్తి పొందిన ఇంకా ఇద్దరు మాస్తి వెంకటేశ్ అయంగార్ మరియు డా. యు.ఆర్ అనంతమూర్తి. డి.వి. గుండప్ప, నిసార్ అహ్మద్, టి.పి. కైలాసం, ఎం.కె. ఇందిరా, త.రా.సు. డా. అనుపమా నిరంజన్, హ.మా. నాయక, వి. సీతారామయ్య, బి.జి.ఎల్. స్వామి, ఎం.వి. సీతారామయ్య, కె.వి. సుబ్బణ్ణ, జి. వెంకటసుబ్బయ్య, జి.ఎస్. శివరుద్రప్ప, బరగూరు రామచంద్రప్ప, డా. డి.ఆర్. నాగరాజ్, డా. సిద్ధలింగయ్య, నా. డిసోజ, దొడ్డరంగేగౌడ, ప్రతిభానంద కుమార్ మొదలగు వారు కన్నడ సాహిత్యాన్ని సంపన్నం చేసిన రచయితలు.

సాహిత్యం మాదరిగానే నాటక రంగంలో కూడా ఈ విభాగపు సాధన మహత్వమైనది. గుబ్బివీరణ్ణగారి పేరు కన్నడ నాటక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. నాటకరత్న, నాటక సార్వభౌమ అను బిరుదులు వారికి లభించాయి. కన్నడ రంగభూమి చరిత్రలోగమనించాల్సిన మరొక పేరు సుబ్బయ్యనాయుడు గారిది. వారు కన్నడ మొదటి వాక్చిత్ర సతీ సులోచనకు నటుడు. కల్చర్డ్ కమెడియన్ అని పేరు పొందిన కె. హిరణ్ణయ్యమరియు అతని కుమారుడు మాస్టర్ హిరణ్ణయ్యగారి రంగభూమి సేవ ప్రశంసనీయమైనది.నృత్య లోకానికి అపారమైన సేవ చేసిన శ్రీమతి మాయారావ్ బెంగళూరుకు చెందినవారు. ప్రస్తుతం బెంగళూరు చలనచిత్ర పరిశ్రమకు ప్రముఖ కేంద్రంగా ఉంది. నటులైన రాజ్‌కుమార్, విష్ణువర్ధన్, శంకర్‌నాగ్, అంబరీష్ మొదలైన నటులు చలనచిత్ర రంగంఅభివృద్ధికి కారణమయ్యారు. జానపద సాహిత్యం మరియు కళకు ఈ విభాగం ప్రసిద్ధి చెందింది. ప్రసిద్ధ జానపద నిపుణుడైన రచయిత హెచ్.ఎల్. నాగేగౌడగారు స్థాపించిన ''జానపదలోకం'' రామనగరం జిల్లాలో ఉంది.

NOT TO BE REPUBLISHED


రాజ్‌కుమార్


విష్ణువర్ధన్


శంకర్‌నాగ్


మాయారావ్



సుబ్బయ్య నాయుడు



హెచ్.ఎల్. నాగేగౌడ



గుబ్బివీరణ్ణ

బెంగళూరు విభాగం ప్రసిద్ధ జానపద కళలు: బెంగళూరులో ప్రతి సంవత్సరం జరుగు కరగ ఉత్సవం ఒక జానపద కళ. దక్షిణ కర్ణాటకలో ప్రసిద్ధి చెందిన సోమన నృత్యం మరొక జానపద ప్రదర్శనా కళ. ఈ విభాగానికి విశేషమైన జానపద నాటకం అనగా మూడలపాయ యక్షగానం. గారుడి నృత్యం, డొళ్ళు నృత్యం, కంసాలే నృత్యం మొదలగునవి ఇతర జానపద కళలు. చిత్రకళకు ఆర్.ఎస్. నాయుడు, రుమాలె చన్న బసవయ్య, వెంకటప్ప మొదలగు వారి సేవ వర్ణనాతీతం.



జానపద లోకం



కరగ ఉత్సవం



వెంకటప్ప ఆర్ట్ గ్యాలరీ

@KSBSTOBEFREE

1.1.6. విద్య మరియు ఆరోగ్యం

బెంగళూరు విభాగం విద్యకు సంబంధించి ఉత్తమ సాధన చేసింది. భారతరత్న ప్రశస్తి పొందిన ఇద్దరు ఈ విభాగంలోని చిక్కబళ్ళాపూర్, కోలార్ జిల్లాకు చెందినవారు. వారిలో ఒకరు సర్.యం. విశ్వేశ్వరయ్య, మరొక శాస్త్రవేత్త డా. సి.ఎన్. ఆర్. రావ్. నోబెల్ బహుమానం పొందిన సర్. సి.వి. రామన్ బెంగళూరులో పరిశోధన జరిపారు.



సిద్ధగంగా మఠం



శ్రీ శివకుమార్ స్వామీజి

@KTBS NOT TO BE REPUBLISHED

బెంగళూరు ప్రసిద్ధ విద్యాకేంద్రం. బెంగళూరు విభాగంలో అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇవి మాత్రమే కాక ఇక్కడ కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థలు మరియు వైజ్ఞానిక ప్రయోగాలయాలు ఉన్నాయి. బెంగళూరు, తుమకూరు, శివమొగ్గ దావణగెరెలలో విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. బెంగళూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కూడా ప్రభుత్వం ప్రాథమిక విద్యకు ప్రోత్సాహమిస్తూ వచ్చింది. అనేక ధార్మిక సంస్థలు విద్యారంగంలో పనిచేస్తున్నాయి. సిద్ధగంగా మఠం శ్రీ శివకుమార స్వామి గారి నేతృత్వంలో వేలాది పేద విద్యార్థులకు అక్షరాలు మరియు భోజన కార్యక్రమం నడుపుతోంది. బెంగళూరు దక్షిణ (రామనగర) జిల్లాలో జన్మించిన శ్రీ బాలగంగాధర స్వామీజి గారి నేతృత్వంలో అభివృద్ధి చెందిన ఆదిచుంచనగిరి మఠం యొక్క విద్యా సేవలు అపూర్వమైయుండి, మూలవిద్య, వృత్తి విద్యా కళాశాలలు నడుపుతోంది. చిత్రదుర్గలోని మురుఘ రాజేంద్ర మఠం మరియు సిరిగెరె తరళబాళు మఠాల విద్యా సేవలు కూడా గమనార్హమైనవి.



శ్రీ బాలగంగాధరనాథ స్వామీజి

ఈ విభాగం ఆరోగ్యానికి సంబంధించి కూడా మహత్తర సాధన చేసింది. అంటువ్యాధులను నిర్మూలింపబడినవి. శిశుమరణాల ప్రమాణ తగ్గింది. పోలియో, కలరా మొదలగు రోగాలు సంపూర్ణంగా నిర్మూలించబడ్డాయి. గ్రామీణ ప్రదేశాలలో మహిళలు మరియు పిల్లల పౌష్టిక ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆరోగ్య ఉపకేంద్రాలు ప్రజలకు వైద్య సౌకర్యాలు అందిస్తున్నాయి.ప్రతిజిల్లా కేంద్రంలో పరిశుభ్రమైన జిల్లా ఆసుపత్రులున్నాయి. పెద్ద పెద్ద గ్రామాలలో సముదాయ ఆరోగ్య కేంద్రాలున్నాయి. తాలుకా ఆసుపత్రులు తాలూకా కేంద్రాలలో ఉన్నాయి. సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని ఉత్తమ పరచడానికి ప్రభుత్వం అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24/7 కేంద్రాలుగా ప్రకటించింది గ్రామీణ ప్రాంతాలలోని గర్భిణిలకు సేవ చేయడానికి సంచార వాహన (Mobile Health Van) వ్యవస్థ చేయబడింది.

1.1.7 సాంస్కృతిక సంపద

బెంగళూరు విభాగం సాంస్కృతిక పరంగా సమృద్ధిగా ఉంది. అక్కడ అటవీ సంపద, జంతుసంపద, నదులు, లోయలు, గిరిధామాలు, ధార్మిక స్థళాలు, పర్యాటక కేంద్రాలు, సాంస్కృతిక ఉత్సవాలు, జాతరలు, పండుగలు మొదలగు వాటితో కూడిన అది సమృద్ధమైన విభాగం. రాజకీయ మహానుభావులు రాష్ట్ర నిర్మాణానికి అపారమైన సేవ చేశారు. కర్ణాటక ఏకీకరణకు కారణమైన కెంగల్ హనుమంతయ్యగారు ఈ విభాగానికి చెందినవారు. శ్రీముఖ్యమంత్రిగా ఉన్నప్పడు మన విధానసౌధ భవనం నిర్మాణమైంది. మరొక ఏకీకరణ పోరాటవీరుడు ఎస్. నిజలింగప్ప ముఖ్యమంత్రిగా అనేక రాష్ట్ర నిర్మాణ కార్యాలు చేపట్టారు. మన రాష్ట్రంలో సమాజవాద ఉద్యమానికి పునాది వేసిన శాంతవేరి గోపాలగౌడగారు శివమొగ్గ జిల్లాకు చెందినవారు. పరిసర పోషణకు మారుపేరు సాలుమరద తిమ్మక్క, మన దేశ క్రికెట్‌కు సేవ అందించిన అనిల్‌కుంబ్లె, యోగా క్షేత్రంలో అసాధారణ సాధన చేసిన బి.కె.ఎస్. అయ్యంగార్ మరియు మల్లాడిహళ్ళి శ్రీరాఘవేంద్ర స్వామీజి ఈ విభాగానికి చెందినవారు. ఈ విభాగంలో చాలా దర్శనీయ స్థళాలున్నాయి.

NOT TO BE REPUBLISHED @KTBS



విధానసౌధ



లాల్‌బాగ్

1.1.8. స్వాతంత్ర్య సమరయోధులు




కెంగల్ హనుమంతయ్య



ఎస్. నిజలింగప్ప

@KTBS NOT TO BE REPUBLISHED

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఈ విభాగంలోని చాలా మంది మహానుభావులు పాల్గొన్నారు. శ్రీ. కె.సి. రెడ్డి విశాల మైసూరు రాష్ట్రమొదటి ముఖ్యమంత్రి, రెండవ ముఖ్యమంత్రి కెంగల్ హనుమంతయ్య, విశాల మైసూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిశ్రీ ఎస్. నిజలింగప్ప, సమాజవాద ప్రముఖుడు శ్రీశాంతవేరి గోపాలగౌడ, కడిదాల్ మంజప్ప, తి.తా శర్మా, భాగీరథమ్మ మొదలగువారు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. శ్రీ కెంగల్ హనుమంతయ్య మరియు శ్రీ ఎస్. నిజలింగప్ప కర్నాటక ఏకీకరణకు కారకులు.



శ్రీ శాంతవేరి గోపాలగౌడ

అభ్యాసాలు

I. ఖాళీలను సరైన పదంతో పూర్తిచేయండి.

1. బెంగళూరు విభాగంలో _____ జిల్లాలున్నాయి.
2. బెంగళూరు విభాగంలో అతి ఎక్కువ వర్షపాతం గల జిల్లా _____
3. బన్నేరు ఘట్ట జాతీయ ఉద్యానవనం _____ జిల్లాలోవుంది.
4. మల్బరీ ఆకు _____ పరిశ్రమకు మడి సామాగ్రి.
5. ప్రముఖ జానపద మ్యూజియం 'జానపదలోక' ను స్థాపించినవారు_____
6. బెంగుళూరు నగరంలో ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవం _____
7. మైసూరు రాజ్యానికి ప్రథమ ముఖ్యమంత్రి పేరు _____
8. బెంగళూరు దక్షిణ (రామనగర) జిల్లాలోవున్న పక్షిధామలో _____ పక్షులను రక్షించబడును.

II. కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

9. ప్రాచీన కాలంలో కర్ణాటకను పరిపాలించిన మూడు రాజవంశాలు ఏవి?
10. ఈ విభాగాన్ని పరిపాలించిన రెండు పాళెగార్ల (సామంతులు) పేర్లు రాయండి?
11. సహజ వనరులు అనగా నేమి? ఉదాహరణమివ్వండి.
12. బెంగళూరు విభాగంలో త్రాగునీటి కొరత ఏర్పడుటకు కారణాలేవి?
13. బెంగళూరు విభాగంలోని రెండు జలపాతాల పేర్లు రాయండి.
14. బెంగళూరు విభాగంలో గల చాలా ఎత్తైన గుట్ట పేరు రాయండి?
15. బెంగళూరు విభాగంలో గల రెండు పక్షిధామాల పేర్లు తెల్పండి.

@KTBS NOT TO BE REPUBLISHED

16. బెంగళూరు విభాగంలోని ప్రముఖ ఆహార పంటలు ఏవి?

17. బెంగళూరు విభాగంలో ఏ స్థళాలలో తయారైన దుస్తుల పార్కులు స్థాపించబడినవి?

18. జ్ఞానపీఠ పురస్కారం పొందిన బెంగళూరు విభాగానికి చెందిన ముగ్గురు రచయితల పేర్లు రాయండి?



కార్యాచరణలు:

- బన్నేరుఘట్ట జాతీయ ఉద్యానవనం సందర్శించి, అక్కడి జంతువుల పట్టీని తయారు చేయండి. వాటి చిత్రాలు సేకరించండి. దాని ఒక నివేదికను తయారు చేయండి.
- బెంగళూరు నగరంలోగల ప్రముఖ పరిశ్రమల జాబితాను చేయండి. వాటి చిత్రాలను సంగ్రహించి ఒక ఆల్బంను తయారు చేయండి.

©KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

1.2 మైసూరు విభాగం



మైసూరు విభాగపు జిల్లాలవారి భూపటం

@KTBS NOT TO BE REPUBLISHED

మైసూరు మన ప్రాంత (నాడు) మరొక పరిపాలనా విభాగం. మైసూరు ప్రారంభంలో ఒడెయర్ రాజ్య (సంస్థానం) రాజధాని. ఈ విభాగంలో ఎనిమిది జిల్లాలున్నాయి. అవి మైసూరు, మండ్య, హాసన, చిక్కమగళూరు, ఉడుపి, దక్షిణ కన్నడ, చామరాజ నగర్‌మరియు కొడగు. ఈ విభాగంలోని పాలనా కేంద్రం మైసూరు. విభాగం నదులకు, పర్వతాలకు, అడవులకు, వన్యమృగాలకు, కాఫీ తోటలకు, తీరప్రాంతాలకు, ఓడరేవులకు ప్రసిద్ధి చెందినది.

1.21. చారిత్రిక నేపథ్యం:



చిక్కదేవరాజ ఒడెయర్

మైసూరు రాజరిక చరిత్ర గంగుల కాలం నుండి స్పష్టంగా ప్రారంభమయినదని చెప్పబడుతుంది. తలకాడు గంగుల రాజధాని. తరువాత చోళులు, హోయ్సళలు మరియు విజయన గర రాజులు మైసూరు ప్రదేశంలో పాలన జరిపారు.

మైసూరు అనేక శతాబ్దాల కాలం ఒడెయార్ల వంశపాలనలో ఉండేది. అది కొన్ని సంవత్సరాలు హైదర్ ఆలి మరియు అతని కుమారుడు టిప్పు సుల్తాన్‌ల పరిపాలనలో ఉండేది. చరిత్ర పరంగా మరియు పౌరాణిక పరంగా మెసూరుమహిషనాడు అని పిలవబడేది. పురాణాల ప్రకారంపార్వతీదేవి చాముండేశ్వరీ రూపం ధరించిమహిషాసురున్ని సంహరించింది. మహిషాసురున్ని సంహరించిన స్థలమే మైసూరు అయింది. యదురాయ అనువారు ఒడెయర్ వంశపు మొదటి రాజు. చిక్క దేవరాజ ఒడెయర్‌గారు ప్రసిద్ధ రాజు అయ్యారు. వారి తరువాత సింహాసనానికి వచ్చిన రాజులు బలహీనులుగా ఉండేవారు. ఆ సమయంలో సైన్యాధిపతి అయిన హైదర్ ఆలి పాలనను వశపరచుకొన్నాడు. అతడు మరియు అతని కుమారుడు టిప్పు సుల్తాన్ 1761 నుండి 1799 వరకు పరిపాలన చేశారు. టిప్పు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలను చేశారు. ఫ్రెంచ్ వారితో సహాయ సంధానం నడిపి ఆంగ్లేయులను దేశంనుండి బయటికి పంపే ప్రయత్నంచేశారు.



టిప్పు సుల్తాన్

టిప్పుసుల్తాను 1799లో ప్రాణాలు కోల్పోయను టిప్పు సుల్తాన్ మరణం తరువాత మైసూర్ పరిపాలన మరలా ఒడెయర్ల చేతిలోకి వచ్చింది. ఆంగ్లేయులు 1831లో పాలనను తను వశంలోనికి తీసుకున్నారు. అయితే 1881లో తిరిగి పాలనను ఒడెయార్లకు అప్పగించారు. 20వ శతాబ్ధపు ప్రారంభంలో నాల్వడి కృష్ణరాజ ఒడెయర్ పాలనలో చాలా సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. విశేషంగా విద్య, సంస్కృతి, నీటిపారుదలకు వారు ప్రాధ్యాన్యత ఇచ్చారు. సర్.యం. విశ్వేశ్వరయ్య మరియు సర్. మీర్జా ఇస్మాయిల్ వారి దివాన్‌గిరిలో మైసూరు సంస్థానం అనంతమైన ప్రగతి పొందింది. 1947లో భారత దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత మైసూర్ భారత గణతంత్ర దేశంలో విలీన చెందింది.

© KSBS NOT TO BE REPUBLISHED



నాల్వడి కృష్ణరాజ ఒడెయార్



సర్.యం. విశ్వేశ్వరయ్య



సర్. మిర్జా ఇస్మాయిల్



రాణీ ఆబ్బక్క

మైసూరు విభాగంలోని వేర్వేరు జిల్లాల్లో వివిధ రాజవంశాలు పాలించిన చరిత్ర ఉంది. కొడగు ప్రదేశాన్ని చాలా రాజవంశాలు పాలించాయి. హొవేరి వంశం 17వ శతాబ్దంలో తన పాలనకు స్థాపించింది. బిదనూరు వారి రాజధాని. హొవేరి రాజులలో దొడ్డ వీరప్ప ప్రసిద్ధ రాజు. చిక్కవీరరాజు చివరి రాజు బలహీనుడిగా ఉండేవాడు. దానిని ఉపయోగించుకుని ఆంగ్లేయులు పరిపాలనను తమ వశంలోనికి తీసుకున్నారు. స్వాతంత్ర్యానంతరం కొడగు ప్రత్యేక రాజ్యంగా ఉండేది. అయితే 1956లో అది కర్ణాటకలో విలీనమయినది. కెళది సంస్థానం మరొక రాజవంశం. ఉల్లాల రాణీ ఆబ్బక్క పోర్చుగీసులకు వ్యతిరేకంగా పోరాడారని ఇక్కడి ప్రతీతి.

© KTBS NOT TO BE REPUBLISHED

కర్ణాటకలోని తీర ప్రదేశాన్ని తుళునాడు అని పిలిచేవారు. దక్షిణ కన్నడ మరియు ఉడిపి జిల్లాలతో కూడిన తుళునాడును 7వ శతాబ్దం నుండి 14వ శతాబ్దం వరకు అలుపరాజ వంశస్థులు పరిపాలించారు. వేర్వేరు కాలాలలో ఉద్యావరం, మంగళపురం, హుంచ మరియు బనవాసులు అళుపర రాజధానులుగా ఉండేవి. తుళునాడులో చాలా మంది పాళేగార్లు పాలించారు. వారిలో పుత్తిగే చౌటలు, బంగవాడి బంగలు, కార్కళ బైరవ రాజులు, కారగోడుకు చెందిన కుంబళరాజులు మొదలగు వారు ప్రసిద్ధులు.

తీర ప్రాంతాన్ని ఆంగ్లేయులు కెనరా అని పిలిచేవారు. 1801లో వారు ఆ ప్రాంతాన్ని వశపరచుకున్నారు. ఆంగ్లేయులు తీర ప్రాంతాన్ని 1860లో ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడగా విభజించారు. దక్షిణ కన్నడ జిల్లాను 1997లో విభంజించి ఉడుపి జిల్లాను ఏర్పాటు చేయబడింది.

1.2.2. సహజ వనరులు

మైసూరు విభాగం వివిధ రకాల వాతావరణాలతో కూడిన ప్రదేశం. ఈ విభాగానికి చెందిన ఉడుపి మరియు దక్షిణ కన్నడ జిల్లాలు విశాలమైన తీర ప్రాంతాలు కలిగి ఉన్నాయి. ఎత్తైన పర్వత శ్రేణులు, దట్టమైన అటవీ ప్రాంతం మరియు విశాలమైన తీరప్రాంతం కలిసి ఉండడం వలన ఇక్కడి వాతావరణాన్ని శీతోష్ణమండల ఋతు పవనాల వాతావరణం అని పిలవబడుతున్నది.

ఈ విభాగంలోని వాతావరణం తీవ్రమైన చలి మరియు సరాసరి ఉష్ణమండలంతో కూడి ఉన్నాయి. మండ్య మరియు మైసూరు జిల్లాలు పొడి వాతావరణంతో కూడి ఉన్నాయి. ఈ విభాగంలోని ఉడుపి జిల్లాలో ఎక్కువ వర్షపాతం ఉంటే మండ్య జిల్లాలో చాలా తక్కువ వర్షపాతం ఉంటుంది. వివిధ రకాల వాతావరణం, వివిధ రకాల వర్షపాతం, పర్వతాలు, అడవులు మొదలైన విభిన్నతల వల్ల వివిధ రకాల పంటలు పండిస్తారు. ఇక్కడ పండే ముఖ్యమైన పంటలు రాగి, వరి, మినుములు, పెసర్లు, బీన్స్, జొన్న మొదలైనవి. ఇక్కడ పండే వాణిజ్య పంటలు కాఫి, చెరుకు, పొగాకు, వక్క, యాలకులు, కమలా ఫలాలు, అనాస పండ్లు, జీడి పప్పు మొదలైనవి. భారత దేశంలో మొదట కాఫిని చిక్కమగళూరు జిల్లాలో పండించడం జరిగింది. ఈ విభాగంలోని చాలా ప్రదేశాలలో తమలపాకులు పండించడం జరుగుతుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

సమాజ వనరుల దృష్టిలో ఇది సమృద్ధిమైన విభాగం, కొడగు, దక్షిణ కన్నడ, మైసూరు, చిక్కమంగళూరు మొదలైన జిల్లాలలో వివిధ రకాల అడువులు ఉన్నాయి. టేకు, శ్రీగంధం, కానుగ, నంది, మత్తే మొదలైన చెట్లు ఇక్కడ పెరుగుతాయి. ఈ అడవులు అనేక రకాల ఉత్పత్తులకు పేరుగాంచినవి. బంక, తేనె, మైనం మరియు అడవి పండ్లు మొదలైనవి చిట్టడవుల ఉత్పత్తులు.

ఈ విభాగం చాలా పెద్ద మరియు చిన్న పర్వతాలను కలిగి ఉంది. సుబ్రమ్మణ్య బెట్ట (కొండ), గోపాల స్వామి బెట్ట, మలై మహాదేశ్వర బెట్ట, బిళిగిరి రంగన బెట్ట,

ముళ్ళయ్యనగిరి, కెమ్మణ్ణగుండి, చాముండి బెట్ట, శ్రావణ బెళగోళలోని చంద్రగిరి, ఇంద్రగిరి మొదలైనవి ప్రముఖ కొండలు.

దట్టమైన అడవులకు పేరుగాంచిన మైసూరు విభాగం జీవ వైవిద్యానికి పేరుగాంచినది. పులి, చిరుత, అడవి కుక్కలు, జింకలు, నక్కలు, అడవి దున్నలు, వివిధ రకాల పాములు మొదలైన వన్యజీవులు ఇక్కడి అడవులలో నివసిస్తాయి. మండ్య జిల్లాలోని బన్నూరు ఉత్తమ ఉన్ని గొర్రెలకు పేరుగాంచినది.

ప్రసిద్ధ నదులు: కావేరి, హేమావతి, హారంగి, నేత్రావతి, కుమారధార, వేదావతి, కపిల, యాగచి, గంగొళ్ళి మొదలైనవి. ఇక్కడ అనేక జలపాతాలు ఉన్నాయి, అవిగగనచుక్కి, బరచుక్కి, అబ్బి, ఇర్పు, హెబ్బె జలపాతాలు మొదలైనవి ఈ విభాగంలో కలవు.

మైసూరు విభాగంలోని జిల్లాలలో లభించే ముఖ్య ఖనిజాలు బాక్సైట్, ఫెల్‌సైట్, క్రోమైట్, సున్నపురాయి, గ్రానైట్, మ్యాంగనీస్ మొదలైనవి. మన దేశంలో ఫిల్‌సైట్ మైసూరు జిల్లాలో మాత్రమే లభిస్తుంది. ఈ విభాగంలోని దక్షిణ కన్నడ మరియు ఉడుపి జిల్లాలు తీర ప్రాంత జిల్లాలు. ఇక్కడ ఓడరేవులు కలవు. ఈ జిల్లాలు సముద్ర మత్స్య పరిశ్రమకు ప్రసిద్ధి చెందినవి. ఇక్కడ నుండి చేపలు వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేయబడుతాయి. ఇక్కడ వేలాదిమంది మత్స్యకారులకు ఇది జీవనాధారం. కొడగు, చిక్కమంగళూరు, మైసూరు జిల్లాలు కొయ్య దిమ్మెల అమ్మకపు కేంద్రాలు.

NOT TO BE REPUBLISHED © KTBS



గగన చుక్కి-బరచుక్కి జలపాతం



తీర ప్రాంతంలోమత్స్య పరిశ్రమ

1.2.3. అడువులు, వన్య జీవులు, జాతీయ ఉద్యానవనాలు:


ఆదివాసి సముదాయం

మైసూరు విభాగం దట్టమైన అడవులకు ప్రసిద్ధి. మైసూరు, కొడగు, చిక్కమంగళూరు, హాసన మొదలైన జిల్లాలు వైవిధ్యమైన దట్టమైన అటవీ ప్రాంతాలతో కూడి ఉన్నవి. బండిపురం, నాగరహొళె, మలెమహదేశ్వర బెట్ట (కొండ), పుష్పగిరి మొదలగునవి ప్రసిద్ధ అటవీ ప్రదేశాలు. ఇక్కడ అనేక విధములైన చిరు అడవుల ఉత్పత్తుల లభిస్తాయి. ఇవి ఆదివాసి జాతుల వారికి ఆహారం, ఆదాయ మూలాలు. మైసూరు విభాగంలోని జిల్లాలు అతి ఎక్కువ ఆదివాసులకు (బుడకట్టు) నివాస స్థళాలు. జేను కురుబరు అతి ఎక్కువ జనసంఖ్య గల ఆదివాసి సముదాయం. మైసూరు, చామరాజనగర జిల్లాలలో వారు ఎక్కువగా నివసిస్తున్నారు.

దక్షిణ కన్నడ మరియు ఉడుపి జిల్లాలో కొరగ ఆదివాసులు ఉన్నారు. వీరు చాలా వెనుకబడిన ఆదివాసులు. కొడగు జిల్లాలలో కనిపించే ఆదివాసుల సమూదాయం పదనగా మలెకుడియరు. వీరిని కొడగు, దక్షిణ కన్నడ జిల్లాలలో మనం చూడవచ్చు. చామరాజనగర జిల్లాలో నివసిస్తున్న సోలిగ మరోరకపు ఆదివాసులు. వీళ్ళే కాకుండా, హక్కిపిక్కి, యరవరు, హలస, మేదర మొదలగు ఆదివాసులు ఈ విభాగంలో ఉన్నారు.

పులి మన జాతీయ జంతువు. పులి సంరక్షణా పథకాలు రాష్ట్రంలో అమల్లో ఉంది. రాష్ట్రంలోని ఐదు పులి సంరక్షణా వన్యజీవుల కేంద్రాలలో మూడు మైసూరు విభాగంలో ఉన్నాయి. బండిపురం, నాగరహొళె, భద్రా పులి సంరక్షణా కేంద్రాలు. ఇదే విధంగా ఏనుగు సంరక్షణా పథకాలు అమలు చేయబడ్డాయి. ఏనుగుల దంతాలు, పులి చర్మాల కోసం వాటిని అక్రమంగా చంపుతున్నారు. వీటిని అరికట్టి వాటి సంతానాన్ని రక్షించు ఉద్దేశంతో పులి సంరక్షణా పథకం మరియు ఏనుగు సంరక్షణా పథకం అమలు చేయబడ్డాయి. దేశంలోపులుల సంఖ్య చాలా ఎక్కువగా గల రాష్ట్రం కర్ణాటక.

©KTBS NOT TO BE REPUBLISHED



పులి



ఏనుగులు



అడవిదున్నలు



రంగన తిట్టు పక్షిధామం

మన రాష్ట్రంలో చాలా ఎక్కువ వన్యజీవి సంరక్షణ కేంద్రాలు, పక్షి సంరక్షణా కేంద్రాలు మైసూరు విభాగంలో ఉన్నాయి. రంగన తిట్టు పక్షిధామం, గుడవి పక్షిదామం, కొక్కరె (కొంగ) బెళ్ళూరు ప్రధాన పక్షిధామం కాగా, మేలుకోటె వన్యమృగ సంరక్షణ కేంద్రం, కావేరి వన్యమృగ సంరక్షణ కేంద్రం, మలైమహదేశ్వర వన్యమృగ సంరక్షణా కేంద్రం పుష్పగిరి వన్యధామం మొదలగునవి. మైసూరు విభాగంలోని ప్రసిద్ధ వన్యజీవుల సంరక్షణా కేంద్రాలు.మైసూరు జిల్లాలో రాజీవగాంధి నాగరహొళె జాతీయ ఉద్యానవనం ఉండగా, చామరాజనగర జిల్లాలోని బండీపురంలో జాతీయ ఉద్యానవనం ఉంది. ఖెడ్డ అను కార్యక్రమం ద్వారా అడవి ఏనుగులను అక్కడ సంరక్షిస్తున్నారు.

@KTBS NOT TO BE REPUBLISHED

1.2.4 వ్యవసాయం మరియు పరిశ్రమలు



పాడి పరిశ్రమ

వ్యవసాయం మన ప్రజల జీవనోపాధి. దానికి మైసూరు విభాగంలోని జిల్లాలు తక్కువేమి కాదు. మైసూరు జిల్లా మల్బరి పంటకు కొడగు, హాసన మరియు చిక్క మంగళూరు జిల్లాలు కాఫీ తోటలకు, మండ్య జిల్లా చెరకు పంటకు, దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాలు జీడిపప్పు, మిరియాలు, యాలకులు, రబ్బర్ పంటలకు

ప్రసిద్ధి. దేశంలోనే చిక్కమగళూరులోచాలా ఎక్కువ కాఫీ పండిస్తారు. వ్యవసాయ కార్యాచరణాలు కేవలం ఆహార పదార్థాలను పండించడానికి కేటాయించలేదు. ఈ విభాగంలోని జిల్లాలలో వ్యవసాయ పంటలు పండిచడంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, గొర్రెల పెంపకం మరియు తోటల పెంపకాల సంయుక్త కార్యాచరణాలు. ఈ విభాగంలో పండించు ముఖ్య పంటలు ఏవనగా వరి, రాగి, జొన్న, అనప, పెసర్లు, మినుములు మొదలగునవి. ఇక్కడ పండించు వాణిజ్య పంటలు పొగాకు, కాఫీ జీడిపప్పు, బంగాళదుంపలు, చెరకు, ప్రత్తి, బత్తాయి, కొబ్బరి మొదలగునవి.

మైసూరు విభాగంలోని వ్యవసాయానికి నాలుగు పథకాల నుండి నీటి పారుదల లభిస్తున్నది అవి కృష్ణరాజసాగర్, హారంగి, హేమావతి మరియు కబిని నీటి పారుదల పథకాలు. ఈ విభాగంలో వ్యవసాయాభివృద్ధికి ప్రయోజనం కలగడానికి చాలా వ్యవసాయ క్షేత్రాలు, వ్యవసాయ కళాశాలలు స్థాపించబడ్డాయి.

NOT TO BE REPUBLISHED © KTRS

మైసూరు విభాగంలో మైసూరు, మంగళూరు హాసన, చిక్కమగళూరు, మండ్య, మడికేరి మొదలగు పారిశ్రామిక కేంద్రాలుగా ఉన్నాయి. ఔషధ కర్మాగారాలు, కాఫీ క్యూరింగ్ పరిశ్రమలు, ఆహార శుద్ధీకరణ, ఎరువుల కర్మాగారాలు, పెట్రోలియమ్ శుద్ధీకరణ కేంద్రాలు, క్యాంప్‌కో చాక్లెట్ కర్మాగారం, చక్కెర కర్మాగారం, సిమెంట్ పరిశ్రమ మొదలగునవి మైసూరు విభాగంలో గల జిల్లాలలోగల పరిశ్రమలు. ఈ విభాగంలో భారీ పరిశ్రమలు తక్కువ. అయితే వేలాది చిన్న తరహా మరియు మధ్య తరహా పరిశ్రమలున్నాయి.

1.2.5 కళలు, సాహిత్యం, సంగీతం, జానపదాలు, నాటకాలు నృత్యాలు

మైసూరు విభాగం కళలు, సంగీత, జానపదాలు, నాటకాలు నృత్యాలు మొదలగు కళలో సంపన్నంగా ఉంది. మైసూరు నగరాన్ని కళలకు పుట్టినిల్లుగా చెప్పతారు. తీర ప్రాంత జిల్లాలు యక్షగానం, బయలాటకు పేరుగాంచాయి. యక్షగానం జాతీయ

మరియు అంతర్జాతీయ గుర్తింపు పొందింది. కంసాళె నృత్యం, చౌడికె కళ, వీరగాసి నృత్యం, పటనృత్యం, నందికోలు మొదలగునవి ప్రజాదరణ పొందిన జానపద కళలు. కొడవ ఉత్తరి పండుగ, తీర ప్రాంత జిల్లాలలోని భూతారాధన, కంబళ మొదలగునవి విశిష్టమైన ప్రజాదరణ ఆచరణలు.

మైసూరు రాజభవనం కళలు, నాట్యం, సంగీతం మొదలగు వాటిని ప్రోత్సాహిస్తుండేది. దాని వలన మైసూరు సంప్రదాయ విశిష్టతగల నాట్యం, సంగీతం, వర్ణకళ మొదలగునవిరూపుగొన్నాయి. భరతనాట్యం, కర్ణాటక సంగీతం, నాటకాలకు రాజభవనం ప్రోత్సాహమిస్తుండేది. మైసూరు నగరంలో ప్రభుత్వం అనుదానిత నాటక సంఘం రంగాయణ స్థాపించింది. అది ఏడాది పొడవునా నాటకాలు తయారు చేసి, ప్రదర్శిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని వేర్వేరు పాంతాలలో కళామందిరం నిర్మించబడింది. మైసూర్‌లో భారీ కళామందిరం స్థాపించబడింది.



మైసూర్ రాజభవనం

@KTBS NOT TO BE REPUBLISHED



ఆర్.కె నారాయణ్

మైసూరు విభాగంలోని జిల్లాలు అనేక ప్రసిద్ధ రచయితలకు పుట్టిల్లు. హాసనకు చెందిన రాజారావ్ ఆంగ్లంలో ప్రసిద్ధ నవలా రచయిత. ఆర్.కె. నారాయణ్‌గారు మరొక ప్రసిద్ధ ఆంగ్ల నవలా రచయిత. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత శివరామ కారంత్ దక్షిణ కన్నడ జిల్లాకు చెందినవారు. కన్నడ భావగీతాలకు జీవం పోసిన కే.ఎస్. నరసింహస్వామి మైసూరునగరానికి చెందినవారు. గోరూరు రామస్వామి అయ్యంగార్, డా. ఎస్.ఎల్. బైరప్ప, ఎం. గోపాలకృష్ణ అడిగ, బి.ఎం. శ్రీకంఠయ్య, ఎ.ఎన్. మూర్తిరావ్, దేవనూరు మహాదేవ, అక్బర్ ఆలి, సారా అబూబకర్, ఆలనహళ్ళి కృష్ణ, పూర్ణచంద్ర తేజస్వి, కొడగు గౌరమ్మ, తిరుమలాంబ, త్రివేణి, నిరంజన్ మొదలగువారు కన్నడ సాహిత్యాన్ని సంపన్న చేసిన ఈ విభాగంలోని మహనీయులు. ఆర్.కె. శ్రీకంఠన్, వీణె శేషణ్ణ, పిటీలు చౌడయ్య, వీణె దొరస్వామి అయ్యంగార్ కద్రి గోపాలనాథ్ మొదలగువారు సంగీత ప్రపంచ దిగ్గజాలు. వ్యంగ్య చిత్రకారుడు ఆర్.కె. లక్ష్మణ్, రంగభూమికి చెందిన మహ్మద్ పీర్, చిత్రకళకు చెందిన కె.కె. హెబ్బార్, రంగభూమి మరియు చలన చిత్ర రంగానికి చెందిన బి.వి. కారంత్ ఆధునిక పూర్వ సాహిత్యపు సంచి హొన్నమ్మ, రత్నాకర వర్ణి, సింగారయ్య మొదలగువారు మైసూరు విభాగానికి చెందినసాంస్కృతిక సాధకులు. ఫీల్డ్ మార్షల్ జనరల్ కార్యప్ప, జనరల్ కె.యస్. తిమ్మయ్య దేశానికే కీర్తి తెచ్చిన సైనికాధికారులు. విజ్ఞానులైన రాజారామణ్ణ, యు.ఆర్. రావ్ గార్ల సాధన ప్రశంసనీయమైనది. సామాజిక న్యాయ హరికారుడైన దేవరాజ అరసు మైసూరు విభాగంకు చెందినవారు.

© KTBS NOT TO BE REPUBLISHED



బి.యం.శ్రీ



పిటీలు చౌడయ్య



కె.యస్. నరసింహస్వామి



రాజరామణ్ణ



కె.కె. హెబ్బార్



దేవనూరు మహాదేవ



ఫీల్డ్ మార్షల్‌జనరల్ కార్యప్ప



దేవరాజ అరసు

1.2.6. విద్య మరియు ఆరోగ్యం:

మైసూరు ఒక విద్యాకేంద్రం. ఈ విభాగంలో అక్షరాస్యత స్థాయి ఉత్తమంగా ఉంది. మైసూరు ఒడెయార్ల పాలనలో విద్యకు ప్రోత్సాహం లభించింది. శతాబ్ధ ఉత్సవాలు ఆచరించుకొంటున్న మైసూరు విశ్వవిద్యాలయం 1916లో ప్రారంభమయినది. ఈ విభాగంలోని చాలా జిల్లాలలో వైద్య మరియు ఇంజినీరింగ్ కళాశాలలున్నాయి. ఈ విభాగంలోని ప్రముఖ జిల్లా అయిన దక్షిణ కన్నడ జిల్లాలో మంగళూరు విశ్వవిద్యాలయం ఉంది. ఈ విభాగంలో చాలా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలున్నాయి. మైసూరు నగరంలో కేంద్రీయ ఆహార సాంకేతిక పరిశోధనాలయం సిఎఫ్‌టిఆర్‌ఇ (సెంట్రల్ ఫుడ్ టెక్నాలజి రీసర్చ్ ఇన్సిట్యూట్) ఉంది విద్యారంగానికి సుత్తూరు మఠం సేవ అపారం. ఈ విభాగంలో విద్య మరియు ఆరోగ్య రంగానికి ధర్మస్థళమరియు మణిపాల్ సంస్థల సేవ గమనించదగినది.

ఈ విభాగంలోని అన్ని జిల్లాలలో కూడా జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి. గ్రామీణ ప్రదేశంలో ప్రజలకు ఆరోగ్య సేవ అందించుటకుఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ పిల్లలకు రోగనిరోధక సూదిమందు (టీకాలు) ఇవ్వబడుతుంది. గర్భిణి మరియు బాలింతల ఆరోగ్య నిర్వహణకు ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు ఉన్నారు. ఈ విభాగంలో శిశుమరణాల ప్రమాణం తక్కువ స్థాయిలో ఉంది. ప్రజల అర్ధాయువు ఉత్తమంగా ఉంది. తల్లుల మరణ ప్రమాణం కూడా తక్కువ స్థాయిలో ఉంది. ఇవన్నీయు ప్రజల ఉత్తమ ఆరోగ్య సూచికలు.

© KTBS NOT TO BE REPUBLISHED



రోగ నిరోధక సూదిమందు ఇస్తుండుట

1.2.7. విభాగంలోని సాంస్కృతిక సంపద



గోమటేశ్వర విగ్రహం – శ్రావణ బెళగొళ



దేశప్రధాన మంత్రి అయిన
శ్రీ.హెచ్.డి. దేవేగౌడగారు ఈ విభాగంలోని హాసన్ జిల్లాకు చెందినవారు



హుత్తరి పండుగ, కొడగు



సుత్తూరు మఠం

@KTBS NOT TO BE REPUBLISHED

మైసూరు విభాగం సాంస్కృతికపరంగా సంపన్న విభాగం. ఈ జిల్లాలలో ప్రకృతి సంపదతో నిండి తులతూగుతోంది. సమృద్ధమైన నదులు, దట్టమైన అడవులు, వైవిధ్యమయమైన వన్యప్రాణులు, ఒళ్ళుగగుర్పరచే జలపాతాలు, కళలు వాస్తుశిల్ప వైభవం, సాహిత్యం, కళలకు పుట్టిల్లు మైసూరు విభాగంలోని జిల్లాలు. మండ్య జిల్లా చక్కెరకు ప్రసిద్ధికాగా, హాసన, చిక్కమగళూరు జిల్లాలు కాఫీకి ప్రసిద్ధి చెందాయి. యక్షగానం కళకు తీర ప్రాంత జిల్లాలు ప్రసిద్ధికాగా, కంసాలె నృత్యానికి చామరాజనగర్ ప్రసిద్ధి. సోమనాథపురం, బేళూర్ చెన్నకేశవ దేవాలయాల మధనిక విగ్రహాలు, శ్రావణ బెళగొళలోని గోమటేశ్వరుని ఏక శిలా విగ్రహం, మెరుస్తున్న హళేబీడు, మూడబిద్రి, మొదలైన ప్రఖ్యాతిగాంచిన దేవాలయాలకు ప్రసిద్ధి కెక్కాయి. మైసూరు విభాగంలోని జిల్లాలన్నీ పర్యాటకానికి ప్రసిద్ధి చెందిన క్షేత్రాలు ఉన్నాయి. కావేరి నది మన రాష్ట్రంలోని జీవనది. అది కొడగు జిల్లాలోని తలకావేరిలో ఉద్భవిస్తుంది. 320 కిలో మీటర్ల పొడవుగా కోస్తా తీరం ఉంది. మత్స్యపరిశ్రమ, ఓడరేవులు, సముద్రం మీద సాహస క్రీడలు, విద్యాకేంద్రాలు మొదలగునవి ఈ విభాగంలో ఉన్నాయి. మైసూరు విభాగం సాంస్కృతిక పరంగా సమృద్ధమైనది.

© KTBS NOT TO BE REPUBLISHED

1.2.8 మైసూరు విభాగంలోని స్వాతంత్ర్య సమరయోధులు

మైసూరు విభాగంలోని జిల్లాలు స్వాతంత్ర్య పోరాటంలో ముందంజలో ఉండేది. మహాత్మాగాంధీకి ప్రియమైన ఖాదీ కేంద్రాలు, కుటీర పరిశ్రమలు కూడా ఇక్కడ విస్తారంగాఉనికిలో ఉండేవి. మంగళూరుకు చెందిన కుద్మల్ రంగరావ్ అస్పృశ్యత నిర్మూలనకుతమ జీవనాన్నే పణంగా చేశారు. తగడూర్ రామచంద్రగారు గాంధీగారి అనుచరులు. ఈయన అస్పృశ్యత నివారణకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. హెచ్.సి. దాసప్ప, యశోధరమ్మ దాసప్ప, కార్నాడ్ సదాశివరావ్, హెచ్.కె వీరణ్ణగౌడ, కెటి. భాష్యం, కమలాదేవిచట్టోపాధ్యాయ, కె.వి. శంకరగౌడ, కె. రామకృష్ణ కారంత, సి.యం. పూణచ్చ మొదలగువారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అనేక మంది కర్నాటక ఏకీకరణలో కూడా పాల్గొన్నారు. ఈ విధంగా మైసూరు విభాగంలో ఈ జిల్లాలు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. మైసూరు దసరా ఉత్సవం అంతర్జాతీయ స్థాయిలో ప్రజాదరణ పొందిన ఉత్సవం.

అభ్యాసాలు

I. ఖాళీలను సరైన పదంతో పూర్తిచేయండి.

1. దక్షిణ కన్నడ జిల్లాను విభజించి _____ సంవత్సరంలో ఉడుపి జిల్లాను ఏర్పాటు చేశారు.
2. మైసూరు విభాగంలోని _____ మరియు _____ తీరప్రాంత జిల్లాలు.
3. మన జాతీయ జంతువు _____
4. అడవి ఏనుగులను సంరక్షించు విధానాన్ని _____ అని పిలుస్తారు.
5. మైసూరు విభాగంలోని _____ జిల్లాలో చాలా ఎక్కువగా కాఫీపంట పండిస్తారు.
6. కొడగు జిల్లాలోని _____ లో కావేరి నది పుడుతుంది.
7. కుద్మల్ రంగారావ్ _____ నిర్మూలన కొరకు పోరాటం చేశారు.
8. మైసూరులో జరుగు ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవం పేరు _____
9. మైసూరు విభాగంలోని _____ మరియు _____ జిల్లాలలో ఓడరేవులు ఉన్నాయి.

II. క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

10. మైసూరు విభాగంలో ఎన్ని జిల్లాలున్నాయి?
11. మైసూరు అను పేరు రావడానికి కారణం తెల్పండి?
12. మైసూరు సంస్థానం అభివృద్ధికి 20వ శతాబ్దం ప్రారంభంలో కారణమైన ఒడెయర్ పేరు రాయండి?

@KTBS NOT TO BE REPUBLISHED

13. తీరప్రాంతాన్ని ఆంగ్లేయులు మొదట ఏమని పిలిచేవారు?

14. మైసూరు విభాగంలోని ప్రసిద్ధ నదుల పేర్లు రాయండి?

15. మైసూరు విభాగంలోని జిల్లాలలో చాలా ఎక్కువ వర్షం కురిసే జిల్లా, మరియు చాలా తక్కువ కురిసే జిల్లా ఏది?

16. మైసూరు విభాగంలోని జిల్లాలలో లభించు రెండు ఖనిజాల పేర్లు రాయండి?

17. మైసూరు విభాగంలోని తీర ప్రాంత జిల్లాలలో ప్రజల ముఖ్య ఉద్యోగమేమి?

18. మైసూరు విభాగంలలోని రెండు ప్రసిద్ధ అడవి ప్రాంతాలేవి?

19. మైసూరు విభాగంలో నివసిస్తున్న రెండు ఆదివాసి జాతుల పేర్లు రాయండి?

20. రెండు పక్షిధామాలు మరియు రెండు వన్యజీవి సంరక్షణ కేంద్రాల పేర్లు రాయండి?

21. మైసూరు విభాగంలోని రెండు జాతీయ ఉద్యానవనాలను పేర్కొనండి?

22. మైసూరు విభాగంలో గల ఆరు ముఖ్య పంటలు తెల్పండి?

23. మైసూరు విభాగంలో వ్యవసాయానికి నీటిపారుదలను అందించే రెండు నీటిపారుదల పథకాలేవి?

24. మైసూరు విభాగంలోని మూడు ముఖ్య పరిశ్రమలను పేర్కొనండి?

25. కొడగువారు ఆచరించు పంటకోత పండుగ పేరేమిటి?

26. కర్ణాటక ప్రభుత్వ నాటక సంస్థ రంగాయణ కేంద్రస్థానం ఏ నగరంలో ఉంది?

27. ఇద్దరు కన్నడ ప్రసిద్ధ నవలా రచయితల పేర్లు రాయండి?

28. మైసూరులో శతాబ్ధి ఉత్సవాలు ఆచరిస్తున్న విశ్వవిద్యాలయం పేరు రాయండి?

©KTBS NOT TO BE REPUBLISHED

29. గ్రామీణ ప్రదేశంలో ప్రజలకు ఆరోగ్య సేవ అందించే కేంద్రాల పేరేమి?

30. రెండు ఆరోగ్య సూచికలను పేర్కొనండి?

31. మైసూరు విభాగానికి చెందిన ఇద్దరు ప్రసిద్ధ ఆంగ్ల నవలా రచయిత పేర్లు రాయండి?

32. స్వాతంత్ర్య పోరాటంతో పాటు అస్పృశ్యతా నిర్మూలన ఉద్యమంలో పాల్గొన్న ఇద్దరు సంఘసంస్కర్తల పేర్లు రాయండి?

33. శ్రావణ బెళగొళ దేనికి ప్రసిద్ధి?

34. మైసూరు విభాగానికి చెందిన నలుగురు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు రాయండి?



కార్యాచరణలు:


- మైసూరు విభాగంలోని జిల్లాలలో గల ప్రాచీన దేవాలయాలు మరియు వాటిని నిర్మించిన రాజ వంశాలను పట్టి చేసి, వాటి చిత్రాలు సేకరించండి.
- మైసూరు విభాగంలో వేర్వేరు జిల్లాలలో గల గోమటేశ్వర విగ్రహాలుగల స్థలాల పేర్లు పట్టిచేసి, ప్రతి విగ్రహం ఎత్తును సేకరించండి. ఆ నివేదికలో చిత్రాలు అతికించండి.

© @KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

1.3 కలబురగి విభాగం (కలబుర్గి)

కలబురగి విభాగంలో 7 జిల్లాలున్నాయి. అవి కలబురగి, బీదర్, బళ్ళారి, విజయనగరం, రాయచూరు, కొప్పళ మరియు యాదగిరి. ప్రారంభంలో నాలుగు జిల్లాలు ఉండేవి. అయితే 1997లో రాయచూరు జిల్లాను విభజించి కొప్పళ జిల్లాగా ఏర్పాటు చేశారు. కలబురగి జిల్లాను విభజించి యాదగిరి జిల్లా డిశంబర్ 31, 2009న ఉనికిలోనికి వచ్చింది. 2021 అక్టోబర్ 2న బళ్ళారి జిల్లాను విభజించి కొత్తగా విజయ నగర జిల్లాగా ఏర్పాటు చేశారు.



కలబురగి విభాగపు జిల్లాలవారి భూపటం

1.3.1 చారిత్రక నేపథ్యం



శిలాశాసనం



సన్నతి

ఈ విభాగంలోని జిల్లాలకు చాలా సుధీర్ఘ ప్రాచీన చరిత్ర ఉంది. చరిత్ర పూర్వ అవశేషాలు ఇక్కడ చూడవచ్చు. చరిత్ర ప్రారంభంలో ఈ ప్రదేశం మౌర్యుల పాలనకు చెంది ఉండేది. తరువాత అది శాతవాహనుల పాలనకులోబడింది. అశోకుని చాలా శిలాశాసనాలు అక్కడ లభించాయి. క్రీ.శ. 8వ శతాబ్దంలో మాన్యఖేట (ఇప్పటిమళఖేడ) కలబురగి జిల్లాలో ఉంది. కల్యాణ చాళుక్యుల తరువాత పాలించారు. బసవ కల్యాణ వారి రాజదాని. విజయనగరరాజుల రాజధాని హంపి. ప్రసిద్ధ వచనకారుడు బసవణ్ణగారినేతృత్వంలో జరిగిన వచన ఉద్యమకేంద్రం కల్యాణం కలబురగి విభాగానికి చెందినది. తరువాత మధ్యయుగంలో బహమని రాజులు అధికారంలోనికి వచ్చారు వారి రాజధాని కలబురగి. బహుమని మరియు విజయనగర సామ్రాజ్యాల పతనానంతరం కలబురగి ప్రదేశం హైదరాబాద్ నిజామ్ పాలనకు లోనైంది. తరువాత 1948లో నిజామ్ సంస్థానం భారతదేశ గణతంత్ర రాజ్యంలో విలీనమైంది. రాష్ట్రాల పునవర్విభజన చట్టం ప్రకారం 1956లో నిజామ్ సంస్థానం ఆధీనంలోనున్న బీదర్, కలబురగి మరియు రాయచూరు జిల్లాలు కర్నాటకలో విలీనమయ్యాయి. కలబురగి విభాగ కేంద్రం అయింది. మద్రాసు ప్రాంతానికి చెందిన అవిభాజిత బళ్ళారి జిల్లా కర్నాటకలో విలీనమయింది.

బహమని మరియు విజయనగర పాలనానంతరం చాలా మంది పాళెగార్లు ఆ ప్రదేశం లో స్వతంత్రులైరి. వారిలో హరపన హళ్ళి, జరిమలె, సండూరు మరియు సురపురం పాళేగార్లు ప్రసిద్ధులు. సురపురం/సురపుర సంస్థానం యొక్క కృష్ణప్ప నాయకుడు మరణిం చిన తరువాత అతని కుమారుడు వెంకటప్ప నాయకుడు అధికారంలోనికి వచ్చారు.

© SKTRS NOT TO BE REPUBLISHED

ప్రథమ స్వాతంత్ర్య సమరం గురించి తెలుసుకున్న వెంకటప్ప నాయకుడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం బందించారు. అయితే ఆంగేయులు వెంకటప్ప నాయకున్ని కారాగారం లోకి బందించారు. ఆంగ్లేయులు సురపురంను హైదరాబాద్ నిజామ్‌కు బహుమానంగా ఇచ్చారు. ఆ విధంగా బీదర్, కలబురగి మరియు రాయచూరు జిల్లాలు నిజామ్ సంస్థానంలో భాగమయ్యాయి. ఆ జిల్లాలు 1956లో కర్నాటక/మైసూరు రాష్ట్రంలో విలీనం చెందాయి.

హైదరాబాద్-కర్నాటక ప్రదేశాల విమోచనా పోరాటం:

భారదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం తన సంస్థానాన్ని భారతదేశ గణతంత్ర దేశంలో విలీన చేయడానికి ఒప్పుకోలేదు. దాని వలన విసుగు చెందిన ప్రజలు నిజామ్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. ఈ భాగంలోని స్వాతంత్ర్య పోరాటానికి స్వామి రమానంద తీర్థులు నేతృత్వం వహించారు. నిజాం ఆధీనంలోనున్న హైదరాబాద్-కర్నాటక ప్రదేశ విమోచనా పోరాటంలో సరదార్ శరణగౌడ ఇనాందార్, శివమూర్తి అళవండి, శిరూరు వీరభద్రప్ప ప్రభురాజపాటీల్ సంగనాళ, పుండలీకప్ప మొదలగువారు. వారు నిజామ్ పాలనకు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేశారు. నిజమ్ ప్రభుత్వం ప్రజలను హింసించడం ప్రారంభించింది రజాకారులు అను నిజామ్ ప్రైవేట్ సైన్యానికి వ్యతిరేఖంగా ప్రజలు తీవ్ర పోరాటచేశారు. కేంద్ర ప్రభుత్వం నేరుగా చర్య తీసుకుని నిజామ్ సంస్థానాన్ని గణతంత్ర భారతదేశంలో సెప్టెంబర్ 17, 1948లో విలీనం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య జవాబుదారిగా అప్పటి గృహశాఖమంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్‌గారు వుండేవారు.

చారిత్రికంగా వివిధ రాష్ట్ర పరిపాలనకు లో బడిన కలబురగి ప్రదేశ ప్రజలు వివిధ రకాల కష్టాలకు గురి అయినారు. ఇది వారి రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధి పై ఆశలను కోల్పోయినారు. చారిత్రికంగా జరిగిన అన్యాయాలను పరిచేయడానికి 2012లో 98వ రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొని ఉద్యోగాలు మరియు విద్యలో వీరికి ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా కొత్త సవరణ మార్గాలను ప్రభుత్వ సృష్టించింది.

1.3.2. సహజ వనరులు

కలబురగి విభాగంలోని ప్రముఖ నదులు భీమ, తుంగభద్రా, కృష్ణ, ముల్లామారి, బెణ్ణతొర మొదలగునవి. కారంజా ఆనకట్ట బీదర్ జిల్లాకు వరం అయింది. నలుపు, ఎరుపు మరియు ఒండ్రుమట్టి ఈ విభాగంలో కలవు. కొప్పళ మరియు రాయచూర్ జిల్లాలలో

NOT TO BE REPUBLISHED © KTBS

వరిని ప్రముఖంగా పండిస్తారు. చెరకు ఇక్కడి ప్రముఖ వాణిజ్య పంట. ప్రత్తి, ఆముదాలు, కుసుమలు, జొన్నలు, బీన్స్, కంది మొదలైనవి ఈ విభాగంలోని ప్రముఖ పంటలు. ఈ విభాగంలోని జిల్లాలలో అటవీ ప్రదేశం తక్కువగా ఉంది. బళ్లారి జిల్లాలోని సండూరు తాలూకాలో దట్టమైన అటవీ ప్రదేశం ఉంది. బీదర్ జిల్లాలో చిట్టడవి ప్రదేశం ఉంది. కొప్పళ జిల్లాలో అటవీ ప్రదేశ వైశాల్యం కనిష్టంగా ఉంది.

ఈ విభాగంలోని జిల్లాలలో లభించు ప్రముఖ ఖనిజాలు వెండి, సిలికాన్, బంగారం (రాయచూరు జిల్లా), ఇనుప ఖనిజం, సున్నపురాయి, మ్యాంగనీసు ముడి పదార్థం (బళ్ళారి, విజయనగరం), గ్రానైట్ శిలలు ఈ విభాగంలోని అన్ని జిల్లాల్లో లభిస్తాయి.



తుంగభద్రా ఆనకట్టు



ఇనుము గని

తుంగభద్రా ఆనకట్టు ఈ విభాగంలోని రాయచూరు, బళ్ళారి జిల్లాలకు నీటి పారుదల అందిస్తున్నది. కృష్ణానదికి అడ్డంగా నిర్మించిన బసవసాగర ఆనకట్ట రాయచూరు మరియు కలబురగి జిల్లాల వ్యవసాయానికి నీటి పారుదల అందిస్తున్నది. కారంజా పథకం బీదర్ జిల్లా వ్యవసాయానికి నీటిపారుదల అందిస్తున్నది.

NOT TO BE REPUBLISHED @KTBS

1.3.3. అడవులు, వన్యజీవుల సంరక్షణా కేంద్రాలు

కలబురగి విభాగం అటవీ కొరత గల విభాగం. పెద్ద పెద్ద వన్యజీవులు లేవు. లంగూర్, జింక, నక్క, కోతి, ఎలుగుబంటి, తోడేలు, అడవికుక్క మొదలగునవి ప్రముఖ వన్యజీవులు ఇక్కడ ఉన్నాయి. బళ్ళారి జిల్లాలోని దరోజిలో ఎలుగుబంటి సంరక్షణా కేంద్రం ఉన్నది రాయచూరు జిల్లాలో జింకలు కనబడతాయి.



దరోజి ఎలుగుబంట్ల సంరక్షణా కేంద్రం

1.3.4. వ్యవసాయం మరియు పరిశ్రమలు



హట్టి బంగారు గని

కలబురగి విభాగంలో ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయం. ఇక్కడ వర్షపాతం తక్కువ. వర్షాధారంగా పంటలు పండిస్తారు. వర్షపాతం తక్కువ కావడం వలన ఇక్కడ కరువులు ప్రజలను పీడిస్తాయి. ఈ విభాగంలోని జిల్లాలనుకరువు పీడిత జిల్లాలుగా పిలువ బడుతున్నాయి. ఈ విభాగంలోని ప్రముఖ పరిశ్రమలు ఇనుము మరియు ఉక్కు, చక్కెర, సిమెంట్, విద్యుత్ కేంద్రం మొదలగునవి. ఈ పరిశ్రమలు స్త్రీ పురుషులకు ఉద్యోగావకాశాల ఇస్తున్నాయి. బళ్ళారి మరియు కొప్పళ జిల్లాలలో అధిక పరిమాణంలో ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు కలవు బీదర్ జిల్లా బిదరి కళ పేరుగాంచింది. ఈ విభాగంలో పర్యాటకం అభివృద్ధి చెందుతోంది. ఈ విభాగంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలు – బళ్ళారి జిల్లాలోని హంపి, తుంగభద్రా ఆనకట్ట, కలబురగి జిల్లాలోని సన్నతి, ఖ్వాజా బందే నవాజ్ దర్గా, బీదర్ జిల్లాలోని కోట, బసవ కల్యాణం, రాయచూరు జిల్లాలోని హట్టి బంగారుగని మొదలగునవి. మొత్తం భారతదేశంలోని బంగారం ఉత్పత్తి చేయు కేంద్రం రాయచూరు జిల్లా హట్టిలో ఉంది.

1.3.5. కళలు, సాహిత్యం, సంగీతం, జానపదాలు, నాటకాలు నృత్యం

కలబురగి విభాగంలోని జిల్లాలు ఆర్థికంగా వెనుకబడి వుండవచ్చు అయితే కళలు, సాహిత్యం, సంగీతం, జానపదాలు, నాట్యం మొదలగు విషయాలలో అది సంపన్నమైనది. సాహిత్యానికి సంబంధించి కలబురగి విభాగానికి ప్రాచీన చరిత్ర ఉంది. కన్నడ ప్రాచీన గ్రంథం 'కవిరాజ మార్గం' రాష్ట్రకూటులు పాలనా కాలంలో రచించ బడింది.ఆది కవి పంప, రాజు అరికేసరి ఇచ్చిన రాజాశ్రయంలో తన మహత్వమైన కావ్యం 'విక్రమార్కుని విజయం' రాశాడు. కన్నడంలో ముగ్గురు కవిత్రయాలను గుర్తించబడింది. వారు పంప, పొన్న మరియు రన్న, ఈ ముగ్గురు కలబురగి విభాగానికి చెందినవారు. కన్నడంలో ప్రథమ వ్యాకరణ గ్రంథం 'శబ్దమణి దర్పణం'ను రాసిన కేశిరాజ కలబురగి జిల్లాకు చెందినవారు.

© DSERT NOT TO BE REPUBLISHED

వచనోద్యమం: కర్ణాటకలో 12వ శతాబ్దంలో జరిగిన ప్రముఖ సంఘ సంస్కరణోద్యమంగా కీర్తికెక్కిన వచనోద్యమం కలబురగి విభాగంలోని కల్యాణ నగరంలో జరిగింది. బసవణ్ణ, అల్లమ ప్రభు, అక్కమహాదేవి, జేడర దాసిమయ్య, సిద్ధరామ మొదలగు శివశరణులు సిద్ధి సాధన చేసిన కార్యక్షేత్రం కలబురగి విభాగం. ఈ ఉద్యమంలో వ్యతిరేకంగా వచనోద్యమ యుద్ధం ప్రకటించింది. ఈ ఉద్యమంలో భాగంగా అణగారిన సామాజిక రంగంలోని చాలా మంది స్త్రీపురుషులు వచనాలు రాశారు.



బసవణ



పురందరదాసరు

దాస సాహిత్యం: కలబురగి విభాగంలోని రాయచూరు జిల్లా దాస సాహిత్యానికి పుట్టినిల్లు. శ్రీవ్యాసరాయల నేతృత్వంలో దాస కూటమిని రూపొందించబడినది. పురందరదాసు కనకదాసు, రాఘవేంద్ర తీర్థులు మొదలగువారు కీర్తనలు రాశారు. దాససాహిత్యం తర్వాతి కాలంలో కర్ణాటక సంగీత వారసత్వ కానుకను ఇచ్చింది. అనేక దాసకృతులు, కీర్తనలు, సుళాది, ప్రబంధనామావళి మొదలైన సంగీతరచనల ద్వారా కన్నడ సాహిత్యం ప్రసిద్ధి చెందింది.

© KTBS NOT TO BE REPUBLISHED

తత్వ పదకారులు:

వచనోద్యమం, దాససాహిత్యం, ప్రాచీన కవితలు మొదలగు విషయాల ద్వారా ప్రభావితులైన ప్రజలు తత్వపదాలను నిర్మించారు. జాపద కళాకారులు, సాధు-పుంగవులు, ఫకీరులు పాడిన పాటలను తత్వపదాలు అని పిలువవచ్చు. 18 మరియు 19వ శతాబ్దాలలో అనేక తత్వకారులు లింగ అసమానతకు వ్యతిరేఖంగా, అస్పృశ్యత నివారణకు, అసత్యంకు వ్యతిరేకంగా డబ్బు సంపాదనలకు వ్యతిరేకంగా తమ తత్వ పదాలలో వ్యంగ్యాస్త్రాలు చేశారు. చెన్నూర్ జలాల్ సాబ్, హనుమంతవ్వ మొదలగువారు తత్వపదాలను రాశారు. చాలామంది నిరక్షరాస్యులు తత్వపదాలను కూర్చి పాడినారు.

ఆధునిక కాలానికి వస్తే కలబురగి విభాగంలో సాహిత్య క్షేత్రాన్ని అభివృద్ధి చేసిన వారు సిద్దయ్య పురాణిక, జయతీర్థ రాజపురోహితుడు, శాంతరసుడు, పండిత్

తారానాథ్, బీచి, ముదేనూరు సంగణ్ణ, సింపి లింగణ్ణ, శ్రీమతి శైలజ చడవణ, జయదేవి తాయి లిగాడె చెన్నణ్ణవాలీకార, జంబణ్ణ అమంచింత మొదలగువారు. సంగీత ప్రపంచానికి కలబురగి విభాగం అపారమైన సేవ చేసింది. సిద్ధరామ జంబలదిన్ని, పం. తారానాథ్, గజల్ గుండమ్మ, సుభద్రమ్మ మన్సూర్ మొదలగువారు సంగీత ప్రపంచానికి సేవ చేశారు. చిత్రకళలో ప్రసిద్ధులైన ఎస్. యం. పండిత్‌గారి పేరు ముందంజులో ఉంది. జానపద నాటకానికి వస్తే కలబురగి విభాగంలో దొడ్డాట, సణ్ణాట, తోలుబొమ్మలాట ప్రదర్శన మొదలగునవి ప్రసిద్ధిలో ఉన్నాయి, తోలు బొమ్మలాటలో బెళగల్ వీరణ్ణ ప్రసిద్ధుడు.

నంది నాట్యం, అలావి నాట్యం, చౌడమ్మ నాట్యం, లంబాణి నాట్యం, కోలాటం, వీరగాసె, దురగ-మురగి మొదలగునవి జానపద కళారకాలు. ఎలుగుబంటు ఘటం, కోతికొమ్మ ఆట, మోహరం నాట్యం, పగటివేషగాళ్ళు మొదలగునవి జానపద విధానాలు. బీదర్ జిల్లాలోని బిదిరికళ, కిన్నాళ తోలు బొమ్మలు, కొప్పళ జిల్లా కౌదిలు మొదలగునవి ప్రసిద్ధిలో గల సాంప్రదాయ కళలు.

1.3.6 విద్య, ఆరోగ్యం:

మన రాష్ట్రంలో విద్యాపరంగా వెనుకబడిన యాదగిరి, రాయచూరు జిల్లాలు కలబురగి విభాగంలో ఉన్నాయి. విద్యా ప్రగతి సూచిక అయిన అక్షరాస్యతా ప్రమాణం ఇక్కడ కింది స్థాయిలో ఉంది. ఇటీవల అక్షరాస్యత స్థాయి ఉత్తమపడుతోంది. ఈ విభాగంలోని కలబురగి నగరంలో గుల్బర్గా విశ్వవిద్యాలయం మరియు అక్కడ కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉంది. రాయచూరు జిల్లాలో వ్యవసాయ విద్యాలయం, బళ్ళారి జిల్లాలోని విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మరియు విజయనగర జిల్లాలోని హంపి ప్రాంతంలోని కన్నడ విశ్వవిద్యాలయం ఉంది. బీదర్‌లో కర్నాటక పశువైద్య, పశు మరియు మత్సపరిశ్రమ విజ్ఞానాల విశ్వవిద్యాలయం ఉంది. కలబురగిలో ప్రసిద్ధ బుద్ధ విహారం ఉంది.



కొప్పళలోని గవిసిద్దేశ్వర మఠంతేరు

బళ్ళారి, కలబురగి, రాయచూరు, యాదగిరి, బీదర్‌లలో వైద్య కళాశాలలు ఉన్నాయి. ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్యంను అందించేందుకు ఉప ఆరోగ్య కేంద్రాలున్నాయి. విద్య మరియు ఆరోగ్య రంగంలో ప్రగతి వేగంగా జరుగుతోంది. అక్కడ పెద్ద ఇ.ఎస్.ఇ. ఆసుపత్రి ఉంది.

NOT TO BE REPUBLISHED © KTBS



బుద్ధ విహారం



గుల్బర్గా విశ్వవిద్యాలయం



ఖ్వాజా బందేనవజ్ దర్గా



నానక్ ఝరా



కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం



నరసింహ ఝరా

1.3.7. సాంస్కృతిక సంపద



కిన్నాళ బొమ్మలు

సంగీతం, సాహిత్యం, చిత్రకళలు, జానపదాలు, నాటకాలు, నృత్యాలు మొదలగు క్షేత్రాలలో కలబురగి విభాగంలోని జిల్లాలు కర్ణాటకకు అపారమైన సేవ చేశాయి. కర్ణాటకలోని ప్రాచీన నాలుగు రాజ వంశాలు వీటికి ఆశ్రయాన్నిచ్చాయి అవి:- రాష్ట్రకూటులు, కళ్యాణ చాళుక్యులు,బహుమని మరియు విజయనగర సామ్రాజ్యాలు. ఈ రాజవంశాల పాలనలో సాహిత్యం, కళలు, సంగీతాలకు ప్రోత్సాహం లభించింది. రంగభూమి వృత్తికి కూడా ఈ విభాగం పేరుగాంచింది.

బీదర్‌కు చెందిన బిదరి కళ, కిన్నాళ బొమ్మలు, కౌది మొదలగు కుటీర పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్ప కళలకు అది ప్రసిద్ధి. బీదర్‌లోని కోట, హంపీలోని స్మారకాలు, బసవకల్యాణలోని బసవ స్మారకాలు, కలబురగిలోని ఖ్వాజా బందే నవాజ్ దర్గా, సన్నతిలోని స్మారకాలు మొదలగునవి ఇక్కడ గల శిల్పకళల అద్భుత కళాఖండాలు.

NOT TO BE REPUBLISHED @KTBS

1.3.8. స్వాతంత్ర్య సమరయోధులు

కర్ణాటకలోని ఇతర ప్రాంతాలలో భారతదేశ స్వాతంత్ర్యం కొరకు మరియు కర్ణాటక ఏకీకరణ ఉద్యమాలలో పోరాటాలు జరిగితే కలబురిగి విభాగంలో స్వాతంత్ర్య పోరాటం, నిజాం సంస్థాన విమోచన ఉద్యమాలు మరియు కర్నాటక ఏకీకరణ ఉద్యమాలలో పాల్గొనాల్సి వచ్చింది. స్వాతంత్ర్యోద్యమానికి సంబంధించి కలబురగి విభాగంలో జరిగిన రెండుఅభివృద్ధులను గుర్తించుకోవాలి. మొదటిది ప్రజలలో జాతీయోద్యమం గురించి చైతన్యంకల్పించు ఉద్దేశ్యంతో ప్రారంభించిన వాచనాలయ ఉద్యమం, రెండవది పిల్లలకు విద్యనివ్వడానికి మరియు స్వాతంత్ర్య పోరాటం గురించి తర్ఫీదు ఇవ్వడానికి జాతీయ పాఠశాలల స్థాపన. నాలుగు జాతీయ పాఠశాలలు స్థాపించబడ్డాయి. అవి ఏవనగా–

1. నూతన విద్యాలయం, కలబురగి (1907).
2. ఉస్మానియా జాతీయ పాఠశాల, చించోలి.
3. విద్యానంద గురుకులం, కుకనూరు (1922).
4. హమ్‌దర్డ్ జాతీయ పాఠశాల, రాయచూరు (1922).

కలబురగి విభాగంలో ఆర్య సమాజం మరియు వందే మాతరం ఉద్యమాల నుండి స్వాతంత్ర్యోద్యమ ప్రేరణ కల్గింది. మహాగాంవ్‌లో కళ్యాణ శెట్టిగారు స్వాతంత్ర్య పోరాటం చేయటానికి తరుణ సంఘాన్ని స్థాపించారు. మహాగాంవ్‌కు చెందిన చంద్రశేఖర్ పాటిల్ దానికి అధ్యక్షుడై ముందుకు నడిపించారు. శ్రీరమానంద తీర్థులు ఈ విభాగంలోని ప్రముఖ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు.

నిజం పాలనకు విమోచనా ఉద్యమంలో ప్రముఖ పాత్రవహించిన వారిలో సర్దార్ శరణగౌడ ఇనాందార్ ప్రముఖులు. నిజామ్ యొక్క ప్రైవేట్ సైన్యం రజాకారులు కలబురగి విభాగంలో ప్రజలను అపారంగా హింసించారు. వారికి వ్యతిరేకంగా ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్త పరచారు. భారతదేశానికి ఆగస్ట్ 15, 1947 స్వాతంత్ర్యం వచ్చింది. కలబురగి విభాగానికి సెప్టెంబర్ 17, 1948న నిజాం సంస్థానం గణతంత్ర భారతదేశంలో విలీనం చెందింది.

NOT TO BE REPUBLISHED ©KTBS

అభ్యాసాలు

I. కింది ఖాళీలను పూరించండి.

1. కలబురగి విభాగంలోని జిల్లాలకు _____ లో స్వాతంత్ర్యం లభించింది.
2. కలబురగి విభాగంలోని _____ అను చోట బంగారు గని ఉంది.
3. బళ్ళారి జిల్లాలో _____ వన్యజీవి సంరక్షణా కేంద్రం ఉంది.
4. కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం _____ జిల్లాలో ఉంది.
5. విజయనగర జిల్లా హంపిలో గల విశ్వవిద్యాలయం పేరు _____

II. కింది ప్రశ్నలకు జవాబులివ్వండి

6. రాజ్యాంగంలోని ఏ అధికరణంలో కలబురగి విభాగంలోని జిల్లాలకు ప్రత్యేక హోదా ఇవ్వబడింది.?
7. నిజాం సంస్థానం ఏ సంవత్సరంలో గణతంత్ర భారతదేశంలో విలీనమయింది?
8. హంపి ఏ సామ్రాజ్య రాజధానిగా ఉండేది?
9. విజయనగర మరియు బహమని రాజ వంశాల పతనానంతరం పాలించిన రెండు పాళెగార్ల రాయండి?
10. కలబురగి విభాగంలోని రెండు ప్రముఖ నదులు ఏవి?
11. బీదర్ జిల్లాలోని ఒక ఆనకట్టు పేరు రాయండి?
12. బళ్ళారి, విజయనగర జిల్లాలకు నీటి పారుదలను అందిస్తున్న ఆనకట్టల పేర్లురాయండి?
13. కలబురగి విభాగంలోని ప్రముఖ పరిశ్రమలను పేర్కొనండి?
14. కలబురగి విభాగంలోని ఏ జిల్లాలలో బృహత్ మ్యాంగనీస్ ఖనిజ నిక్షేపాలున్నాయి?
15. కలబురగిలోని దర్గా పేరేమిటి?

© KTBS NOT TO BE REPUBLISHED

16. కలబురగి విభాగంలో ప్రాచీన కాలంలో రచించబడిన రెండు కవిత (కావ్యాలు)లు పేర్కొనండి?

17. వచనోద్యమం గురించి ఒక టిప్పణి రాయండి?

18. దాస సాహిత్యంలో సాధన చేసిన ఇద్దరు ప్రముఖ దాసల పేర్లు రాయండి?

19. కలబురగి విభాగంలోని జానపద నాట్యాలను పేర్కొనండి?

20. ఈ విభాగంలోని రాయచూరు జిల్లాలోగల విశ్వవిద్యాలయం ఏది?

21. బళ్ళారిలోగల విశ్వవిద్యాలయం ఏది?

22. కన్నడ విశ్వవిద్యాలయం ఎక్కడ ఉంది?

23. కలబురగి విభాగంలో స్వాతంత్ర్య పోరాటంతో పాటు ఇంకా రెండు ఉద్యమాలు జరిగాయి. అవి ఏవి?

24. నిజామ్ ప్రైవేట్ సైన్యం పేరేమి?

25. కలబురగి విభాగంలో స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా 20వ శతాబ్దంలో ప్రారంభమైన రెండు జాతీయ పాఠశాలల పేర్లు రాయండి?

26. హైదరాబాద్ నిజాం ల సంస్థానం ఏ తేదీన గణతంత్ర భారతదేశంలో విలీనమయింది?

27. కలబురగి విభాగంలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుని పేరేమి?

© DTBS NOT TO BE REPUBLISHED




కార్యాచరణం :

❋ కలబురగి విభాగంలోని జిల్లాలలో గల ఇనుము గనులు, ఇనుము మరియు ఉక్కు కర్మాగారాలను జాబితా చేయండి. వాటి చిత్రాలు సేకరించి, నివేదిక తయారు చేయండి.

✧✧✧✧

1.4 బెళగావి విభాగం

బెళగావి విభాగంలోని నాలుగు జిల్లాలు 1956 వరకు ముంబై ప్రాంతంలో ఉండేవి. రాష్ట్రాల పునర్విభజనలో కర్నాటకలో విలీనం చెందాయి. ఈ విభాగం లోని ధారవాడ జిల్లాను 1997లో విభజించి హావేరి మరియు గదగ జిల్లాలుగా ఏర్పాటు చేయబడ్డాయి. బీజాపుర (విజయపురం) జిల్లాను విభజించి బాగాలకోట జిల్లాను ఏర్పాటు చేయబడింది. ఈ విభాగంలో ప్రస్తుతం ఏడు జిల్లాలు ఉన్నాయి. అవి బెళగావి, ధారవాడ, హావేరి, గదగ, విజయపురం, బాగలకోటె మరియు ఉన్నర కన్నడ జిల్లా.



బెళగావి విభాగంలోని జిల్లాలు – భూపటం


© KTBS NOT TO BE REPUBLISHED

1.4.1 చారిత్రక నేపథ్యం

ఈ ప్రదేశాన్ని శాతవాహనులు, మౌర్యులు పరిపాలించారు. ఈ విభాగంలోని బనవాసి కదంబుల రాజధాని. చాళుక్యుల రాజధాని బాదామి అక్కడే వుంది. బాదామి, పట్టదకల్లు, ఐహొళెలలో ప్రపంచ ప్రసిద్ధ దేవాలయాలున్నాయి. బాదామి గుహలలో శిల్పకళా వైభావాన్ని చూడవచ్చు. ఈ విభాగంలోని బసవన బాగేవాడి, కూడల సంగమ మొదలైనవి వచనోద్యమానికి కేంద్రాలు. సామాజిక మార్పులకు కారకులు బసవేశ్వరుడు ఐక్యమైన ఐక్య స్థళం కూడల సంగమలో ఉంది. ఇక్కడి విజయపురకు చెందిన గోల్ గుమ్మటం మరియు సవదత్తిలోని యల్లమ్మ దేవాలయాలు ప్రసిద్ధ దర్శనీయ స్థలాలు బెళగావి విభాగాన్ని రాష్ట్రకూటులు, తరువాత బహమని రాజులు పరిపాలించారు.

భారతదేశ స్వాతంత్ర్యోద్యమంతో బెళగావి విభాగంలోని జిల్లాలు మహత్తర పాత్ర నిర్వహించాయి. కిత్తూరు రాణి చెన్నమ్మ 1824లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసింది. కిత్తూరు చెన్నమ్మ బ్రిటిష్ వారికి చేసిన వ్యతిరేక సంఘర్షణ చారిత్రకమైనది. అనంతరం సంగొళ్ళి రాయణ్ణ జరిపిన పోరాటం స్మరణీయమైనది. బెళగావిలో 1924లో మహాత్మగాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లాలో పన్నుల నిరాకరణ సత్యాగ్రహం జరిగింది.

© KTBS NOT TO BE REPUBLISHED



కిత్తూరు రాణి చెన్నమ్మ



సంగొళ్ళి రాయణ్ణ

ఈ విభాగంలోని జిల్లాలు ముంబై ప్రాంత భాగంలో ఉండేవి. కర్నాటక ఏకీకరణమైన (1956) తరువాత అవి కర్నాటకలో విలీనమయ్యాయి. ప్రారంభంలో ఈ విభాగంలో బెళగావి, ఉత్తర కన్నడ, బీజాపూర్ (విజయపురం) మరియు ధారవాడ అను నాలుగు జిల్లాలు ఉండేవి. ప్రారంభంలో తెల్పినట్లుగా ధారవాడ జిల్లా మరియు విజయపుర జిల్లాలను విభజించడం ద్వారా ప్రస్తుతం ఏడు జిల్లాలు కలవు. ఈ విభాగంలోని విజయపురం, ఉత్తర కన్నడ మరియు బెళగావి అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాలు.

1.4.2. సహజ వనరులు



గుహాంతర దేవాలయం, బాదామి

బెళగావి విభాగం సహజ వనరులతో సమృద్ధిగా ఉంది. నిండిప్రవహించు నదులున్నాయి. దట్టమైన అడువులున్నాయి. అనేక ఖనిజ నిక్షేపాలున్నాయి. సారవంతమైన మట్టి ఉంది. విద్యుత్ ఉత్పాదనా కేంద్రాలున్నాయి. ఈ విభాగంలో ప్రవహించు ప్రముఖ నదులు కృష్ణా, మలప్రభా, ఘటప్రభా, భీమా, కాళి, తుంగభద్రా మొదలగునవి. ఈ నదులు ప్రవహించు ప్రదేశాలలో చాలా అందమైన జలపాతాలున్నాయి. గోకాక్ జలపాతం ఆకర్షణీయంగా ఉంది. దాండేలి సమీపంలోని మాగోడు జలపాతం, కారవార సమీపంలోని దేవమాలా జలపాతం, మురుడేశ్వర సమీపంలోని అప్సర కొండ జలపాతం మొదలగునవి ప్రకృతి సౌందర్య నిలయాలు. పర్యాటకానికి, ఉత్తమమైన వాతావరణం అక్కడ ఉంది. అంశి జాతీయ ఉద్యానవనం కాళి నది ఒడ్డున ఉంది. దాండేలి అక్కడున్న మరొక వన్యజీవుల సంరక్షణా కేంద్రం. అత్తివేరి పక్షి సంరక్షణా కేంద్రం మరొక ప్రకృతి సుందర నిలయం. ఈ విభాగంలోని బాగలకోట జిల్లాలో ఇసుపు ఖనిజం లభిస్తుంది. సున్నపురాయి ఇక్కడ లభించు మరొక ముడి పదార్థం. ఈ విభాగంలోని జిల్లాలలో బెణచుకల్లు (బలపరాయి) విస్తారంగా లభిస్తుంది. ఇళకల్ ప్రాంతలో గ్రానైట్ నిక్షేపం విస్తారంగా ఉంది. గ్రానైట్‌రాయిని అక్కడి నుండి ఎగుమతి చేయబడుతోంది.



ఇళకల్ గ్రానైట్ పరిశ్రమ

© KTBS NOT TO BE REPUBLISHED

1.4.3. అడవులు, వన్యజీవుల సంరక్షణా కేంద్రాలు

ఈ విభాగంలోని బెళగావి, ఉత్తర కన్నడ, ధారవాడ జిల్లాలలో దట్టమైన అడవులున్నాయి. నిత్యహరితారణ్య అడవులు ఉన్నాయి. ఉష్ణమండల దట్టమైన బహుదశల అడువులు మరియు ఏడాది పొడవునా ఆకు పచ్చగానుండు అడవులను నిత్య హరితారణ్య అడవులు అని పిలుస్తారు. అక్కడ అనావృష్టి అనునది ఉండదు. ఇక్కడ రిజర్వుడు అటవీ ప్రదేశం ఉంది. స్వతంత్ర (స్వేచ్ఛ) అటవీ ప్రదేశం, సంరక్షణా అటవీ ప్రదేశం ఉంది. ఉత్తర కన్నడ జిల్లాలో మొత్తం విస్తీర్ణ భాగంలో 80 శాతం అరణ్య ప్రదేశం వుంది. ఏనుగు, అడవిదున్న, జింక, పులి, చిరుత, ఎలుగుబంటి, నెమలి, అడవి పిల్లి మొదలగు వన్యజీవులున్నాయి.



దట్టమైన అడవి

ఈ అడవులలో రోజ్‌వుడ్, గంధం (చందనం), మద్ది, నంది, టేకు వంటి విలువైన చెట్లు ఇక్కడ అడవులలో పెరుగుతాయి. చిరు అటవీ ఉత్పత్తులు అరణ్యవాసులైన ఆదివాసి జాతుల (బుడకట్టు) వారికి ఆదాయ మూలాలు.

1.4.4. వ్యవసాయం, పరిశ్రమలు

ఈ విభాగంలో నలుపు మరియు ఎర్రమట్టి విస్తారంగా ఉంది, వరి, పత్తి, జొన్న, ద్విదళధాన్యాలు గోధుమ, శెనగ, సజ్జ, మిరపకాయలు ముఖ్యపంటలు. మహాలింగదపురం బెల్లం, బ్యాడగి మిరపకాయలు, జీడిపప్పు మొదలగునవి ఇక్కడ ప్రముఖ ఉత్పత్తులు.మలప్రభా నీరుపారుదల పథకం (నవిల తీర్థం), కృష్ణ ఓవర్ హెడ్ పథకం (ఆలమట్టి మరియు నారాయణపూర్) ముఖ్య నీటి పారుదల పథకాలు. కాళి, శరావతి, వరదా, డోణి, భీమా మొదలగునవి ఇక్కడ ప్రముఖ నదులు.

NOT TO BE REPUBLISHED



ఆల్మట్టి ఆనకట్ట

మత్స్య పరిశ్రమ ఉత్తర కన్నడ జిల్లాలో ముఖ్య వృత్తి అక్కడ అనేక మత్స్య పరిశ్రమ చేపల 'శుద్ధీకరణ' కేంద్రాలున్నాయి. జీడిపప్పు మరొక వ్యవసాయం ఉత్పత్తి. అక్కడ జీడిపప్పు శుద్ధీకరణ కేంద్రాలున్నాయి. ఉత్తర కన్నడ జిల్లాలో కద్ర, సూపా, కొడసళ్ళి, నాగజరి మరియు కైగా విద్యుత్ ఉత్పాదనా కేంద్రాలున్నాయి. వక్కలు, చెరకు ప్రత్తి, సుగంధద్రవ్య పదార్థాలు ఇక్కడి ప్రముఖ వాణిజ్యపంటలు. విజయపురం మరియు బాగలకోట జిల్లా తోటల పెంపకం పంటలకు ప్రసిద్ధి. అక్కడ వాతావరణం మరియు మట్టి లక్షణం పండ్ల తోటలకు మంచిది. ఆ జిల్లాలలో ద్రాక్ష యథేచ్ఛగా పండించబడుతోంది. ద్రాక్ష శుద్ధీకరణ కేంద్రాలు అక్కడ ఉన్నాయి, దానిమ్మా, నిమ్మ, సపోట, బత్తాయి మొదలగు పండ్లతోటలు పండిస్తున్నారు. హావేరి జిల్లాలో సంస్కరించిన విత్తనాలు ఉత్పత్తిచేయు ప్రముఖ కేంద్రం.అక్కడ అనేక జాతీయ విత్తన ఉత్పత్తి కేంద్రాలున్నాయి. గుళేదగుడ్డ రవిక గుడ్డల ఉత్పాదనకు పేరుగాంచింది.

పరిశ్రమలలో హుబ్బళ్ళి, బెళగావి, బాగలకోట, గదగ్, హావేరి ప్రముఖ కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. ఇళకల్‌లో అనేక గ్రానైట్ రాళ్ళ సంస్కరణ కేంద్రాలు పని చేస్తున్నాయి.

1.4.5. కళలు, సాహిత్యం, సంగీతం, జానపదాలు, నాటకాలు

బెళగావి విభాగంలోని జిల్లాలు వివిధ రకాల లలితకళలకు ప్రసిద్ధి. ధారవాడ జాతీయ, అంతర్జాతీయ హిందూస్తాని సంగీత విద్వాంసుల పుట్టినిల్లు. భారతరత్న పం. భీమసేన్ జోశి, పం. మల్లిఖార్జున మన్సూర్, బాలేఖాన్ (సితార్), విధుషి గంగూబాయి హానగల్, పం. వెంకటేశ్ కుమార్, పం. బసవరాజ రాజగురు ఏణగి బాళప్ప, అప్పాలాల్ జమఖండి మొదలగు సంగీత విద్వాంసులు ధారవాడకు చెందినవారు.


NOT TO BE REPUBLISHED © KTBS




కుమారవ్యాసుడు



కనకదాసు



చంద్రశేఖర కంబార




ఫా. ఫర్డినాండ్ కిట్టేల్




ద.రా. బేంద్రె



డి.సి. పావటె



మోహర్ హణమంతరావ్



దినకర దేసాయి



శిశునాళ షరీఫ్

మధ్యయుగంలో చాలా మంది ప్రముఖ కన్నడ కవితలు (కావ్యాలు) రాసిన వారిలో రన్న, నాగచంద్ర, నయసేన, కుమార వ్యాసుడు, చామరస, బసవణ్ణ, కనకదాసు, శిశునాళ షరీఫ్ మొదలగువారు బెళగావి విభాగంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు.వచన పితామహుడు డా. ఫ.గు. హళకట్టి, రెవరెండ్ కిటెల్, భూసనూర్‌మఠ్, దినకరదేసాయి, బసవరాజ కట్టీమని, యం.యం. కలబుర్గి, ఆద్య రంగాచార్య (శ్రీరంగ), జ్ఞానపీఠ పురస్కారం గ్రహీతలైన ద.రా. బేంద్రె, వి.కృ.గోకాక్, గిరీశ్ కార్నాడ్, చంద్రశేఖర్ కంబార, మొదలగువారు ఈ విభాగానికి చెందినవారై ఆధునిక యుగంలో కన్నడ సాహిత్యాన్ని అభివృద్ధి చేశారు. జానపద కళాకారులు హుక్కేరి బాళప్ప, నాడోజ సుక్రి బొమ్మగౌడ మొదలగువారు జానపదక్షేత్రంలో కీర్తికెక్కారు. శ్రీకృష్ణ పారిజాతం, బడగుతిట్టు యక్షగానం, చిన్నాట, పెద్దాట మొదలగు నాటక విధానాలు అక్కడ అభివృద్ధి చెందాయి. అప్పాలాల జమఖండి, కౌజలగి నింగమ్మ, లోకాపురం దేశపాండె మొదలగువారు నటన కళలో పేరు గడించారు.

© OKTBB NOT TO BE REPUBLISHED



కర్ణాటక విశ్వవిద్యాలయం – ధారవాడ




కర్ణాటక విద్యావర్ధక సంఘం – ధారవాడ

1.4.6. విద్య, ఆరోగ్యం

ధారవాడ, బెళగావి, విజయపురం ప్రముఖ విద్యాకేంద్రాలు. ధారవాడలో కర్ణాటక విశ్వవిద్యాలయం ఉంది. హుబ్బళ్ళిలో సా.శ.1949లో ప్రారంభించబడిన కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం ఉంది. బెళగావిలో రాణిచెన్నమ్మ విశ్వవిద్యాలయం మరియు విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం ఉండగా, విజయపురంలో కర్ణాటక రాష్ట్ర అక్కమహాదేవి మహిళా విశ్వవిద్యాలయం ఉంది. బాగలకోటలో తోటల పెంపకం విజ్ఞానాల విశ్వవిద్యాలయం ఉంది.

NOT TO BE REPUBLISHED © KTBS



శ్రీ సిద్ధేశ్వర స్వామిజి

ఈ బెళగావి విభాగంలోని జిల్లాలు అక్షరాస్యతలో ఉత్తమ స్థానంలో ఉన్నాయి. బెళగావి, హుబ్బళ్ళి, విజయపురం, బాగలకోటలలో వైద్యకళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. పంతొమ్మిదవ శతాబ్ధం చివరి భాగంలో డెప్యూటి చెన్నబసప్ప నేతృత్వంలో కన్నడ పాఠశాలలు ఈ విభాగం లో ప్రారంభమయ్యాయి. అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యాక్షేత్రం లో పని చేస్తున్నాయి. క్రైస్తవ సంస్థలు విద్యా ప్రచారంలో అపారమైన సేవ చేస్తున్నాయి.

బెళగావి విభాగంలోని జిల్లాలు ఆరోగ్యక్షేత్రంలో కూడా ప్రగతిని సాధించాయి. జనాభాపెరుగుదల ప్రమాణం తక్కువ స్థాయిలో ఉంది. అయితే శిశుమరణాల ప్రమాణం, తల్లుల మరణాల ప్రమాణం అధికస్థాయిలో ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాలున్నాయి. వైద్యకళాశాలలు తవ ఎ శిక్షణతో పాటు ఆసుపత్రులు నడుపుతున్నాయి.

1.4.7 సాంస్కృతిక సంపద

బెళగావి విభాగం సాంస్కృతిక సంపదలో సమృద్ధిగా ఉంది. కళలు, సంగీతం, నాటకాలు, సాహిత్యాలకు విభాగంలో జిల్లాల సేవ అపారమైనది. ఇక్కడి సంగీత విద్వాంసులు జాతీయ మరియు అంతర్జాతీయ ప్రసిద్ధి పొందారు. గానయోగి పంచాక్షరి గవాయిగారు అంధపిల్లలకు ఆశ్రయమిచ్చి సంగీత అభ్యసనానికి ప్రోత్సాహమిచ్చారు. హుబ్బళ్ళిని కర్ణాటక వాణిజ్య కేంద్రంగా పిలుస్తారు. బ్యాడగి, మహాలింగపురం, విజయపురం వరుసగా మిరపకాయలు, బెల్లం మరియు ద్రాక్ష వ్యాపార కేంద్రాలు. బెళగావి విభాగం వృత్తి రంగభూమిలో సమృద్ధి స్థానం పొందింది.



భారతరత్న పం.
భీమసేన్‌జోశి



మల్లిఖార్జున
మన్సూర్



గంగూబాయి
హానగల్



పంచాక్షరి
గవాయి

బెళగావి విభాగంలోని చారిత్రక స్మారకాలు ప్రపంచ ప్రఖ్యాతి చెందాయి. బాదామి, పట్టదకల్లు మరియు ఐహొళెలోని చారిత్రక స్మారకాలు కర్నాటక సంస్కృతి సూచకాలు. ఇక్కడ పర్యాటకం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఉత్తరకన్నడ జిల్లాలోని కారవార (TNS) కదంబ రక్షణ రంగ ప్రముఖ నౌకాకేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. ఈ జిల్లాలోని దట్టమైన అటవీ ప్రదేశం చాలా వన్యజీవులకు నివాసస్థళం. ఇది అనేక నదులకు ఉద్భవ స్థానం. ఈ విభాగం లోని అనేక జలపాతాలు ఆకర్షణీయంగా పర్యాటకులను పెద్ద మొత్తంలో ఆకర్షిస్తున్నాయి. సముద్రం ఒడ్డునగల బీచ్‌లు ఇతర పర్యాటక స్థళాలు.

© KTBS NOT TO BE REPUBLISHED

1.4.8. స్వాతంత్ర్య సమరయోధులు



పాటిల్ పుట్టప్ప



డా. ఫ.గు. హళకట్టి

బెళగావి విభాగంలోని కిత్తూరులో 19వ శతాబ్దంలోనే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సమరం ప్రారంభమయింది. స్వాతంత్ర్యం కొరకు మైలార మహాదేవప్ప తన ప్రాణంను త్యాగంచేశాడు. మన రాష్ట్రంలో మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం బెళగావి విభాగంలోని జిల్లాలలో ప్రారంభమైనది. ఈ విభాగంలోని వేలాదిమంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వేలాది మంది ప్రముఖులలో సిద్దప్ప కంబళి, ఆలూరు వెంకటరావ్, నా.సు. హర్డికర్, హర్డేకర్ మంజప్ప, గంగాధర రావ్ దేశ్‌పాండె, ఆర్.ఆర్. దివాకర్, నాడోజ పాటిల్ పుట్టప్ప మొదలగువారు ఉన్నారు. వీరందరూ స్వాతంత్ర్యపోరాటంలో పాటు కర్ణాటక ఏకీకరణ కొరకు పోరాటం చేశారు. స్వాతంత్ర్య పోరాటం మరియు ఏకీకరణ జతలో చాలా మంది సంఘ సంస్కర్తలు పాల్గొన్నారు. రా.హ. దేశపాండెగారు సమస్త కన్నడిగుల ఆత్మాభిమానాన్ని మేల్కొలిపే సప్తాక్షరి మంత్రం అయిన ''సిరిగన్నడం గెల్గె'' ఇచ్చారు. వచన పితామహుడిగా బిరుదుకు పాత్రుడైన డా. ఫ.గు. హళకట్టి పత్రికోద్యమంలో పని చేశారు. మొహరె హనుమం తరాయలు పాటిల్ పుట్టప్ప మొదలగువారు స్వాతంత్ర్య పోరాటానికి పత్రికల ద్వారా ప్రజలకు స్ఫూర్తినిచ్చారు.

© KSEEB NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీని పూరించండి.

1. బెళగావి విభాగంలోని జిల్లాలు _____ సంవత్సరంలో కర్ణాటకలో విలీనం చెందాయి.

2. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పొరాడిన రాణి _____

3. హావేరి, గదగ మరియు బాగలకోటలు కొత్తజిల్లాలుగా సంవత్సరం _____ ఏర్పడ్డాయి.

4. బాదామి _____ రాజాలకు రాజధాని.

5. ఇళకల్లులో _____ సంపద లభిస్తుంది.

6. బెళగావి విభాగంలో _____ బ్యాడగి వ్యవసాయ ఉత్పత్తులకు పేరుగాంచినది.

7. బెళగావి విభాగంలో _____ జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంది.

8. కర్ణాటక రాష్ట్రంలో ప్రథమ మహిళా విశ్వవిద్యాలయాన్ని _____ ప్రారంభించబడినది.

9. మునవళ్ళి లాయర్ల అధ్వర్యంలో జరిగిన _____ సంస్థాన విముక్తి పోడాటంలో 8 మందికి ఉరి శిక్షపడింది.

10. బెళగావి విభాగంలో _____ జిల్లాలో విత్తన ఉత్పత్తి కేంద్రాలున్నాయి.

II. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. మహాత్మాగాంధీ అధ్యక్షతలో కాంగ్రెస్ సమావేశం బెళగావి విభాగంలోని ఏ జిల్లాలో, ఏ సంవత్సరం జరిగింది?
2. బెళగావి విభాగంలోని రెండు ప్రముఖ నదుల పేర్లు రాయండి?
3. బెళగావి విభాగంలోని వన్యజీవుల సంరక్షణా కేంద్రాలు పేర్లు రాయండి?
4. నిత్య హరితారణ్య అడవులనగానేమి?
5. బెళగావి విభాగంలోని ప్రముఖ జలపాతాలను పేర్కొనండి?
6. బెళగావి విభాగంలోని ఏ జిల్లాలో ఇనుప ఖనిజం లభిస్తుంది?
7. బెళగావి విభాగంలోని జిల్లాలలో పండించు ప్రముఖ వ్యవసాయ ఉత్పత్తులు ఏవి?
8. బెళగావి విభాగంలోని ఏ జిల్లాలో మత్స్య పరిశ్రమ ప్రజల ప్రముఖ వృత్తి?
9. బెళగావి విభాగంలోని ముగ్గురు జ్ఞానపీఠ పురస్కారం గ్రహీతల పేర్లు రాయండి?

© KTBS NOT TO BE REPUBLISHED

10. బెళగావి విభాగంలోని ముగ్గురు ప్రసిద్ధ సంగీత విద్వాంసుల పేర్లు రాయండి?
11. బెళగావి విభాగంలోని రెండు ప్రసిద్ధ నాటక విధానాల పేర్లు రాయండి?
12. బెళగావి విభాగంలోని ఏ జిల్లాలో కర్ణాటక న్యాయ విశ్వ విద్యాలయం ఉంది?
13. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం స్థాపించిన ఆరోగ్య కేంద్రాలు పేరేమి?
14. బెళగావి విభాగంలోని ముగ్గురు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోదుల పేర్లు రాయండి?



కార్యాచరణలు:

- కర్ణాటకలోని ముప్పై ఒకటి జిల్లాలను పట్టీ చేయండి. జిల్లాల వారిగా కర్ణాటక భూపటం సేకరించి ప్రతి జిల్లాలో గల పర్యాటక కేంద్రాలను పట్టీచేసి, వాటన్నింటితో కూడిన నివేదిక తయారు చేయండి.
- కర్ణాటకలోని వివిధ జిల్లాలలోగల వచనకారులకు సంబంధించిన స్థలాలు, వచనకారుల పేర్లు పట్టీ తయారు చేసి, వాటన్నింటితో కూడిన నివేదిక తయారు చేయండి.

✧✧✧✧

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-4	వేదకాలం నాటి సంస్కృతి

L5R1D6

పాఠ పరిచయం

ఈ పాఠంలో వేదాలను పరిచయం చేయబడ్డాయి. ప్రాచీన వేదకాలం ఉత్తర వేదకాలంలో జరిగిన సామాజిక, అర్థిక రాజకీయ మరియు ధార్మిక, వ్యవస్థలోని తేడాలను తెలియచేయబడినది.

సామర్థ్యాలు

1. నాలుగు వేదాల పేర్లను తెలుసుకోవడం.
2. ప్రాచీన, ఉత్తర వేదాలతో సమాజంలో ఏర్పడిన మార్పులను గుర్తించడం.
3. వేద కాలపు రాజకీయ సంస్థలను అవగాహన చేసుకోవడం.
4. వేదాలలోని సందేశాలను అర్థం చేసుకోవడం.
5. భారతీయులు రచించిన గొప్ప గ్రంథాలను పేర్కొనడం.

© SCERT NOT TO BE REPUBLISHED

మధ్య ఆసియానుండి ఆర్యులు భారతదేశానికి వచ్చాక క్రొత్త సంస్కృతి ప్రారంభమయింది. దీనినే వేదకాల సంస్కృతి అని పిలిచారు. వేదకాల సంస్కృతి మొదట సరస్వతి నదీ తీరాలలో తరువాత గంగానదీ తీరాలలో మొదలైంది సాహిత్యం రూపొందిన కాలాన్ని వేదకాలం అని అంటారు.

'వేదం' అంటే జ్ఞానం వేదాలు నాలుగు-

1. ఋగ్వేదం
2. యజుర్వేదం,
3. సామవేదం
4. అథర్వణవేదం

వీటిలో ఋగ్వేదం చాలా పురాతనమైంది. సంస్కృతి భాషలో ఉన్న ఈ వేదాలు వేల, సంవత్సరాల వరకు గొప్పగా చెప్పబడినవి. ప్రస్తుతం రాజస్థాన్‌లోని థార్ ఎడారి

వద్ద ఫుగ్గర్–హక్రా నదినే ప్రాచీన సరస్వతి నదిగా చెప్పబడింది. అయినా అఫ్ఘానిస్తాన్‌లో ప్రవహించు హెల్మండ్ (Helmond) నదినే ప్రాచీన సరస్వతి నది అని అభిప్రాయం కూడా ఉంది.

ఆర్యుల కాలంలో నాలుగు వేదాలు మరియు వాటికి సంబంధించిన సాహిత్య రచన జరిగింది వేదాల చరిత్రను తెలుసుకోవడానికి వైదిక సాహిత్యమే ఆధారం, ఋగ్వేదకాలాన్నే పూర్వవేదకాలం అంటారు తరువాత వేదకాలాన్ని ఉత్తర వేదకాలం అంటారు.

పూర్వ వేదకాలం

సామాజిక జీవనం: పూర్వ వేదకాలంలో కుటుంబం సమాజానికి మూల ఘట్టంగా ఉండేది తండ్రి కుటుంబపు ముఖ్యస్థుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ సమాజంలో రూఢీలో ఉండేది. యుద్ధంలో తాము గెలిస్తే ఓడిన వారిని దాసిలుగా చూసేవారు. ఆర్యులకు సోమసుర అనే పానీయాల పరిచయం ఉంది.

స్త్రీల హోదా: పూర్వ వేద కాలంలో స్త్రీలకు గౌరవ స్థానం ఇవ్వబడింది. వారు అన్ని రాజకీయ సంస్థలలో పాల్గొనేవారు ఆడపిల్లలకు కూడ వేద అధ్యయనం చేసేవారు. వితంతు వివాహ ఆచరణ ఉండేది ఘోష, అపాలా లోపముద్ర, ఇంద్రాణి విశ్వవరా మొదలగువారు వేద కాలపు మహిళలు వేద మంత్రాలను రచించారు రాజకీయ సంస్థలు అయిన సభ, సమితిలలో మహిళలు పాల్గొనేవారు. బాల్య వివాహాలు కాని, సహగమన పద్ధతి ఆ కాలంలోలేవు.

ఆర్థిక జీవనం: పశుపోషణ, వ్యవసాయం, ఆర్యుల ముఖ్య ఉద్యోగం, వారు చాలా రకాల ధాన్యాలను పండించేవారు వారి ఆహారం, బార్లి, బియ్యం, చేపలు, మాంసాలు కూడా వినియోగించేవారు ఇనుము మొదలైన లోహాలను ఉపయోగించేవారు పత్తి మరియు ఉన్నిని నేసేవారు కంసలి, కుమ్మరి, వడ్రంగి వారుండేవారు. వృత్తులలో వ్యవసాయం, వైద్యం మరియు పురోహిత వృత్తులు ముఖ్యమైనవి. అయితే ఎవరైనాగాని, ఏ వృత్తి అయినా చేసుకోవచ్చు. పశువులను విలువైన సంపదగా పరిగణించేవారు. వాటికొరకు యుద్ధాలు జరిగేవి.

NOT TO BE @KTBS REPUBLISHED

రాజకీయ జీవనం: ఆర్యుల గుంపులలో ప్రముఖుల్ని 'రాజన్' అని పిలిచేవారు. రాజన్ సర్వాధికారి కాలేదు. రాజత్వం వంశపారంపర్యం కూడాకాలేదు.'సభ', 'సమితి'లనే రెండు ప్రాతినిధిక రాజకీయ సంస్థలు పాలనలో ప్రముఖ పాత్ర వహించేవి. రాజు పెద్దల సలహాలను తీసుకుని, నిర్ణయించే న్యాయాధిపతి. యుద్ధంలో పోరాడుట ప్రజల జీవనం మరియు సంపద, గోసంపద రక్షణ, ప్రజల సంక్షేమం రాజుయొక్క కర్తవ్యంగా ఉండేవి.

ధార్మిక జీవనం: ఆర్యుల ఆరాదించే దేవతలు ఇంద్రుడు, సూర్యుడు, సోముడు. వరుణుడు, మిత్ర, యముడు, అశ్విని మొదలైనవారు. ఆర్యులు దేవతారాధనను యజ్ఞం ద్వారా చేస్తుండేవారు ''సత్యం అనేది ఒకటే అని తెలుసుకున్నారు దానికి ఎన్నో రీతులుగా వర్ణిస్తారు విశ్వంలోని నలుమూలలనుండి ఉత్తమ ఆలోచనలు మన దగ్గరకు రానివ్వండి'' ఇది వేదం యొక్క సందేశాలు.

ఉత్తర వేదకాలం

శతాబ్దాలు గడిచేకొద్దీ సప్త సింధూ ప్రదేశంలో జనాభా పెరిగింది జీవన విధానంలో మార్పులు జరిగాయి వేదకాలపు ప్రజలు దశ-దశలుగా గంగా, యమునా నదీతీరాలకు వలసపోయారు కొంతమంది వింధ్య పర్వత శ్రేణులను దాటి దక్షిణానికి వెళ్ళారు.


రాజకీయ మార్పులు: ఉత్తర వేద కాలంలో రాజు బలవంతుడు. రాజు శక్తి సంపన్నుడయితే సభా, సమితిల ప్రాముఖ్యతను పోగొట్టుకొన్నాయి. రాజులు తమ రాజ్యాన్ని విస్తరింపచేయాలనుకున్నారు రాజులు వంశపారంపర్యంగా అయ్యేవారు వారు రాజ్యాన్ని విస్తరింప చేయుటకు పెద్ద పెద్ద యాగాలైన అశ్వమేధ, రాజసూయ వంటి యాగాలను చేసేవారు.

© SCERT NOT TO BE REPUBLISHED

సామాజిక మార్పులు: ఉత్తర వేద కాలంలో గోత్ర పద్ధతి ప్రారంభమయింది వేద కాలంలో బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు ఆశ్రమాల (చాతురాశ్రమం) వ్యవస్థ ఆరంభమైంది స్త్రీల హోదా కుంటుపడింది. స్త్రీలు విద్యకు దూరమయ్యారు రాజకీయాలకు దూరం అయ్యారు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అను నాలుగు వర్ణాల వర్ణ వ్యవస్థలు సమాజంలో తలెత్తాయి. సతీసహగమన పద్ధతి, బాల్య వివాహాలు ఆరంభమయ్యాయి. రాజులాంటి ఉన్నతవర్గాలలో బహు భార్యత్వం అమలు ఉండేది.




బ్రహ్మచర్య



గృహస్థం



వానప్రస్థం



సన్యాసం

ధార్మిక జీవనం: ధార్మిక ఆచరణలు సంకీర్ణం, కఠినంగా మితిమీరి పెరిగాయి యజ్ఞ యాగాలు ఆచారాలు ఎక్కువైనాయి పాలు, నెయ్యి, ధాన్యాలను మంటకు అర్పించడం వలన ఆహార కొరత ఏర్పడింది బ్రహ్మ, విష్ణు. శివ దేవతలకే కాక లక్ష్మి, సరస్వతి, పార్వతి, వినాయకుడు, కుమారస్వామి దేవతలకు ప్రాముఖ్యత ఇచ్చారు.

పవిత్ర గ్రంథాలు: భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే రెండు సంస్కృత పవిత్ర గ్రంథాలున్నాయి. అవి మహర్షి వాల్మీకి రచించిన రామాయణం, మహర్షి వేద వ్యాసుడి మహాభారతం. ఈ పవిత్ర గ్రంథాలు వేల కొలది సంవత్సరాల కాలం వాటి భారతీయులు జన జీవనం. సాహిత్యం మరియు కళలను రూపించాయి.

క్రొత్త పదాలు:

సతీ సహగమనం – మరణించిన భర్తతో భార్యచితిలో ప్రాణం వదలడం.

మంటవి (హలిస్సు) – హోమంలో దేవతలకు ఆహుతిగా పోసేనెయ్యి, పాలు, ధాన్యం మొదలైనవి.

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీలను పూరించండి.

1. వేదం అంటే _____
2. వేదాలు _____ భాషలో ఉన్నాయి.
3. ఆర్యవంశంలోని ప్రముఖులను _____ అని పిలుస్తారు.

II. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి.

4. నాలుగు వేదాలు ఏవి?
5. ఋగ్వేద కాలంలో పూజిస్తున్న దేవతలను పేర్కొనండి.
6. నాల్గు వర్ణాలను పేర్కొనండి.
7. వేదకాలపు ఇద్దరు శ్రేష్ఠ మహిళలు ఎవరు?
8. భారత ప్రాచీన మహా కావ్యాలు ఏవి? వాటిని రచించిన వారెవరు?

III. కింది ప్రశ్నకు గుంపులో చర్చించి, సమాధానమివ్వండి.

1. పూర్వవేదకాలపు సమాజానికి ఉత్తర వేద కాలపు సమాజానికి గల వ్యత్యాసాలేవి?



కార్యాచరణం :

❋ పిల్లల సచిత్ర రామాయణం, మహాభారతంను చదవండి.

© KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం-5	కొత్త మతాల పుట్టుక

P4W8J5

పాఠ పరిచయం

సుమారు 2500 సంవత్సరాల వెనుక, వైదిక ఆలోచనకు భిన్నంగా పలు ఆలోచనా విధానాలు వచ్చాయి. గౌతమబుద్ధుడు, మరియు మహావీరుడు వీరిరువురు కొత్త ఆలోచనలకు మార్గదర్శకులు. వారి జీవితం, మరియు బోధనలను ఈ చరిత్రలో ప్రస్తావించబడింది. అదేవిధంగా వారికాలంలో సింధూ-గంగా నది ఒడ్డున ఉన్న పదహారు మహాజనపదాలు (రాజతంత్రాలు) మరియు గణతంత్ర రాష్ట్రాలు ఎలా కార్యలు నిర్వహిసున్నాయో వివరించబడింది.

సామర్థ్యాలు

1. కొత్త మతాల పుట్టుకకు కారణాలు తెలుసుకోవడం.
2. గౌతమబుద్ధుడు మరియు మహావీరుల జీవిత చరిత్ర తెలుసుకోవడం.
3. గౌతమబుద్ధుడు, మహావీరుని ఉపదేశాలను అర్థం చేసుకోవడం.
4. బౌద్ధ మరియు జైన మతాల తత్వాలు ఇప్పటికీ ఉనికిలో ఉన్నాయో గ్రహించడం.
5. 2500 సంవత్సరాల వెనుక ఉనికిలోగల గణరాజ్య పరంపరను మెచ్చుకోవడం.

© KSEBS NOT TO BE REPUBLISHED

వాటన్నింటి పరిణామంగా 2600 సంవత్సరాల వెనుక గంగా మైదానంలో సుమారు 6 క్రొత్త మతాలు అవతరించాయి. వాటిలో జైనమతం మరియు బౌద్ధ మతాలు ముఖ్యమైనవి. బౌద్ధమత స్థాపకుడు గౌతమ బుద్ధుడు అలాగే జైన మత ప్రముఖుడు తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు. ఈ ఇద్దరు కూడా స్వతంత్ర రాజ్యాల కులాలకు చెందిన క్షత్రియులు సిద్ధార్థున్ని బాల్యంలోనే చూసిన 'అసిత' అను మహర్షి ఈ బాలుడు లోకాన్ని పరిపాలించు రాజు అవుతాడు. లేదా లోకంలోని దురాగతాలను నిర్మూలించు సన్యాసి అవుతాడు అని జ్యోతిష్యం చెప్పాడు. సన్యాసి మాటలు విన్న శుద్ధోదనుడు తన కుమారుడు రాజు కావాలని కోరుకొని, సిద్ధార్థునికి దుఃఖాలు, వైరాగ్యాల సందర్భాతే రాకుండా సుఖ-సంతోషాల వాతావరణంలో పెంచాడు. అయిననూ సిద్ధార్థుని మనస్సు ఆశాంతంగానే ఉండేది-బుద్ధగురువుగారి బాల్యం గురించి ఉన్న ఒక వివరం.

బౌద్ధ మతం

గౌతమ బుద్ధుడు స్థాపించిన మతమే బౌద్ధమతం. ఇది సుమారు 2500 సంవత్సరాల క్రితమే స్థాపించబడింది. (చిత్రం చూడండి)

బుద్ధుని జీవితం: గౌతమ బుద్ధుడు నేపాల్‌లోని కపిలవస్తు సమీపంలోని 'లుంబిని'లో జన్మించాడు. అతని బాల్యంపేరు సిద్ధార్థ, అతని తండ్రి శుద్ధోదనుడు. శాక్య గణరాజ్యానికి (ప్రభుత్వం) ప్రముఖుడు. (రాజు) మాయాదేవి, సిద్ధార్థుని పత్ని యశోధర, వారి కుమారుడు రాహుల్.

'అసిత' అను మహర్షి సిద్ధార్థున్ని బాల్యంలోనే చూసి. ఈ బాలుడు లోకాన్ని పాలించే రాజు అవుతాడు తీదా లోకపు లోతును నివాసించెడి. సన్యాసి అవుతాడాని భవిష్యలో చెప్పాడు. సన్యాసి మాటలు వినిన శుద్ధోధమడు తన కుమారుడు రాజుకావాలని కోరుకుని, సిద్ధార్థునికి దుఃఖం, వైరాగ్యాల సందర్భాలే రాకుండా సుఖ-సంతోష వాతావరణంలో పెంచాడు. అయినప్పటికీ సిద్ధార్థుని మనస్సు అశాంతిగానే ఉండేది. బుద్ధగురువుగారి బాల్యం గురించి ఉన్న ఒక సమాచారం.

ఒక రోజు రాత్రి సిద్ధార్థుడు ఎవ్వరికీ తెలియకుండా రాజభవనాన్ని వదలి గుర్రం ఎక్కి వెళ్ళి పోయాడు. కొంతమంది గురువులను కలిసి మార్గదర్శనం పొందాడు. అయిననూ అతనికి దుఃఖానికి మూలం గురించి జవాబు దొరకలేదు. చివరికి బీహార్‌లోని 'గయా' అనే స్థలంలో అశ్వద్ధ (మర్రి) చెట్టు కింద కూర్చుని చాలా రోజులు కాలం ధ్యానం చేశాడు. అక్కడ జ్ఞానోదయం పొంది, బుద్ధుడైనాడు బుద్ధ అంటే 'జ్ఞాని, తెలిసినవాడు' అని అర్థం. ఈ స్థలం 'బుద్ధగయ అని ప్రసిద్ధి పొందింది.

బుద్ధుడు ఉత్తర ప్రదేశలోని వారణాసి దగ్గర సారనాథలో తన మొదటి ఉపదేశాన్ని ఐదుగురు శిష్యులకు ఇచ్చాడు. అక్కడనుండి బీహార్ మరియు చుట్టుప్రక్కల ప్రదేశాలలో నలభై సంవత్సరాల కాలం. సంచరించి ఉపదేశం ఇచ్చాడు. బుద్ధుని కీర్తి క్రమేణ విరజిమ్మింది. రాజాధి రాజులు అతన్ని గౌరవించారు. బుద్ధుడు బీహార్‌లోని కుశీనగరంలో దేహత్యాగం చేశాడు.

బుద్ధుని ఉపదేశాలు: శుద్ధ జీవితం మరియు ఆలోచనల మూలంగా జ్ఞానాన్ని సంపాదించేదే బుద్ధుని ఉపదేశాల గురి. బుద్ధుడు దీన్ని ''ధర్మం అని పిలిచాడు. ప్రపంచం అపారమైన దుఃఖంతో కూడింది ఆశయే దుఃఖానికి మూల కారణం. అని బుద్ధుడు చాటి చెప్పాడు. వాటిని అష్టాంగ మార్గం అంటారు.

© SCERT NOT TO BE REPUBLISHED

బుద్ధుని జీవితంలోని నాల్గు ఘట్టాలు: మహాపరిత్యాగం, జ్ఞానోదయం, మొదటి బోధన మరియు మహాపరినిర్వాణ. బుద్ధుని మూల భోధనలు 'నాల్గు ఆర్యసత్యాలు' మరియు 'అష్టాంగమార్గం' నాల్గు ఆర్యసత్యాలు ఇవి. జగత్తు దుఃఖమయమైంది. ఆశయే ఎనిమిది రకాల దారియే అష్టాంగ మార్గం. సిద్ధార్థున్ని గౌతమబుద్ధుడు. తథాగతా, శాక్యముని అని పిలుస్తారు.

ఒక వ్యక్తి స్థితికి అతను చేసిన కర్మాలే కారణం. చెడ్డ కర్మలకు శిక్షపడుట ఖచితం. సత్యం పలుకుట, దానం చేయుట ఆశలను నియంత్రించుట ఇవి అతి ముఖ్యం. (అవశ్యకత) ప్రీతి, కరుణ, అహింస, మరియు ఉత్తమ ఆలోచనలు దుఃఖంనుండి దూరమగుటకు సహకారి అని బుద్దుడు ఉపదేశం చేశాడు. బుద్దుడు ఉపదేశించే విధానం విభిన్నంగా ఉంది.

సిద్ధార్థుడు రాజభవనం విడిచివెళ్ళడానికి నదీ వివాదం కారణమని మరొక సమాచారం ఉంది. రెండు రాజ్యాల మధ్య నది నీటి పంపకం గురించి వివాదం ఏర్పడి సిద్ధార్థునివైపువారు యుద్ధానికి సిద్ధపడటం అతనికి ఇష్టంలేక వ్యతిరేకించి, ఆ తరువాత రాజభవనాన్ని విడిచెపెట్టాడని చెప్పబడుతోంది. ఇది డా. అంబేడ్కర్ పుస్తక సమాచారం.

కిసాగౌతమి: కిసాగౌతమి తన ప్రియమైన చిన్న బిడ్డను పాగొట్టుకున్నది. అమె ఎంత దుఃఖితురాలైందంటే బిడ్డ యొక్క మృతదేహన్ని హత్తుకొని వీధివీధులలో అల్లాడుతూ తన బిడ్డకు పునర్జీవం ఇవ్వమని రోధిస్తుంది. ఇది చూచిన ఒక తను మనస్సు కరిగి ఆమెను బుద్దుని దగ్గరకు తీసుకువెళ్ళాడు. బుద్దుడు కిసాగౌతమికి ఈ విధంగా చెప్పాడు. ''నీబిడ్డకు పునర్జీవం ఇస్తాను. కాని చావులేని ఇంటినుండి నాకు ఆవగింజ కావాలి.''

బుద్దుని మాటలు విన్న కిసాగౌతమి సంతోషంతో వెనుతిరిగి చావు చూడని ఇంటిని వెతుకుతూ ఊరంతా తిరిగింది. అన్ని ఇళ్లలో ఒకరు లేక ఇంకొకరు తండ్రి, తల్లి, చెల్లెలు, తమ్ముడు, భార్య, భర్త, పిల్లలు, మామ, అత్త, అవ్వ, తాత, మరణించిన వారే.

బుద్దుడు గ్రంథాలను రచించలేదు. అతని ఉపదేశాలను అతని యొక్క శిష్యులు గుర్తుంచుకొని ఒకరినుండి మరొకరికి ఉపదేశాల మూలంగా కాపాడికొనివచ్చారు. బుద్దుని ఉపదేశాలుండే ప్రాచీన గ్రంథం. సుత్తపీటిక ఇది పాలిభాషలో ఉంది.

NOT TO BE REPUBLISHED @KTRS

జైన ధర్మం



మహావీర్

మహావీరన జీవితం: 24 తీర్థంకరుడైన మహావీరుడు జైన మతాన్ని ప్రచారం చేశారు. ఇతను సుమారు 2500 సంవత్సరాల క్రితం వైశాలి నగరం సమీపంలో ఉండే కుంద గ్రామంలో జన్మించాడు. అతని మొదటి పేరు వర్ధమానడు, అతని తండ్రి సిద్ధార్థుడు, ఇతను శ్రీమంత క్షత్రియుడు కుందగ్రామంకు (రాజు) ముఖ్యస్థుడు. తల్లి త్రిశాలాదేవి, వర్ధమానుడు దివ్యజానం పొందడానికి ఇల్లువదలి వెళ్ళాడు, సకలం త్యజించి కొంతకాలం దిగంబర మునిగా సంచరించెను. తరువాత పన్నెండు సంవత్సరాలు తపస్సు చేసి చివరికి దివ్యజానాన్ని పొంది 'జిన అయ్యాడు. జిన అంటే మోహంను గెలిచినవాడని'' అర్థం జినని అనుచరులే జైనులు, మహావీరుడు అన్ని జాతుఉల వారికి ఉపదేశం ఇచ్చాడు. బీహార్‌లోని పావాపురి అనే స్థలంలో అతను దేహత్యాగం చేశాడు.

మహావీరన భొదలు: అహింస తత్వం మహావీరుని భోధనసారం అతని ఉపదేశాలకు అహింసయే మూలం. హింసకు ఎప్పటికి స్థానం లేదు. మనస్సు, మాట, పనులతో కూడ హింసచేయరాదు. అహింస గురించి జైనమతమంతగా ఇక వేరేమతాలు గట్టిగా చెప్పిఉండలేదు.

జైనమతంలో ఐదు నైతిక తత్వాలు ఉన్నాయి. అవి అహింసా, సత్యం, అస్తేయం (దొంగలించలేనిది అపరిగ్రహం) (అవసరానికన్నా ఎక్కువ పదార్థాలను సంగ్రహించకుండటం) మరియు బ్రహ్మచర్యం (ఇంద్రియాలను తన వశంలోనుంచుకొనుట).

© IBS NOT TO BE REPUBLISHED

మహా జనపద మరియు గణరాజ్య

మహాజానపద: మనమిప్పుడు 2500 సంవత్సరాల వెనక్కి పోదాం. అది బుద్ధుని కాలం. ఆ కాలంలో సింధూ–గంగానది డెల్టా తీరాలలో పదహారు చిన్న చిన్న రాజ్యాలున్నాయి, బౌద్ధల ప్రాచీన సాహిత్యంలో ఈ రాజ్యాలను మహాజనపదాలుగా చెప్పబడింది. వాటిలో మగధ, కోసల, తత్స అనే మహాజనపదాలు ప్రముఖమైనవి. అక్కడ రాజుల పరిపాలన ఉండేది.

గణరాజ్యాలు: ఇదే కాలంలో అనేక రాజ్యాలలో ప్రజల ప్రతినిధుల పరిపాలన ఉండేది. వాటిని ''గణరాజ్యాలని పిలుస్తారు.

గణరాజ్యాలలో ప్రముఖమైనది వజ్జి (వృజి) గణరాజ్యం. అది అనేక గణరాజ్యాలను కలిగియుండిన కూటమి. బీహారులోని వైశాలి పట్టణం దానికి రాజధాని. వజ్జి కూటమిలో పెద్ద, చిన్న, సభ్యులను కలిగి ఉన్న ఒక సభపాలన జరిపేది. సభాసదస్యులను ''రాజా అని సంభోదిస్తారు. సభలో కూటమికి సంభందించిన అన్ని ప్రముఖ విషయాలు చర్చించబడేవి. భారతదేశంలో ఇలాంటి గణరాజ్యాలు వెయ్యిసంవత్సరాల కన్నా ఎక్కువ ఉండేవి.

కొత్తపదాలు:

వైరాగ్యం – ప్రపంచంలోని అన్నిరకాల ఆశలను త్యజించడం.

దిగంబర – దిక్కులనే వస్త్రంగా పొందినవారు.

అనురాగం – గాడమైన ఆసక్తి, మోహం

మీకి తెలిసివుండాలి

- ❖ జైనమతం, బౌద్ధమతాలవలన యాగాలలో పశుబలి నిలిచి పోయింది మరియు శాఖాహారం ఎక్కువగా ఆచరణలో వచ్చింది.
- ❖ బౌద్ధ మతంలో హీనయాన, మరియు మహాయాన అనే రెండు తెగలున్నాయి.

©KTRS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. ఖాళీలను సరైన పదంతో పూరించండి.

1. గౌతమ బుద్ధుని జన్మ స్థళం _____ .
2. బుద్ధుడు తన ఉపదేశాలను _____ .
3. 'జిన' అనగా _____ ను గెలిచినవాడు అని అర్థం.
4. జైనమత 23వ తీర్థంకరుడు _____.
5. జైన మతంలో తెల్లటి వస్త్రాలు ధరించువారు _____ మార్గంవారు.

II. క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబిచ్చండి.

6. గౌతమ బుద్ధుని తల్లిదండ్రులెవరు?
7. గౌతమ బుద్ధుడు తన మొదట ఉపదేశాన్ని ఇచ్చిన స్థలం ఏది?

8. 'దర్మచక్ర ప్రవర్తన' అనగానేమి?

9. మహావీరుడు ఏమని బోధించాడు.

10. ప్రాచీన భారతదేశంలో ముఖ్యమైన గణరాజ్యాన్ని పేర్కొనండి.

III. కింది ప్రశ్నకు గుంపులో చర్చించి జవాబివ్వండి.

11. గౌతమి బుద్ధుని ఉపదేశాలేవి?

IV. జతపరచండి.

ఎ	బి
1. గౌతమ బుద్ధుడు	(ఎ) గణరాజ్యం
2. మహావీరుడు	(బి) బౌద్ధుల పవిత్ర గ్రంథాలు
3. వజ్జి	(సి) జైనుల ధార్మిక కేంద్రం
4. శ్రావణ బెళగొళ	(డి) బౌద్ధమత స్థాపకుడు
5. త్రిపీటకాలు	(ఇ) 24వ తీర్థంకరుడు



కార్యాచరణాలు:

- మీ ఊర్లో లేక చుట్టూ ప్రక్కల జైన దేవాలయాల గురించి తెలుసుకోండి.
- జైన దేవాలయాల చిత్రాలను వివరాలతో పాటు సేకరించండి.

@KTBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

అధ్యాయం–6	దక్షిణ భారతదేశపు ప్రాచీన రాజవంశాలు

Y1K7X4

పాఠ పరిచయం

ఈ పాఠంలో సంగం నాటి విశిష్ట సాహిత్య సేవలను వివరించడమైనది. దాని తర్వాత దక్షిణ భారత దేశ ప్రాచీన రాజవంశాలైన శాతవాహన, కదంబ, గంగ, బాదామి చాళుక్యులు, కంచి పల్లవులు, రాష్ట్రకూటలు మరియు కళ్యాణ చాళుక్యుల సాంస్కృతి సేవలను వివరించడమైనది. హోయసళ మరియు చోళ రాజవంశాలలోగల ప్రముఖ రాజులు మరియు వారి శిల్పకళ, సాహిత్య రంగాలకు వారు ఇచ్చిన ప్రత్యేక సేవలను పరిచయం చేయడమైనది. దీనితో పాటుగా చోళుల గ్రామపరిపాలన పద్ధతిని వివరించడమైనది.

సామర్థ్యాలు

1. సంగం సాహిత్యం మరియు మహాకవి తిరువల్లువర్ గురించి తెలుసుకోగలరు.
2. శాతవాహనలు, కదంబలు మరియు గంగరాజుల వాస్తుశిల్పం విగ్రహ శిల్పం మరియు సాహిత్య రంగాలకు వారు ఇచ్చిన సేవలను ప్రశంసించగలరు.
3. శాతవాహనుల కాలంనాటి వ్యాపారం మరియు నగర జీవనాన్ని అర్థం చేసుకోగలరు.
4. కదంబ కాలం నాటి సంస్కృతి గురించి తెలుసుకోగలరు.
5. బాదామి లేదా కళ్యాణ చాళుక్యుల వాస్తుశిల్పం గురించి తెలుసుకోవడం.
6. కంచి పల్లవులు శిల్పకలకు ఇచ్చిన సేవలను గురించి తెలుసుకోవడం.
7. గంగరాజుల వాస్తుశిల్పాలను గురించి తెలుసుకోవడం.
8. రాష్ట్రకూటలు కర్ణాటక ఇచ్చిన సేవలను తెలుసుకోవడం
9. కళ్యాణ చాళుక్యులు కాలంనాటి సాహిత్యం వాస్తుశిల్పాల గురించి తెలుసుకోవడం.
10. ప్రాచీన కోటలు మరియు స్మారక చిహ్నాలను మన సంస్కృతి యొక్క ప్రతిబింబాలు అని తెలుసుకోవడంతో పాటు రక్షణకు సహాయం చేయడం.
11. హోయసళులు మరియు చోళుల శిల్పకళా మరియు సాహిత్యానికి వారు చేసిన సేవలను గురించి తెలుసుకోవడం వాటి రక్షణకు సహాయం చేయడం.
12. హోయసళ విష్ణుపర్థసుడు, మూడవ బల్లాలుడు మరియు రాజరాజ చోళుడు రాజేంద్రచోలుల సాధనలను అర్థం చేసుకోవడం భూ చిత్రపటంలో హోయసళుల మరియు చోళ కాలం నాటి చారిత్రక స్థలాలను గుర్తించడం.

© SCERT NOT TO BE REPUBLISHED

సంగం సాహిత్యం, సంగం యుగం: కణ్ణగి 'శిలప్పదికారం' అనే ప్రాచీన తమిళ మహాకావ్యంలోని నాయకి. ఈ మహాకావ్యం ఇతిహాసం భారతదేశంలోని ఉత్తమ సాహిత్య రచనలలో ఒకటి.



మహాకవి తిరువళ్ళువర్

తమిళుల మరో ఇతిహాస మహాకావ్యం 'మణిమేకలై'. దీని కథానాయకి మణిమేగిలై. ఆమె కోవలన్ మరియు అతని దాసి అయిన మాధవిల కుమార్తే.ఆమె తరువాత బౌద్ధ సన్యాసిగా దేశమంతటా పర్యటించి పేదల ఆకలి మరియు రోగాలను నయం చేసింది.

శిలప్పదికారం మరియు మణిమేకలై ఈ రెండు మహాకావ్యాలే కాకుండా, తమిళుల మరొక ప్రసిద్ధ గ్రంథం ఉంది. అది ''తిరుక్కురళ్''. దానిని రాసిన వారు తిరువల్లువర్. అతను సంగం యుగంలో గొప్ప కవి. తిరు అంటే ''శ్రీ''. ''కురుళ్'' అనగా చిన్నది. కురుళ్ కేవలం ఒకటిన్నర పంక్తిగల పద్యం. అయినా అందులో గొప్ప అర్థంవుంది.

కురుళ్ గురించి, ఆవాలను కోసి ఖాళీస్థలం చేయగా దానిలోపల సప్తసాగరాలను చేర్చినట్లు అని చెప్పబడింది.

'శిలప్పదికారం', 'మణిమేకలై' మరియ 'తిరుక్కురళ్' ఇవే కాకుండా ప్రాచీన కాలానికి చెందిన మరికొన్ని సాహిత్య గ్రంథాలు కలవు. వీటిన్నింటిని కలిపి సంగం సాహిత్యం అంటారు. మధుర పాండ్య రాజులు రాజధాని మధురాలో తమిళ సంఘం (తమిళ సాహిత్య సంఘం) స్థాపించి కవులు అశ్రయం కల్పించారు. తమ రచనల పరిశీలనకోసం సంఘానికి పంపించే పరిపాఠి ఉండేది.

సంగం సాహిత్య రచన సుమారు ఐదు వందల సంవత్సరాల కాలం కొనసాగింది. ఈ కాలాన్ని 'సంగం యుగం' అంటారు. సంగం సాహిత్య రచనలు అప్పటిరాజులు, చోళలు, చేర మరియు పాండ్యరాజుల పాలనలను మరియు ఆ నాటి జీవిత వర్ణనలు ఉండేవి.

@KTBS NOT TO BE REPUBLISHED

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రాజవంశీయులు					
	రాజవంశులు		రాజధాని		ప్రముఖ రాజు
1.	శాతవాహనులు	-	మహారాష్ట్ర పైఠాణ	-	గౌతమిపుత్ర శాతకర్ణి
2.	కదంబ	-	బనవాసి	-	మయురవర్మ
3.	గంగలు	-	తలకాడు	-	దుర్వినీతి
4.	బాదామి చాలుక్యలు	-	బదామి	-	ఇమ్మడి పులికేశి
5.	పల్లవులు	-	కంచి	-	నరసింహవర్మ
6.	రాష్ట్రకూటులు	-	మాన్యఖేడ	-	అమోఘవర్ష నృపతుంగ
7.	కల్యాణ చాళుక్యులు	-	బసవ కళ్యాణ	-	6వ విక్రమాదిత్య
8.	హొయ్సళలు	-	ద్వార సముద్రం	-	విష్ణువర్ధన
9.	చొళులు	-	తమిళనాడు తంజావురు	-	రాజరాజ చోళలు

@KTBS NOT TO BE REPUBLISHED

శాతవాహనులు

పురాతన కాలంలో శాతవాహన అనే రాజ వంశం దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలను పాలించింది. మహారాష్ట్రలోని ప్రతిష్ఠానపూర్ (ప్రస్తుత పైఠాణ) దాని రాజధాని (భూపటం చూడండి).



© KERS NOT TO BE REPUBLISHED

గౌతమి పుత్ర శాతకర్ణి: శాతవాహన వంశానికి చెందిన అత్యంత ముఖ్యమైన పాలకుడు గౌతమిపుత్ర శాతకర్ణి, విదేశీ పాలకులను ఓడించి తన విస్తృతమైన రాజ్యాన్ని తన రాజ్యంలో చేర్చుకున్న శక్తివంతమైన యోధుడు.

కోంకణి సౌరాష్ట్ర మాళ్వ, బిరార్ కొన్ని ప్రాంతాలు కూడా అతని పాలనలోకి వచ్చాయి. గౌతమి పుత్ర మూడు సముద్రాల పితవాహన ''మూడు సముద్రాల నీళ్ళు తాగిన గుర్రాలను వాహనానికి ఉపయోగించేవారు.

మతం మరియు సమాజం: శాతావాహనులు వైదిక మతాన్ని అనుసరించేవారు అశ్వమేధ యజ్ఞయాగాదులను చేసేవారు. తమరాజ్యంలో విదేశీయులు తమకు తాముగాహిం దూమతాన్ని లేదాబౌద్ధమతాన్ని స్వీకరించి దేవుళ్ళ పేర్లను పెట్టుకునే వారు. శివుడువ ఎరియు విష్ణువులను పూజించారు. సమాజంలో కలిసి జీవించేవారు. సమాజంలో స్త్రీలకు గౌరవప్రదమైన హోదా ఉండేది. వారు ఆస్తులను కలిగివుండే వారు మరియు దార్మిక సం ఘలకు అపారమైన సేవలు విస్తృతంగా విరాళాలను ఇచ్చేవారు.


వాస్తుశిల్పాల బహుమానం: శాతవాహనులు వాస్తుశిల్పానికి అమూల్యమైన సేవ చేసారు. వారి కాలంలోని మూడురకాల బౌద్ధ నిర్మాణాలు ఏవనగా చైత్య, విహార మరియు స్థూపం. చైత్యం అనగా బౌద్ధ ప్రార్థనా మందిరం, బౌద్ధ సన్యాసుల నివాసమే విహారం.

శాతవాహనుల కాలంలో పెద్ద పెద్ద రాళ్ళను తొలచి చైత్యాలు మరియు విహారాలు నిర్మించబడ్డాయి. మహారాష్ట్రలోని 'కార్లె'లో గల చైత్యం చాలా పెద్దది, సుందరమైన దికన్నేరి అనే ప్రదేశంలో గల చైత్యం ప్రసిద్ధి చెందినది. చైత్యాల ప్రక్కన బండలను మలిచి చేసిన విహారాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గల అమరావతిలో అమృత శిలాస్థూపం చాలాకళాత్మకంగా ఉంది. కర్ణాటకలోని శాతవాహనులు నిర్మించిన అవశేషాలు కలబురగి జిల్లాలోని సన్నతి సమీపం మరియు ఉత్తర కన్నడ జిల్లాలో 'బనవాసి'లో చూడవచ్చు. శాతవాహనుల వేలసంఖ్యలో నాణేలు లభించాయి.


వ్యాపారం మరియు పట్టణాలు: శాతవాహనుల పరిపాలనా కాలం ఆర్థికంగా అభివృద్ధి చెందింది. దీనికి ముఖ్యకారణం స్వదేశీ–విదేశీ వ్యాపార వ్యవహారాలు చురుకుగా సాగడమే.

సామ్రాజ్యంలో అనేక పట్టణాలు వ్యాపార కేంద్రాలుగా ఉండేవి. అటువంటి పట్టణాలను ''నిగమాలు'' అనేవారు.

© KITS NOT TO BE REPUBLISHED



కార్లే చైత్యం (మహారాష్ట్ర)



అమరావతి స్థూపం నమూనా

మహారాష్ట్రలోని పైఠాన్, కార్లే, కన్హేరి, జున్నార్ మరియు నాసిక్, ఆంధ్రప్రదేశ్‌లోని ధాన్యకటకం (ధరణి తోట) మరియు ఉత్తర కన్నడ జిల్లాలోని వైజయంతి (బనవాసి) మొదలైన నిగమాలు కలవు.



శాతవాహనులు నాణేలు

పట్టణాలలో ''శ్రేణి'' అను సంఘాలుండేవి. శ్రేణులనగా వ్యాపారులు మరియు వివిధ వృత్తులవారు తమ అభివృద్ధి కొరకు ఏర్పరచుకొన్న సంఘాలు. ఉదాహరణకు-'ధానిక శ్రేణి' అనేది ధాన్యం వ్యాపారస్తుల సంఘం. ఇదేవిధంగా గానుగ, కుమ్మరి కమ్మార, కంబార మొదలగు వృత్తులవారు తమతమ శ్రేణులను ఏర్పరచుకున్నారు. ప్రతి శ్రేణికి ఒక పెద్ద ఉండేవాడు. అతనిని శ్రేష్ఠి లేదా శెట్టి పిలిచేవారు.

శ్రేణులు ఆధునిక బ్యాంకుల వలె ఆర్థిక వ్యవహారాలను జరిపేవి. అవి పారిశ్రామిక మరియు వాణిజ్య కార్యకలాపాలకు కూడా మద్ధతు ఇచ్చేవి. కార్లేలోని ప్రఖ్యాత చైత్యాన్ని నిర్మించినవాడు ఒక గొప్ప శ్రేష్ఠి.

సామ్రాజ్యం యొక్క తూర్పు మరియు పశ్చిమ తీరాలలో అనేక ఓడరేవులుండేవి పశ్చిమ తీరంలో భరకచ్చ (ప్రస్తుత బోజ్), ముంబై సమపంలోని మరియు కళ్యాణం మొదలైన ప్రధాన ఓడరేవులు. తూర్పు తీరంలో అనేక ఒడరేవులు కూడా ఉన్నాయి.

శాతవాహనులకాలంలో ఐరోపాలోని రోమన్ సామ్రాజ్యానికి భారతదేశం యొక్క వాణిజ్య సంబంధాలు కలిగివుండేవి. వ్యాపారంలో భారతదేశం నుండి అధిక ప్రమాణం లో ఎగుమతిచేయడం ద్వారా అక్కడినుండి పన్నుల రూపంలో భారీ ప్రమాణంలో బంగారం ఇక్కడికి వచ్చేది. అంతేగాక తూర్పుతీరంలోని ఓడరేవుల ద్వారా విదేశీ వ్యాపారం జరిగేదీ. విదేశీ వాణిజ్యం కారణంగా, శాతవాహన సామ్రాజ్యం భారీ ఆర్థిక పురోగతిని సాధించింది.

@KVRS NOT TO BE REPUBLISHED

బనవాసిలోని కదంబులు

మయూర శర్మ కదంబ వంశస్థాపకుడు ఆయన ఇంటిదగ్గర కదంబ వృక్షం ఉండడంతో ఆయన వంశం 'కదంబ'గా మారింది. మయూర శర్మకదంబ రాజవం శయొక్క స్థాపకుడు మరియు ప్రసిద్ధరాజు. కదంబుల రాజధాని ఉత్తర కన్నడ జిల్లా బనవాసి, వారి చిహ్నం సింహం.

మయూర వర్మ

బ్రాహ్మణుడైన మయూర శర్మ చదువుకోసం కంచికి వెళ్ళినప్పుడు, పల్లవుల అశ్వదళ అధికారి అవమానించాడు. ఆ అవమానాన్ని తట్టుకోలేక మయూర వర్మ బ్రాహ్మనత్వాన్ని వదిలి క్షత్రియుడుగా మారడానికి బయలుదేరాడు. అతను కొండజాతి ప్రజలను సంఘటితంచేసి పల్లవుల పై దాడిచేశాడు చివరికి పల్లవరాజు తనరాజ్యాన్ని అంగీకరించి కర్ణాటకలోని అనేక ప్రాంతాలను మయూర వర్మకు అప్పగించాడు. మయూరవర్మ చిత్రదుర్గ సమీపంలోని చరిద్రవల్లి చెరువును మరమ్మత్తు చేయించాడు.



@KTBS
NOT TO BE REPUBLISHED



కదంబుల లాంచనసింహం

కదంబుల కాలంలో ప్రాకృత మరియు కన్నడ భాష వాడుకలో వుండేవి. ప్రారంభంలో ప్రాకృత భాష అనంతరం సంస్కృత భాష ఎక్కువ ఆధరణ పొందింది. సంస్కృతం ఆస్థాన భాషగా, శిక్షణలో దానిని ఉపయోగించే వారు. తరువాతకన్నడ భాషకు ఎక్కువ ఆధరణ లభించింది.

- హాసనజిల్లాలోహల్మిడిగ్రామంలోకదంబులకాలం నాటి శాసనం కన్నడ భాష మరియు లిపిలో కలదు. ఇది కన్నడంలో అతి ప్రాచీనమైనది.
- శివమొగ్గ జిల్లాలోని తాళగుంద వద్ద కదంబుల కాలంనాటి సంస్కృత శాసనమొకటి దొరికినది. దాన్ని కుబ్బ అనే కవి రచించారు. కర్నాటక సంస్కృత కవులలో ఇతనే అతి ప్రాచీనమైన కవి. తాళగుండ శాసనం కర్నాటకలో దొరకిన ప్రథవ ఎ సంస్కృత శాసనమైనది.



హల్మిడిశాసనం

కదంబులు కర్నాటక వాస్తు శిల్ప మరియు విగ్రహ శిల్పాలకు అనేక సేవలను చేశారు. వీరుబన వాసిలో అనేక దేవాలయాలను నిర్మించారు. వ ఎధుకేశ్వరుడుని కదంబ రాజులు ఆరాధించే వారు. బనవాసిలో మనసెళెయువ పరశురాముని విగ్రహం వుంది.



మధుకేశ్వర దేవాలయం బనవాసి

NOT TO BE REPUBLISHED © KTBS

తలకాడు గంగరు




గంగర లాంఛనం ఏనుగు

శ్రవణబెళగోళ అనగానే మనకు గుర్తుకు వచ్చేది అక్కడ గల బాహు బలి (గుమ్మటం) విగ్రహం. బాహుబలి త్యాగం మరియు వైరాగ్యాల సంకేతం. ఇతి అతి ముఖ్యమైన భారతీయవిలువలును తెలియజేయును. వీరు సూమారు 650 సంవత్సరాలు పరిపాలించారు. కోలార్ (కువలాలం పుర) మరియు తలకాడు (తవలన పుర) వీరిరాజధానులు కోంగణివర్మ ఈ వంశ సంస్థాపకుడు. ఏనుగులు వీరిలాంచనాలు.

దుర్వినీతుడు

సుమారుగా వెయ్యి ఐదు వందల (1500) సంవత్సరాల క్రిందట పాలించిన దుర్వినీతుడు వీరుడు, విద్వాంసుడు కూడా అయివుండేవారు. అతు తల్లి జేష్టాదేవి పున్నాట రాజవంశానికి చెందినవారు. ఆ రాజవంశంలో పురుష సంతానం లేని కారణంగా వున్నాట రాజ్యానికి కూడా దుర్వినీతుడీ వారసుడైనాడు. ఇరుగు పొరుగు శత్రువులను చాలా యుద్ధాలలో ఓడించి గంగ రాజ్యాన్ని విస్తరించాడు. నీటి పారుదల కొరకు సాగరలాంటి అనేక చెరువులు నిర్మించాడు.



గోమ్మటేశ్వర విగ్రహం త్యాగానికి ప్రతీక

© KTBS NOT TO BE REPUBLISHED

సంస్కృతం మరియు కన్నడ భాషలలో విద్వాంసుడైన దుర్వినీతుడు సంస్కృత కవి భారవిగారి 'కిరాతార్జునీయం' 15వ సారి వ్యాఖ్యానం (విమర్శ) రాశాడు. గుణాడ్యుని 'వడ్డకథ' ను సంస్కృత భాషలోనికి అనువదించాడు. అంతేగాకుండా కన్నడలోని ప్రముఖ గద్య రచనాకారులలో దుర్వినీతుడు కూడా ఒకరు అని 'కవిరాజ మార్గంలో శ్రీవిజయుడు చెప్పారు. 'కవిరాజ మార్గం' కన్నడలో మొట్టమొదటి ఉపలబ్ధ గ్రంథం.

దుర్వినీతుని తరువాత శ్రీపురుషుడు, రాచమల్లడు పాలించారు. రాచమల్లుని ప్రధానియైన చావుండ రాయడు వింధ్యగిరి కొండమీద నిలబడిన ప్రపంచ ప్రఖ్యాతి చెందిన 17.6మీ (58 అడుగలు) ఎత్తైన గోమటేశ్వర విగ్రహాన్ని హాసన్ జిల్లాలోని శ్రావణ బెళగొళలో నిర్మాణం చేయించారు.

సాహిత్యం : గంగ రాజులలో కొంతమంది విద్వంసులు అయివుండేవారు. దుర్వినీతుడు సంస్కృతం మరియు కన్నడలో ప్రసిద్ధ విద్వాంసుడు. శ్రీపురుషుడు 'గజశాస్త్రం' అను గ్రంథాన్ని రాశాడు. గంగరాజుల ప్రధానియైన చావుండరాయడు 'చావుండరాయ పురాణం' అను గ్రంథం కన్నడ భాషలో రాశాడు.

వాస్తుశిల్పం మరియు విగ్రహ శిల్పం : వాస్తుశిల్పం మరియు విగ్రహ శిల్పాలకు గంగరాజు సేవ అపారమైనది. మట్టి కపిలేశ్వరుడు (నెలమంగల తాలూకా), తలకాడులోని పాతాళేశ్వరుడు, కోలారులోని కోలారమ్మ దేవస్థానం, శ్రావణ బెళగొళలోని జైన మంటపాలు (బసదులు) కంబద హళ్ళిలోని (నాగవ ంగళ తాలూకా) పంచ కోట బసది (మంటపం) మొదలగునవి గంగరాజుల కాలంనాటి ప్రముఖ వాస్తుశిల్పాలు. శ్రావణబెళగొళలోగల 58 అడుగులు ఎత్తైన ఏకశిలా గోమటేశ్వర విగ్రహం గంగరాజులు విగ్రహశిల్పానికి చేసిసి గొప్పసేవ.


© DIET NOT TO BE REPUBLISHED

బాదామి చాళుక్యులు



బాదామి చాళుక్యులు కర్ణాటక చుట్టూ రెండు శతాబ్దాల పాటు కీర్తి ప్రతిష్టలు చేశాడు. బాగలకోట జిల్లాలలోని బాదామి చాళుక్యులు రాజధాని వరాహ చాళుక్యుల చిహ్నం.

బాదామి చాళుక్యులు చిహ్నం వరాహం




© @KTBS NOT TO BE REPUBLISHED

ఇమ్మడి పులకేశి: చాళుక్య వంశంలో గొప్పరాజు. పరాక్రమ వంతుడైన ఇతను రాజ్య విస్తరణ కోసం అనేక దండయాత్రాలను చేపట్టినాడు. కదంబులు, గంగరాజులు పులికేశికి శరణాగతులయ్యారు. సామంతులైన రాష్ట్రకూటుల తిరుగుబాటును అణచివేశారు. తూర్పున కళింగ, కోసల రాజులు పులికేశికి శరణాగతులైనారు. దక్షిణ భారతదేశంలో కంచి పల్లవులును ఓడించాడు. తర్వాత కావేరినదిని దాటి చోళ, కేరళ మరియు పాండ్యులను వశపరచుకొన్నాడు. ఉత్తర భారతదేశంలో పథానేశ్వరుడు అయిన హర్షవర్ధనునితో చేసిన యుద్ధం చాలా మహత్వమైనది నర్మదానది తీరంలో జరిగిన మహాసంగ్రామంలో పులికేశి హర్షవర్ధనుని ఓడించాడు. ఇలా నాలుగు దిక్కులలోను విజయం సాధించిన పులికేశి వాతాపికి వెనుదిరిగాడు అతని సామ్రాజ్యం పశ్చిమసముద్రం నుండి తూర్పు సముద్రం వరకు వ్యాపించింది.

పులికేశి కీర్తి విదేశాలకు వ్యాపించింది. అతడు పర్షియా దేశపు రాజైన 'ఖుస్రు'కు ఆహ్వానం తో పాటు అమూల్యమైన వస్తువులను, ఒక ఉత్తమ ఏనుగును బహుమానం గా పంపించాడు. బదులుగా ఖుస్రు కూడా పులకేశికి స్నేహపత్రాన్ని పంపాడు. అజంతాగుహలో ఖుస్రూ, అతని రాణిని పులకేశి రాయభారంను ఆహ్వానిస్తున్న వర్ణచిత్రం ఉంది.

చాళుక్యుల వాస్తుశిల్పం: బాదామి చాళుక్యుల ముఖ్యవాస్తు శిల్పాలేవనగా బాదామి, ఐహొళె, పట్టదకల్లు, మహాకూట మరియు నాగరాళలో కలవు. ఐహొళె మరియు బాదామిలో చాళుక్యుల కాలం నాటి గుహాలయాలు కలవు.



బాదామిలో గల గుహలు

© @KTBS NOT TO BE REPUBLISHED



నటరాజ బాదామి గుహాలయం

ఐహొళె దేవాలయాలలో సూర్యుడు (లాడ్‌ఖాన్) దేవాలయం, దుర్గా దేవాలయాలు, మేగుతి, కార్తికేయ (హుచ్చిమల్లి) దేవాలయాలు ప్రముఖమైనవి. ఐహొళెను ''దేవాలయాల వాస్తుశిల్పపు ఊయాల'' అని పిలుస్తారు. బాదామి గుహాలయం లోని నటరాజ, విష్ణు విగ్రహాలు అద్భుతంగా ఉన్నాయి.

పట్టదకల్లులోని అతిపెద్ద దేవాలయాలలో విరూపాక్ష దేవాలయం సుందరమైన, పరిమాణంలో అతిపెద్దది. పట్టదకల్లు యూనెస్కొకు చెందిన ప్రపంచ వారసత్వ ప్రదేశం గా గుర్తించ బడింది.



శేషనాగుపై కూర్చోన్న విష్ణువు, బాదామి గుహ



విరూపాక్ష దేవాలయం, పట్టదకల్లు

© IRTC NOT TO BE PUBLISHED

కొత్త పదాలు:

ప్రపంచ వారసత్వ స్థళం: ప్రపంచపు కొన్ని అపూర్వ, అమూల్యమైన స్థలాలు ప్రపంచ పారంపర్య పట్టీ చేర్చబడినవి. చెందినవని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. వీటికి ప్రత్యేక సంరక్షణ కల్పించబడుతుంది. కర్ణాటకలోని హంపి, పట్టదకల్లు ప్రపంచ వారసత్వ ప్రదేశాలు.

కంచి పల్లవులు

దక్షిణ భారతదేశాన్ని పాలించిన ప్రఖ్యాత రాజవంశస్తులలో పల్లవ రాజవంశం ఒకటి. తమిళనాడులోని కాంచిపురం (కంచి) వీరి రాజధాని. వీరు సుమారు 300 సంవత్సరాల పాలించారు.

నరసింహవర్మ: పల్లవులలో నరసింహవర్మ గొప్ప రాజు. నరసింహవర్మకు 'మహామల్లుడు' అను బిరుదు ఉంది. పరాక్రమవంతుడైన ఇతడు బాదామి చాళుక్య రాజ్యం మీద దండెత్తి ఇమ్మడిపులికేశిని ఓడించాడు. చాళుక్యుల రాజధానియైన బాదామి గెలుచుకొన్నాడు. ఈ విజయ సంకేతంగా 'వాతాపికొండ' అనే బిరుదు పొందాడు. నరసింహ వర్మ మామల్లపురం (ఇప్పటి మహాబలిపురం) రేవు పట్టణాన్ని ఒక సుందర నగరంగా తీర్చి అభివృద్ధి చేశాడు.

శిల్పకళకు పల్లవుల సేవలు



మహాబలిపురం దేవాలయం

శిల్పకళకు పల్లవులు చేసిన సేవ అమూల్యమైనది. మహాబలిపురంలో నరసింహ వర్మ కాలంనాటి ఏనిమిది ఏకశిలా రథాలు ఉన్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వీటిని ఏకశిలతో చెక్కడం జరిగింది. మహాబలిపురంలో గంగావతరణ ఉబ్బు శిల్పం ఉంది భగీరథుడు తపస్సు చేసి, గంగను భూమికి తెచ్చే ప్రయత్నించే చిత్రం. ఇది ప్రసిద్ధమైన ఉబ్బు శిల్పం.

పల్లవులు బృహత్ దేవాలయాలు కట్టించారు. వాటిలో మహాబలిపురం సముద్ర తీరంలో నిర్మించిన శివదేవాలయం పల్లవులు నిర్మించిన మరో రెండు దేవాలయాలు ఏవనగా కంచిలోని కైలాసానాథ, వైకుంట పెరుమాళ్ దేవాలయాలు.

కొత్తపదం:

ఉబ్బు శిల్పం: ఉబ్బు పైభాగంలో కనిపించేటట్లు చెక్కిన శిల్పం.

రాష్ట్రకూటులు



రాష్ట్రకూటుల చిహ్నం

బాదామి చాళుక్యుల తర్వాత రాష్ట్రకూటుల పరిపాలన మొదలైంది రాష్ట్రకూటులు అనేగానే మనకు జ్ఞాపకంవచ్చేది – కవిరాజమార్గం, ఆదికవి పంపా మరియు ఎల్లోరాలోని కైలాస దేవాలయం.

'**కవిరాజమార్గం**' అనే గొప్ప లక్షణాలుగల గ్రంథం. ఇది రాష్ట్రకూటుల కాలానికి చెందినది, దీనిని రాసినవారు శ్రీ విజయ ఇంతవరకు లభించిన కన్నడ గ్రంథాలలో ఇది అత్యంత ప్రాచీనమైనది. 9వ శతాబ్దానికి చెందినది.

© SCERT NOT TO BE REPUBLISHED

ప్రసిద్ధ చక్రవర్తులు

• **మూడవ గోవిందుడు :** మూడవ గోవిందుడు రాష్ట్రకూట చక్రవర్తులలో చాలా ప్రసిద్ధిచెందినవారు. అతడు దక్షిణ భారత దేశమంతటా పట్టు సాధించాడు. తదుపరి హిమాలయాల దిగువ వరకు తన సైన్యంతో జయభేరి (మోగిస్తూ కొనసాధించాడు. ఈ గొప్పసాధనను అతని ఆస్థానకవి 'గోవిందుని యుద్ధ మదపుటేనుగులు గంగానది పుణ్యతీర్థపు రుచి చూశాయి' అని ఆకర్షణీయంగా వర్ణించాడు.

• **ఆమోఘ వర్ష నృపతుంగడు :** అమోఘ వర్ష నృత తుంగడు మూడవ గోవిందుని కుమారుడు. పట్టాభిషేకం అయినప్పుడు అతడు పదునాలుగేళ్ళ బాలుడు. అతడు 60 సంవత్సరాలకు పై గా పరిపాలించాడు. అతడు స్వతః విద్వాంసుడు. శ్రీవిజయుడు అతని ఆస్థాన విద్వాంసుడు.

అమోఘ వర్ష నృపతుంగునికి ప్రజాక్షేత్రం చాలా ఇష్టమైన విషయం అతడు మాన్యఖేట పట్టణం (ఇప్పటి మళఖేడ, కలబురగి జిల్లా) నిర్మించాడు. అది రాష్ట్రకూటుల రాజధాని ఆ కాలం నాటి ప్రపంచంలోని నాలుగు విశాలమైన సామ్రాజ్యాలలో రాష్ట్రకూటుల సామ్రాజ్యం ఒకటి అని విదేశీ పర్యాటకుడు సులైమాన్ రాశాడు. (రోమాన్, అరబ్ మరియు చైనీ మిగిలిన సామ్రాజ్యాలు)

• **మూడవ కృష్ణుడు :** మూడవ కృష్ణని కాలంలో రాష్ట్రకూట సామ్రాజ్యం మరొకసారి భారతదేశ రాజకీయంలో అగ్రస్థానం పొందింది. కృష్ణుడు చోళరాజులను ఓడించి, రామేశ్వరం వరకు తనసైన్యంతో విజయభేరి ప్రయోగిస్తూ సాగి, అక్కడ ఒక విజయస్తం భం మరియు దేవాలయం స్థాపించాడు. అతడు పాండ్య రాజులను, చేర (చోళ) రాజులను ఓడించడమేగాక, సింహళ రాజు నుండి కప్పం సేకరించాడు. అంతేగాక, వ మూడవ గోవిందునలాగా ఉత్తర భారతదేశంలో కూడా చాలా విజయవంతంగా దం డయాత్ర చేశాడు. పొన్న కవి కృష్ణని ఆశ్రయం పొందాడు. మూడవ కృష్ణని అనం తరం రాష్రకూటుల పాలన పతనం చెందడం ప్రారంభమైంది.

లక్షణాగ్రంథం అనగా భాష, శైలి, ఛందస్సు మొదలైన లక్షణాలను వివరించే గ్రంథం.

పంప: పంప కన్నడలో శ్రేష్ఠ కవి. ఇతను కన్నడలో మెట్టమెదట మహాకావ్యాన్నిర చించాడు. అందువలన పంపను ఆదికవి అని పిలుస్తారు. పంపకు పూర్వం కన్నడలో రచించిన కావ్యాలు లభించలేదు.

©KTES NOT TO BE REPUBLISHED

'విక్రమార్జున విజయం' పంప రాసిన మహా కావ్యం. ఇది 'పంప భారత' మని ప్రఖ్యాతిగాంచినది, దీనిలో కూడా మహాభారతం కథవుంది. కన్నడంలోని ప్రముఖ కవులపై పంప కవిప్రభావం అధికంగావుంది. ఇదేకాలానికి చెందినపొన్న కన్నడ మరోక ప్రముఖ కవి.

పంపకవి వేములవాడ ప్రాంతానికి చెందిన అరికేసరి ఆస్థానంలోవుండేవాడు.

ఎల్లోరా మరియు ఎలిఫెంటా



కైలాస దేవాలయం, ఎల్లోరా




మహేశ మూర్తి, ఎలిఫెంటా, దీనిని త్రిమూర్తి అని కూడా అంటారు.

@KTBS NOT TO BE REP

ఎల్లోరాలోని కైలాస దేవాలయం వంద అడుగుల ఎత్తు గల రాతిపై చెక్కబడిన ఏకశిలా మందిరం. రాష్ట్రకూటుల ఒకటవ కృష్ణునికి దీనిని నిర్మించిన కీర్తి చెందుతుంది. ప్రపంచంలో ఇలాంటి వాస్తుశిల్పం ఎక్కడాలేదు. ఇక్కడ శిల్పకళల వైభవం కళ్ళకు పండుగగా వైభవోపేతంగా ఉంటుంది. శిల్పకళలలో రావణుడు కైలాస పర్వతాన్ని ఎత్తుతున్న కథా ప్రసంగం రమణీయమైనది.

రాష్ట్రకూట సామ్రాజ్యంలో ప్రస్తుత మహారాష్ట్ర ఎక్కువ భాగం ఉంది. ఎల్లోరా మరియు ఎలిపెంటా మహారాష్ట్రలో ఉన్నాయి.

రాష్ట్రకూటుల విగ్రహశిల్ప కళావైభవాలను ఎలిపెంటా గుహాలయంలో చూడవచ్చు. ఎలిఫెంట్ ముంబై నౌకాశ్రాయనికి సమీపంలో ఉన్న ఒక చిన్న ద్వీపం. ఇక్కడ బృహత్ పరిమాణంలో గల మూడు ముఖాల మహేశ త్రిమూర్తి అద్భుతంగా ఉంటుంది.



కల్యాణ చాళుక్యులు

రాష్ట్రకూటుల తర్వాత చాళుక్య వంశం మళ్ళీ అధికారంలోకి వచ్చింది వీరే కళ్యాణి చాళుక్యులు. బీదర్ జిల్లా బసవకల్యాణం వీరి రాజధాని.

ఆరవ విక్రమాదిత్య: ఆరవ విక్రమాదిత్యడు కళ్యాణ చాలుక్య రాజులలో అతి ముఖ్యమైన రాజు. ఇతని సుదీర్ఘ పరిపాలనా కాలంలో కన్నడనాడు అభివృద్ధి చెందింది. ఆరవ విక్రమాదిత్య ''చాళుక్య విక్రమశకం'' ప్రారంభించారు. విక్రమాదిత్యు ఎందరో పండితులకు ఆశ్రయం ఇచ్చాడు. విక్రమాదిత్యుని ఆశ్రయం పొందిన బిల్హణుడు **'విక్రమాంక దేవచరిత'** అనే మహాకావ్యాన్ని రాశాడు. ఇందులో ఆరవ విక్రమాదిత్యుని జీవిత చరిత్రను గూర్చి రాసి వుంది. **విజ్ఞానేశ్వరుడు** అనే మరొ గొప్పకవి అతని ఆస్థానం లో వుండే వాడు. **మితాక్షర సంహిత** వీరిరచన. ఇది హిందూ న్యాయపద్ధతి ప్రమాణ గ్రంథంగా మన్ననలు పొందినది.

@KTBS NOT TO BE REPUBLISHED

ముమ్మడి సోమేశ్వర: విక్రమాదిత్య కుమారుడు ముమ్మడి సోమేశ్వరుని పాలనలో సామ్రాజ్యం శాంతి మరియు శ్రేయస్సులతో వుండేది. రాజు ఒక సాహిత్యకారుడు, కళాకారుడిగావుండేవాడు. ఇతను **'మానసోల్లాస'** అనే ప్రఖ్యాతగ్రంథాన్ని రాశాడు. ఇందులో సర్వశాస్త్రాలు కలవు. సోమేశ్వరుడు గొప్ప పండితుడు, సర్వజ్ఞ చక్రవర్తి అనే పేరు వుండేది.

సాహిత్యం: కల్యాణ చాళుక్యుల కాలంలో సాహిత్యానికి ప్రోత్సాహం లభించింది.

- **'కవి చక్రవర్తి'** అను బిరుదు పొందిన రన్నడు **'సాహసభీమవిజయం'** లేదా **'గదాయుద్ధం'** అను వీర కవిత రాశాడు. పంప, రన్నడు, పొన్నడు ఈ ముగ్గురు కవులను కన్నడ సాహిత్య **''రత్నత్రయం''** అని పిలుస్తారు.
- వచన సాహిత్యం కల్యాణ చాళుక్యుల కాలంలో విశేషమైన సేవ. వచనకారులు సరళమైన కన్నడభాషలో వచనాలను రాశారు.

జేడరదాసిమయ్య, బసవణ్ణ, అల్లమప్రభు, అక్కమహాదేవి, చన్న బసవణ్ణ, సిద్ధరామ, మడివాళ మాచయ్య సూళె సంకవ్వ మొదలగువారు ఈ కాలంనాటి ప్రఖ్యాత వచనకారులు.

వాస్తుశిల్పం: కల్యాణ చాళుక్యుల కాలంలో అనేక దేవాలయాలు నిర్మించబడ్డాయి. అవి లలిత కళకు కూడా కేంద్రంగా ఉండేవి. కొప్పళ జిల్లాలోని ఇటగిలోని మహాదేవ ఆలయం ఈ కాలంలోని అత్యుత్తమ వాస్తుశైలి. దీనిని అక్కడ శాసనాలలో ఒకటి 'దేవాలయాల చక్రవర్తి' అని వర్ణించబడింది.



మహాదేవదేవాలయం, ఇటగి

NOT TO BE REPUBLISHED @KTBS

కాలదిక్సూచి

రాష్ట్రకూటుల పాలన కాలం	→ సుమారుగా 750 నుండి 950
కళ్యాణ చాళుక్యుల పరిపాలన కాలం	→ సుమారుగా 970 నుండి 1150
మూడవ గోవింద	→ 793–814
అమోఘ వర్ష నృపతుంగ	→ 814–878
ముమ్మడి కృష్ణ	→ 939–967
ఆరవ విక్రమాదిత్య	→ 1076–1127
చాళుక్యుల విక్రమ శకం	→ 1076
ముమ్మడి సోమేశ్వర్	→ 1127–1137

హొయ్సళలు



హొయసలలు చిహ్నం

మావిన కెరె పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బేలూరులోని చెన్నకేశవ దేవాలయాన్ని చూడటానికి బయలుదేరారు. దేవాలయం ఎదురుగా వచ్చి నిలబడినప్పుడు వారికి కనిపించినది ఏమిటి? వారికి కనిపించిన శిల్పకళా మాయాలోకం.

ఉపాధ్యాయులు : విద్యార్థులు పిల్లల్లారా ఇదే హొయ్సళ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేవాలయం దీని రెండు గొప్పతనాలు ఏమనగా దేవాలాయన్ని ఎత్తైన వేదికపై నిర్మించడం మరియు వేదిక నక్షత్రాకారంలో కనిం పిచుట.

విద్యార్థి : వేదికపై దేవాలయాన్ని ఎందుకు నిర్మించారు ?

ఉపాధ్యాయులు : ఎందుకంటే దేవాలయ గొప్పతనాన్ని చూసేవారి కళ్ళకు బాగా కన పడానికి (చూడటానికి).

విద్యార్థి : వేదిక నక్షత్రాకారంలోనే ఎందుకువుంది?

NOT TO BE REPUBLISHED @KTDS

ఉపాధ్యాయుడు : వేదిక మాత్రమే కాదు దేవాలయ గోడలు, గర్భగుడి మరియు శిఖరం ఇవన్నీ నక్షత్రకారంలో ఉంటాయి. అందువలన వీటిపై వెలుతురు, నీడ చెల్లాటవాడటానికి అవకాశం కల్పించడం అయినది. అంతేకాకుండా ఉబ్బు శిల్పాలు మరింతగా హరితంగా కనిపిస్తాయి.




బేలూరులోని చెన్నకేశవ దేవాలయం

హొయసళలు అనేక దేవాలయాలను మృధువైన బలపరాతితో నిర్మించారు. శిల్పిలు అలంకరణకు ఎక్కువ అవకాశం ఇచ్చారు. వెలుపలిగోడల అడగు భాగాన ఏనుగులు, గుర్రపు స్వారీలు, తీగల తోరణాలు, సింహాల ముఖాలు మొదలైనవి. ఉబ్బు శిల్పాల పట్టికలు గలవు. సూదిమున లాంటి శిల్పాల పనితనంలో హోయ్సళలను ఎవరూ మించి పోలేదు.

విద్యార్థులు : గురువుగారు గుడి లోపలికి వెళ్దామా ?

ఉపాధ్యాయులు : వెళ్లవచ్చు. లోపలికి రండి ఇది 'నవరంగా'. పూజాకాలంలో సంగీతం నృత్యం మొదలైన వాటికోసం ఉండే స్థలం. నవరంగలోని నాలుగు స్తంభాలను గమనించండి. ఇవి చరక యంత్రం ఆధారంగా చేసిన స్తంభాలు. స్తంభాలు అద్దం మాదిరిగా మెరుస్తున్నాయి కదా? నవరంగం లోని పైకప్పును తల ఎత్తి చూడండి.దీనిని భువనేశ్వరి అని పిలుస్తారు. భువనేశ్వరి శిల్ప విన్యాసం అది ఎంతో అపురూపం!

© KTB NOT TO BE REPUBLISHED



భువనేశ్వరి దేవాలయం బేళూరు

విగ్రహాన్ని ఇంకా లోపలికి రండి. ఇది గర్భగుడి. ఇక్కడ సుందరమైన విజయ నారాయణమూర్తిని చూడండి. బేలూరు దేవాలయంలోని ప్రముఖమైన ఆకర్షణీయమైన వివిధమనగా మధునిక విగ్రహాలు మరియు అనేక భంగిమలోగల రమణీయమైన స్త్రీ విగ్రహాలుకలవు.



మదనిక

విద్యార్థి : హొయసళ దేవాలయాలను నిర్మించిన శిల్పి జకణాచారి అని చెప్పారు. అతని గురించి చెప్పండి.

ఉపాధ్యాయురు : జకణాచారి గురించి ఏమి ఖచ్చితంగా తెలియనప్పటికి అతని గురించి ఒక చరిత్ర ఉంది.

జకణా చారి: జక్కణా చారి తన భార్య మరియు కొడుకును వదిలి ఊరూరు తిరుగుతూ అక్కడక్కడ దేవాలయాలు నిర్మిస్తూ అనేక సంవత్సరాలు గడిపాడు. ఒకసారి అతను హొయ్సళ రాజధానిలో దేవాలయాన్ని నిర్మాణం చేస్తూ ఉండగా అక్కడికి తన కుమారుడైన డంకనాచారి తండ్రిని వెతుకుతూ అక్కడకి వచ్చాడు. ఇతను కూడా శిల్ప విద్యలో ప్రావీణ్యుడు.మందిరంలో ప్రతిష్ట చేయడానికి జంకనచారి సిద్ధపరిచిన విగ్రహాన్ని చూశారు. అందులో దోషం ఉంది అని డంకనచారి చెప్పినప్పుడు, అది ఏదో చూపిస్తే తన చేతిని కత్తిరించుకుంటాను అని జక్కనచారి తొడకొట్టి చెప్పారు. చందనాన్ని విగ్రహానికి పూసినప్పుడు అది టొల్లుగా ఉన్నదని అందులో కొద్దిగా నీరు, ఇసుక మరియు ఉప్పుఉండటాన్ని గమనించిన జక్కన చారి తన చేతిని ఆ క్షణమే కత్తిరించుకున్నాడు. జక్కణాచారి తన తండ్రి అని డంకణాచారికిగాని, ఆ పిల్లాడు తన కొడుకు అని జక్కణాచారికి కూడా తెలియదు. ఆ తరువాత జక్కన చారి తన సొంత ఊరిలో ఒక్క చేతితోనే కేశవ దేవాలయాన్ని నిర్మించారు. అది పూర్తిచేసే సమయానికి అతని రెండవ చెయ్యి కూడా మొదటి మాదిరిగానే పెరుగుతూ వచ్చింది అంటా!

@KTRS NOT TO BE REPUBLISHED

ఉపాధ్యాయులు : పొద్దు పోతున్నది ఇంకా వెళ్దామా!

విద్యార్థి : వెళ్దాం గురువు గారూ

హొయ్సళుల శైలిలో వందల దేవాలయాలు కలవు. వాటిలో హాసన్ జిల్లా బేలూరు మరియు హలేబీడు, మైసూరు జిల్లాలోని సొమనాథపురంలో గల దేవాలయాలు అత్యంత శ్రేష్టమైనవి. హాసన్, తుమకూరు మరియు మండ్య జిల్లాలో కూడా హొయ్సళుల కాలం నాటి అనేక దేవాలయాలు కలవు.



కేశవ దేవాలయం, సోమనాథపురం

NOT TO BE REPUBLISHED

హలేబీడ్‌లోగల విశాలమైన ప్రాచీన చెరువుకే దోరసముద్రం అని పిలువ బడింది. దోర సముద్రంను డిల్లి సుల్తాన్ అల్లావుద్దీన్ యొక్క సైనికాధిపతియైన మల్లికాఫర్ ధ్వంసం చేశాడు (1310). ఆ తరువాత మళ్ళీ అది పునరుద్ధారణ కాలేదు. అదే 'హళేబీడు' అయింది.

హొయ్సళులు దక్షిణ కర్నాటక మరియు తమిళునాడు భౌగోళిక ప్రదేశాలు కలుపుకుని విశాల ప్రదేశమును మూడు శతాబ్దాల పైగా వైభవంగా పరిపాలన చేసారు. ప్రారంభంలో బేలూరు, అనంతరం దోరసముద్రం వీరి రాజధాని అయ్యింది. దోరసముద్రం ఇప్పటి హళేబీడు. సళుడు హొయ్సళవంశ స్థాపకుడు. పులిని చంపే సళుని చిత్రమే హొయ్సళుల లాంచనం.

హొయ్సళుల రాజవంశంలోని ప్రముఖ రాజులు


- **విష్ణువర్ధనుడు:** హొయ్సల రాజవంశానికి చెందిన ప్రముఖ రాజు విష్ణువర్ధనుడు. అతనుచోళులు మరియు పాండ్యులను ఓడించి, వారి దగ్గరలోగల కన్నడ ప్రదేశాలను స్వాధీనం చేసుకున్నాడు. ఇతను జైనమతస్థుడు. తరువాత శ్రీ వైష్ణవ మార్గాన్ని స్వీకరించాడు. అతని రాణి శాంతలే కూడా జైనమతాన్ని కొనసాగించింది. సర్వ ధర్మ సహిష్ణుడైన ఇతను శైవమరియు జైన మతాలకు అపారమైన సేవ చేశాడు.
- **మూడవ బల్లాళుడు:** మూడవ బల్లాళుడు, హొయ్సళ వంశపు చివరి గొప్ప రాజు. ఇతడు యాబై సంవత్సరాలు సుదీర్ఘంగా పరిపాలించాడు. ఇతని కాలం లో ఢిల్లీ సుల్తానులు పదే పదే దక్షిణ భారతదేశం పైన దండయాత్ర చేశారు. దేవాలయాలను ధ్వంస చేసి, అక్కడి సంపదను దోపిడి చేశారు.

ఆక్రమణ ప్రభావాలతో దక్షిణ భారత దేశంలో ప్రముఖ రాజవంశస్తులు కనుమరుగై పోయారు. సుల్తానుల నుండి హొయ్సళ రాజ్యాన్ని మూడవ బల్లాళుడు ఎదిరించి, రాజ్యాన్ని నిలుపుకున్నాడు. ఈ ఘోర విపత్తును మూడవ బళ్ళాలుడు ఒకడే ఎదురించాల్సి వచ్చింది.

ఇదే కాలంలో ఢిల్లీ ప్రతినిధి అయిన మధుర సుల్తాన్ క్రూరత్వం ఎక్కువయింది. వయస్సు మీదపడినప్పటికి బల్లాళుడు ఎదురు దాడి చేశాడు.

కాని, యుద్ధంలో సుల్తాన్ మోసంతో బల్లాళుడున్ని హత్య చేశాడు. తరువాత అధికారినికి వచ్చిన అతనికుమారుడు నాల్గవ బళ్ళాలుడు కూడా క్రీ.శ. 1346 మధుర సుల్తాన్ చేతిలో హతమవడంతో హొయ్సళ సామ్రాజ్యం పతనమయింది. అప్పటికే విజయనగర సామ్రాజ్యం స్థాపించబడింది.

©KTBS NOT TO BE REPUBLISHED



హిందూ మహాసముద్రం

@KTBS NOT TO BE REPUBLISHED

కన్నడ సాహిత్యానికి హొయ్సళుల సేవలు

జన్న, హరిహర మరియు **రాఘవాంకలు** హొయ్సళుల కాలంనాటి గొప్ప కవులు. జన్నను ఆ కాలంలో గల అత్యంత గొప్ప కవి. కవి చక్రవర్తి అని బిరుదు వుండేది. హరిహర చంపూకావ్యాలను మరియు మహాకావ్యాన్ని రాశారు. రాఘవాంక అనేక గ్రంథాలను రచించాడు. ఇవి భాషలోకి అనేక గ్రంథాలను రచించాడు. ఇవి భాషలో కొత్త పరిణామాలను దారి తీసాయి.

అండయ్య అచ్చమైన కన్నడంలో గ్రంథాలను రాశాడు. ఇదే కాలంలో బసవేశ్వర మరికొంత మంది శరణుల వచనలు కన్నడ సాహిత్యాన్ని వృద్ధి చేశాయి.

కవి–రచన: జన్న–'యశోధర చరిత', హరిహర–గిరిజ కళ్యాణ, రాఘవాంక–హరిశ్చంద్ర కావ్య, ఆండయ్య–కబ్బిగర కావ్యం.

చోళులు



చిత్రం–1



చిత్రం–2

చోళుల కాలం నాటి పై కంచు శిల్పాలను గుర్తించగలరా? ఇవే నటరాజు మరియు కళింగపై నాట్యం చేస్తున్న బాలమురళీ కృష్ణ. కంచు శిల్పం చోళులు భారతీయులకు అందించిన అపూర్వ కానుక.

రాగి మరియు తగరం లోహాల మిశ్రమ లోహమే కంచు. కంచు దృఢంగా వుంటూ మెరుస్తూ వుంటుంది. అచ్చులలో కంచు ద్రవం (మిశ్రమాన్ని) పోసి కంచు విగ్రహాలను తయారు చేస్తారు. ఈ విధానం ఇప్పటికి అమలులోవుంది.

చోళులు వాస్తుశిల్పం రంగానికి కూడా ప్రత్యేకమైన సేవ చేశారు. తంజావూరిలోని బృహదీశ్వర ఆలయం చోళుల ప్రపంచ ప్రఖ్యాతిగాంచినది. ఇది వేయి సంవత్సరాల కిందటిది.

బృహదీశ్వర ఆలయం యొక్క విమాన గోపురంను గమనించండి. విమాన గోపురం అనగా గర్భగుడిపైన ఉన్న గోపురం. ఈ దేవాలయం యొక్క విమాన గోపురం పదమూడు అంతస్థులలో వుంటూ ఆకాశాన్ని తాకుతున్నట్లు ఉంటుంది. విమాన గోపురం ఎత్తు 61 మీ. (200 అడుగులు). బృహదేశ్వర ఆలయం భారత దేశంలోనే ఎత్తైనది మరియు పరిమాణంలో అతి పెద్ద దేవాలయం ప్రపంచ వారసత్వ సంపదగా స్థానం పొందినది.

NOT TO BE REPUBLISHED © SCERT



బృహదీశ్వరాలయం, తంజావూరు


అన్ని దేవాలయల ముందు నంది విగ్రహం ఉండటం వాస్తుశిల్పం ప్రముఖ లక్షణం ఉంది. ఈ నంది విగ్రహం దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దది. గంగైకొండ చోళపురంలో ఉన్న శివమందిరం చోళుల మరొక ప్రముఖమైన ఆలయం.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2010లో ''సహస్రాబ్ది కాలంనాటి బృహదీశ్వరలాయం'' 1000 విలువగల నాణెంను విడుదల చేయబడింది.

ప్రముఖ చోళరాజులు

చోళులు దాదాపు నాలుగు శతాబ్దాల పాటు దక్షిణ భారతదేశంలో పరిపాలన చేశారు. తంజావూరు (తమిళనాడు) చోళుల రాజధాని. సామ్రాజ్యంలో రాజరాజు చోళుడు మరియు రాజేంద్ర చోళుడు ప్రముఖులు.

NOT TO BE REPUBLISHED © SCERT



రాజరాజ చోళుడు: రాజరాజు చోళుడు పరాక్రమశాలి. ఇతని సామ్రాజ్యం తుంగభద్రానది దక్షిణంలోని అన్ని ప్రదేశాలు, శ్రీలంక మరియు మాల్దీవులు కలిసియుండెను. దేశరక్షణ కోసం సమర్థమైన సైన్యదళం, నౌకాదళంను స్థాపించారు. బృహదీశ్వర దేవాలయం రాజరాజచోళుని కానుక.

రాజేంద్ర చోళుడు: రాజరాజు చోళుడి తర్వాత తన కుమారుడైన రాజేంద్ర చోళుడు సామ్రాజ్యపు ఉత్తరాధికారి అయ్యాడు. ఉత్తర భారత విజయ దండయాత్ర ఇతని ముఖ్య సాధన. ఈ విజయోత్సవం సందర్భంగా రాజేంద్రుడు గంగైకొండ అను బిరుదును పొందాడు. గంగైకొండ చోళపురం కొత్త రాజధాని, అందులో బృహత్ శివాలయాన్ని నిర్మించాడు. రాజధాని సమీపంలో సాగునీటి కోసం చోళగంగా అను పెద్ద చెరువును త్రవ్వించాడు.

ఆగ్నేయ ఆసియాలోని సుమాత్రలో శ్రీవిజయుని రాజ్యాన్ని గెలుచుకోవడం రాజేంద్రని మరొక గొప్ప సాధన.

సాహిత్యం: చోళుల పరిపాలనలో తమిళసాహిత్యం మరియు సంస్కృతికి సువర్ణయుగంగా వుండేది. భక్తి సాహిత్యం ఏకతాటిలో పెరిగింది. 'పెరియపురాణం' భక్తి సాహిత్యంలో ప్రముఖ స్థానము పొందింది. అదే కాలానికి చెందిన కంబన్ రాసిన రామాయణం ఇప్పటికి జనప్రియమైనది.

గ్రామ పరిపాలన: చోళ గ్రామ పరిపాలనా పద్ధతి ఆదర్శ ప్రాయంగాయుండేది. గ్రామపరిపాలన గ్రామసభల పరిధిలో వుండేవి. గ్రామసభ సభ్యులు ప్రజలచే ఎన్నుకొనుచుండిరి. కొంతమంది సభ్యులను కలిగి వాటికి నిర్దిష్టమైన విధులను కలిగి వుండేది. అనర్హులైన సభ్యులను గ్రామసభ నుండి బహిష్కరించు చుండిరి. చోళుల గ్రామ పరిపాలన నేటి గ్రామ పంచాయితి వ్యవస్థలా వుండేది.

భారతదేశంలో పరిపాలనను చేసిన బ్రిటిష్ వారు కూడా చోళుల పరిపాలనను అభినందించారు. చోళుల కాలంనాటి గ్రామాలు ''చిన్న గణతంత్ర రాజ్యాలు'' అనే మాదరిగా వుండేవని చెప్పేవారు.

కార్యాచరణం: చోళుల కాలం నాటి గ్రామ పరిపాలన విధానం నేటి గ్రామ పంచాయితిలకు మధ్య వుండే సమాన లక్షణాలను గురించి రాయండి.

వ్యాపారం: చోళ సామ్రాజ్యం సంపద భరితంగా విదేశీ వ్యాపారం బాగా జరిగేది. చైనా, సుమత్రా, జావా మరియు అరేబియా లాంటి ప్రదేశాలతో కూడా సామ్రాజ్య వ్యాపార సంబంధాలను కలిగివుండేది. వ్యాపార సంఘాలు దేశవిదేశాలలో వ్యాపార లావాదేవీలను చేసేవి.

@KTBS NOT TO BE REPUBLISHED

కాలక్రమం (సా.శ.)

చోళుల పరిపాలన – సుమారు	→ సుమారుగా 850–1200
రాజరాజ చోళుడు	→ 985–1014
హొయ్సళుల పరిపాలన కాలం	→ 1006–1346
రాజేంద్ర చోళుడు	→ 1015–1044
విష్ణువర్ధనుడు – సుమారు	→ సుమారుగా 1108–1141
మూడవ బల్లాళ సుమారు	→ సుమారుగా 1291–1343
విజయనగర స్థాపన	→ 1336

మికిది తెలిసివుండాలి

- తిరుక్కురళ్లో 1300 పద్యాలు ఉన్నాయి. దానిలోని కొన్ని నీతి వాక్యాలు కలవు. మనస్సులో కళంకం లేకుండటం ధర్మము. మానవులందరూ ఒకటే. రాజుకు విజయం తీసుకురావడం ఈటెకాదు. నిష్పక్షపాతపాలన.
- సంగం సాహిత్యం సుమారు 2300 సంవత్సారాలుక్రితం ప్రారంభమైనది మరియు మారు 500 సంవత్సరాల పాటు కొనసాగింది.
- బనవాసి కూడా వైజయంతి పేరుతో శాతవాహనుల ప్రాంతీయ రాజధానిగా శాతవాహనుల కాలంలో ప్రాకృతం జనప్రియమైన భాష.
- శాతవాహనులు దాదాపు 2300 సం।। లు క్రితం నుండి పరిపాలించారు. దాదాపు నాలుగు శతాబ్దాలు పాటు కొన సాగింది.
- కదంబుల పరిపాలన సుమారు 1650 సంవత్సరాల కింద ప్రారంభమైంది. వీరు సుమారు 190 సంవత్సరాల కాలం పరిపాలించారు. హల్మిడి మరియు తాళ గుంద శాసనాలు సుమారు 1550 సంవత్సరాల క్రితం నాటిది.
- గంగరాజుల కాలంలో వ్యవసాయ భూమి గణనీయంగా విస్తారం చెందింది. గంగ రాజులు చెరువులను నిర్మించి వ్యవసాయానికి అనుకూలం చేశారు. సాదారణంగా గ్రామానికొక చెరువు వుండేది. వరి, రాగి, జొన్నలు, పత్తి మొదలైనవి ముఖ్యమైన

NOT TO BE REPUBLISHED @KVPS

పంటలు. పశుసంపద విస్తారంగా వుండేది. మహిషి, గోవు, అశ్వం, కోళ్ళు (ఎద్దు, ఆవు, గుర్రం, కోడి) రాజ్యంలో సమృద్ధిగా వుండేవి.

- ❖ గంగరాజుల కాలంలో కొంతమంది స్త్రీలు అధికారులు వుండేవారు. సొంతం గా దానాలనుఇచ్చేవారు. సత్యశీలత, స్వామినిష్ట, శౌర్యం మరియు సహనం – మొదలైనవి ఆ కాలంనాటి సామాజిక పిలువలు.
- ❖ శ్రావణ బెళగోళలలో గల చిన్నకొండపై చంద్రగుప్తుని వసతి కేంద్రం కలదు. దానిని చంద్రగుప్త మౌర్యుడు కట్టించాడు. అందువలన ఆ చిన్నకొండకు 'చం ద్రగిరి' అనే పేరు వచ్చినది, పెద్దకొండను 'ఇంద్రగిరి' అని పిలుస్తారు.
- ❖ గుళ్ళికాయజ్జి కథ ఒక ఇతిహాసమైనది. ఇతిహాసాలు ముఖ్య ఆశయం విలువలను ప్రతిపొందించడమే.
- ❖ కర్నాటకలో కార్కళ (ఉడిపి జిల్లా), వేణూరు (ద.కన్నడ), గొమ్మటగిరి (మైసూర్ జిల్లా) బస్తిహళ్ళి (మండ్య జిల్లా) మరియు అనేక చోట్ల గొమ్మట విగ్రహాలు కలవు. ధర్మస్థళలోని గోమటేశ్వర విగ్రహశిల్పి కార్కళ రంజాళ గోపాల శణై.

అభ్యాసాలు

I. కింది ఖాళీని పూరించండి.

1. తిరుక్కురళ్‌ను రచించినవారు _____
2. సంగం యుగంలో ప్రసిద్ధ కవి _____
3. శాతవాహన వంశంలో ప్రముఖరాజు _____
4. కదంబర రాజధాని _____
5. కన్నడలోని అతి ప్రాచీన శాసనం _____
6. ఇమ్మడి పులికేశిని ఓడించిన ఉత్తర భారతదేశ స్రామ్రాట్ _____
7. ''దేవాలయాలు శిల్పాలు తొట్టిలు'' అని _____ స్థలాన్ని పిలుస్తారు
8. శ్రావణబెళగొళలోని గుమ్మట విగ్రహాన్ని నిర్మించినవారు _____.
9. గంగవంశంలో ప్రసిద్ధరాజు _____
10. చావుండరాయ రచించిన గ్రంథం _____

NOT TO BE @KSBS REPUBLISHED

II. క్రింది ప్రశ్నలకి జవాబులివ్వండి.

11. శిలప్పధిగారం పురాణ కథానాయకి ఎవరు?
12. సంగమ యుగానికి చెందిన రెండు మహావాక్యాలను పేర్కొనండి?
13. 'చైత్యం' అంటే ఏమి?
14. శాతవాహన కాలంనాటి చైత్యాలు ఎక్కడ గలవు?
15. కర్ణాటకలో శాతవాహనుల నిర్మాణాల అవశేషాలు ఎక్కడ కన్పిస్తాయి?
16. 'శ్రేణి' అంటే ఏమిటి?
17. కదంబుల వంశానికి చెందిన ప్రసిద్ధ రాజు ఎవరు?
18. చాళుక్యుల రాజధాని ఏది? అది ఏ జిల్లాలో ఉంది?
19. చాళుక్యుల కాలం నాటి మూడు వాస్తుశిల్పాల గల ప్రదేశాలను పేర్కొనండి?
20. కంచి పల్లవులలో ప్రసిద్ధిచెందిన రాజు ఎవరు? అతని బిరుదు ఏది?
21. గంగరాజుల రాజధాని ఏ జిల్లాలో కలదు?

III. సమూహములో చర్చించి సమాధానాలు చెప్పండి.

22. 'మనుషులంతా ఒక్కటే' అనే తిరువళ్ళువర్ సూక్తి మనకెందుకు ముఖ్యమైనది?
23. ''శాతవాహనుల కాలంలో అర్థికాభివృద్ధికి దోహదపడే అంశాలు''
24. పురాతన రాజ వంశాలు సాధారణంగా ఏ ఏ కారణాలవల్ల క్షీణించాయి.
25. పంప, పొన్న మరియు శ్రీవిజయ వీరిగురించి వ్యాఖ్యానంను రాయండి.
26. ఎల్లోరాలోని కైలాసనాథ దేవాలయం మరియు ఎలిఫెంటా గుహాలయాలు ఎందుకు ప్రసిద్ధి చెందినవి?
27. మూడవ గోవింద సైనిక విజయాలను వివరించండి.
28. అమోఘవర్ష నృపతుంగ ఒక గొప్ప చక్రవర్తి ఎందుకు అయ్యాడు?
29. ఆరవ విక్రమాదిత్యుడిని కళ్యాణ చాళుక్యవంశంలో అతి ముఖ్య (గొప్ప) చక్రవర్తి అని ఎందుకు పిలువబడతాడు.
30. 'విక్రమాంకదేవ చరిత'', ''మితాక్షర సంహిత'' మరియు 'మానసోల్లాస' ఈ గ్రంథాలను గురించి వ్యాఖ్యానం రాయండి.
31. ఏ ఆలయాన్ని 'దేవాలయాల చక్రవర్తి' అని పిలుస్తారు? ఎందుకు?
32. హొయ్సళుల దేవాలయాల రెండు ప్రముఖ లక్షణాలను తెలపండి.
33. భువనేశ్వరి అంటే ఏమిటి?

© KSEEB NOT TO BE REPUBLISHED

34. హొయ్సళుల కాలంలోని కొన్ని ప్రముఖ దేవాలయాలను పేర్కొనండి.
35. హొయసళుల గొప్ప కవులు మరియు వారి రచనాల పేర్లను తెల్పండి?
36. బృహదీశ్వర దేవాలయం ఎందుకు ప్రసిద్ధి చెందినది?
37. రాజరాజు చోళుని సాధనలను పేర్కొనండి?
38. చోళుల కాలంనాటి గ్రామపరిపాలన వ్యవస్థ యొక్క ప్రత్యేకతలు ఏమిటి?



కార్యాచరణాలు:

- చాళుక్య మరియు పల్లవుల శిల్పకళా చిత్రాలను నిర్మాణాల చిత్రాలను సేకరించండి.
- హర్షవర్ధనుడు మరియు ఇమ్మడి పులకేశి జీవిత చరిత్ర చదవండి (వనరు: భారతదేశ భారతి పుస్తకం).
- రాష్ట్రకూటులు మరియు చాళుక్యుల కాలం నాటి వాస్తుశిల్పాల భావచిత్రాలను వివరణలలో సేకరించండి.
- భూపటంలో రాష్ట్రకూటులు మరియు కళ్యాణ చాళుక్యుల రాజధాని మరియు వాస్తుశిల్ప కేంద్రాలను గుర్తించండి.
- గోమటేశ్వర విగ్రహం యొక్క అతి చిన్న ప్రతిరూపం మట్టితో తయారు చేయండి.
- సందర్భం (సమయం) కుదిరితే శ్రావణ బెళగోళకి వెళ్ళి అక్కడగల శిల్పకళాకృతుల వైభావాన్ని చూడండి.
- మీ చుట్టు ప్రక్కుల గల వీరగల్లులను పరిశీలించి సమాచారాన్ని సంగ్రహించండి.
- హొయ్సళుల మరియు చోళుల విగ్రహ శిల్పం మరియు వాస్తుశిల్పాల భావచిత్రాలను వివరణలతో సంగ్రహించండి.

© TBS NOT TO BE REPUBLISHED

✧✧✧✧

పౌరనీతి శాస్త్రం

అధ్యాయం-7	పౌరులు మరియు పౌరసత్వం

E2B2Q9

పాఠ పరిచయం:

ఈ అధ్యయంలో పౌరుడు మరియు పౌరసత్వం యొక్క భావనను గురించి వివరించడంతో పాటు పౌరసత్వాన్ని పొందే విధానం కోల్పోయే సందర్భాల గురించి సూచించడమైనది. ఉత్తమపౌరుని లక్షణాలను చెప్పబడింది.

సామర్థ్యాలు:

1. పౌరులు మరియు పౌరసత్వం యొక్క అర్థం తెలుసుకో గలరు.
2. పౌరసత్వాన్ని పొందే విధానం మరియు కోల్పోయే సన్నివేశాలను అర్థం చేసుకోవడం.
3. మంచి పౌరుని యొక్క లక్షణాలను తెలుసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠ ప్రవేశం:



'ఎ' మైసూర్ రాజభవనం 'బి'

పై చిత్రాన్ని గమనించండి

1) మైసూర్ రాజభవనం చూడటానికి పర్యాటకులు ఎక్కడి నుండి వస్తారు?

2) భాగం 'ఎ'లో గల వారందరూ భారతీయులేనా?

3) విదేశీయులను మీరు ఎలా గుర్తిస్తారు?

సరిత ప్రశ్నలు

దసరా సెలవులలో బేలూరు, హళేబీడు, మైసూరు చూడటానికి సరిత తన తల్లితో కలిసి వెళ్లింది. ప్రతిదాని గురించి ఎక్కువ విషయాలను తెలుసుకోవాలనే కుతూహలంతో ప్రశ్నలను అడుగుతూ వుండేది. మైసూరు ప్యాలేస్ సందర్శించినప్పుడు ఆమె దృష్టి మళ్లింది. దీనిని గమనించిన ఆమె తండ్రి ఇలా అడిగాడు.

తండ్రి : చిన్నా, ఎవరిని వెతుకుతున్నావు?

సరిత : అక్కడ చూడు, ముఖకవళికలు, శరీర ఆకృతులు, దుస్తులు, భాష అన్ని భిన్నంగా కనిపిస్తున్నాయి. నాన్న వారెవరు?

తండ్రి : అవును వారు మరొక దేశంలోని నివాసితులు, విదేశీయులు. భారతదేశంను చూసి పొవడానికి వచ్చారు. వారు విదేశీపౌరులు.

సరిత : పౌరులు అంటే ఎవరు?

తల్లి : మన దేశం భారతదేశం మనం భారతీయులం. మన తాత, ముత్తాత కూడా ఇక్కడే పుట్టారు. మనమందరం శాశ్వత నివాసులం. పౌరులు ఒకదేశం యొక్క శాశ్వత నివాసీలు. అక్కడే జన్మించి జీవించేవారు. వారికి తమ దేశం గురించి విధేయత, గౌరవం వుంటుంది.

సరితా : మనకూ విదేశీయులకు గల వ్యత్యాసమేమి?

తండ్రి : ఈ దేశ పౌరులైన మనకు కొన్ని హక్కులున్నాయి. విదేశీయలకు అలాంటి హక్కులు లేవు.

సరిత : పౌరసత్వం అంటే ఏమిటి?

తండ్రి : మనమందరం మన కుటుంబ సభ్యులం లాగా మనం కూడా ఈ దేశంలో సభ్యులమే ఒక దేశ సభ్యత్వాన్ని 'పౌరసత్వం' అంటారు.

సరిత : ఒక దేశ పౌరసత్వం పొందే విధానాలు ఏమిటి?

@KTBS NOT TO BE REPUBLISHED

తండ్రి : ఒక దేశ పౌరసత్వం పొందడానికి సాధారణంగా రెండు మార్గాలు ఉన్నాయి.

1. సహజ పౌరసత్వం 2 సహజీకరణ పౌరసత్వం

సరిత : పౌరసత్వం పొందే విధానాలు ఏవి? శిశువు. ప్రజలు ఒక దేశ పౌరసత్వాన్ని ఈ కింది విధానాల ద్వారా పొందవచ్చును

1. **జననం ద్వారా:** ఏ వ్యక్తి అయిన తను జన్మించిన దేశంలో అదేశ పౌరసత్వాన్ని పొందుతాడు. అలా జన్మించిన వారికి తల్లిదండ్రులతో సంబందం లేకుండా పౌరసత్వం లభిస్తుంది.

   ఒక దేశంలో పౌరసత్వం పొందడానికి జననం ముఖ్య పాత్ర పాశిస్తుంది. ఉదాహరణకు జనవరి 26, 1950 లేక అనంతరం భారతదేశంలో జన్మించినవారు భారత పౌరులు అవుతారు.

2. **వంశపార్యంపర ద్వారా:** ఈ విధానం ద్వారా ఒక వ్యక్తి తల్లిదండ్రులు ఏదేశానికి చెందిన వారు అనే అధారంపై పౌరసత్వం వస్తుంది. ఉదాహరణకు, జనవరి 26,1950 అనంతరం భారతదేశం అవతల భారత కుటుంబంలో జనించిన వారికి భారత పౌరసత్వం లభిస్తుంది. ఈ రెండు విధానాలను సహజ పౌరసత్వం అంటారు.

3. **నమోదు చేసుకోవడం ద్వారా:** ఏదేశ పౌరసత్వాన్ని అయిన సరియైన విధానంలో సంబంధించిన కార్యలయంలో అర్జీ ఇచ్చి అదేశ పౌరసత్వాన్ని నమోదు చేసుకోవచ్చున ు. ఈ అర్జీ ఇవ్వడానికి ప్రతిదేశం కోన్ని నియమాలను విధించింది. ఉదాహరణకు భారతదేశంలో కనిష్ఠంగా 5 సంవత్సరాలు నివశించివుంటే వారు ఈ విధానంలో వారు అర్హులు అవుతారు. ఈ విధానాన్ని సహజీకరణ పౌరసత్వం అంటారు.

సరిత : ఏ సందర్భంలలో ఒక వ్యక్తి తన దేశ పౌరసత్వాన్ని కోల్పోతాడు?

తండ్రి : ఒక వ్యక్తి తన దేశ పౌరసత్వాన్ని కోల్పోయే కొన్ని సందర్భాలు ఉన్నాయి. ఉదా ఒక వ్యక్తి మరొక దేశం యొక్క పౌరసత్వాన్ని పొందినట్లయితే అతను తన సొంత దేశపు పౌరసత్వాన్ని కోల్పోతాడు. రెండు దేశాల పౌరసత్వం ఒకే సారి పొందడం సాధ్యంకాదు.

తల్లి : పౌరసత్వాన్ని కోల్పోయే చాలా విధానాలు ఉన్నాయి. ఒక దేశ పౌర సత్వాన్ని ఈ కింది విధానాల ద్వారా కోల్పోతారు.

1. **త్యజించుట:** ఏ భారతీయుడైనా మరోకదేశం పౌరసత్వాన్ని పోందివుంటే స్వ ఇష్టంగా నమోదు చేసుకొని భారత పౌరసత్వాన్ని త్యాగం చేయువచ్చును.

NOT TO BE REPUBLISHED © SCERT


2. **రద్దుచేయడం:** భారత పౌరుడు వీదేశీ పౌరసత్వాన్ని కల్గివుంటే అతని పౌరసత్వాన్ని న్యాయ బద్దంగా రద్దుచేయవచ్చును.

3. **నిరాకరణ:** ఎవరైనా ఒక వ్యక్తి మోసంతో భారత పౌరసత్వాన్ని పొందిన లేక సంఘవిద్రోహ కార్యకలాపాలలో పాల్గొన్నా అలాంటి వారి పౌరసత్వాన్ని బలవంతంగా భారత ప్రభుత్వం నిరాకరిస్తుంది.

సరిత : నాన్న నేను భారతదేశాన్ని ప్రేమిస్తున్నాను. భారతీయ పౌరుడిగానే వుంటాను.

తండ్రి : మంచి నిర్ణయం సరితా, సరే రండి, రాజభవనంలోకి వెళ్దాం.

మంచి పౌరుని లక్షణాలు



ప్రతి పౌరుడికి తన దేశంలో ఓటు వేయడం, ఎన్నికలలో నిలబడటం, ప్రభుత్వంలో పని చేయడం, భద్రత దళాలలో చేరడం వంటి హక్కులున్నాయి. దానితోపాటు అతడు నిర్వహించాల్సిన విధులే కాకుండా పౌర లక్షణాల అవుతాయి.

పౌరుని లక్షణాలు:

1. జాతీయ జెండా మరియు జాతీయ గీతాన్ని గౌరవించడం.
2. ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించడం.
3. చట్టాలను గౌరవించడం.
4. దేశానికి విపత్తులు ఏర్పడినపుడు రక్షణా దళంలో పాల్గొనడం
5. పన్నులను సరైన కాలంలో చెల్లించడం.
6. పరిసర పరిరక్షణకు ఆసక్తిని చూపడం.
7. లంచం తీసుకోకుండ వుండటం మరియు ఇవ్వక పోవడం.
8. వృద్ధులకు సహాయం చేయడం.

© NOT TO BE REPUBLISHED

9. ప్రభుత్వ చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు దూరంగా వుండటం.
10. సంక్షేమ పథకాలు మరియు కుటుంబ పథకాలకు మద్దతు పలకడం.

ఇవి కొన్ని విధులే కాకుండా ఉత్తమ పౌరుని లక్షణాలు కూడా అయినవి.

11. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను 6–14 వయస్సుగల వారిని తప్పని సరిగా పాఠశాలకి పంపించడం.

మీకిది తెలిసివుండాలి

- మనదేశంలో ఏక పౌరసత్వం వుంది. కర్నాటకలో పౌరసత్వం మరియు కేరళ పౌరసత్వం అని మరొకటి లేదు.
- పౌరనీతి అనేది పౌరుల హక్కు, విధులు మరియు ప్రభుత్వ జీవన విధానంలో పౌరులు చేయాల్సిన (నిర్వర్తించాల్సిన) పాత్రను వివరిస్తుంది. పౌరనీతి జ్ఞానం అందరికి అవసరం.

అభ్యాసాలు

I. కింది ఖాళీని పూరించండి.

1. పౌరసత్వాన్ని పొందే 2 సామాన్య విధానాలు అనగా _____ మరియు _____
2. స్వయంగా పౌరసత్వాన్ని వదులుకోవడాన్ని _____ అంటారు.
3. భారతదేశంలో _____ పౌరసత్వ వ్యవస్థ కలదు.

II. క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

4. పౌరులు అనగా ఎవరు?
5. మీరు భారతీయ పౌరులా? ఎలా?
6. పౌరసత్వం పొందే విధానాలను తెలపండి?
7. మంచి పౌరుడికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటి?
8. వృద్ధులకు పెద్దవారికి మీరు ఏ విధంగా సహాయ పడతారు?

✧✧✧✧

@KTES NOT TO BE REPUBLISHED

అధ్యాయం-8	మన రాజ్యాంగం

H1G9W8

పాఠం పరిచయం:

ఈ పాఠంలోరాజ్యాంగం యొక్క అర్థం, ప్రాముఖ్యత, నిర్మాణం మరియు ముఖ్య లక్షణాలను తెలియచేయడమైనది.

సామర్థ్యాలు:

1. రాజ్యాంగం యొక్క అర్థం మరియు ప్రాముఖ్యతను తెలుసుకోవడం.
2. రాజ్యాంగం యొక్క ప్రస్తావన యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.
3. భారత రాజ్యాంగం యొక్క ముఖ్యలక్షణాలను తెలుసుకోవడం మరియు ప్రశంసించడం.
4. రాజ్యాంగం రచనా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల వివరాలను తెలుసుకోవడం
5. 'గణతంత్ర' పరికల్పనను తెలుసుకోవడం.
6. సర్వధర్మసమానత్వం ఆశయం గురించి రోజు వారీ జీవితంలో అలవర్చుకోవడం.
7. రాజ్యాంగాన్ని గౌరవించే ధోరణిని అభివృద్ధి చేయడం. రాజ్యాంగం అశయాలను పాటించడం.

© KTBS NOT TO BE REPUBLISHED

ప్రభుత్వం అంటే ఏమిటి? పౌరుల శ్రేయస్సుకోసం దేశంలో క్రమశిక్షణ శాంతి, క్రమబద్ధమైన పాలన, భద్రత, ఆర్థిక అభివృద్ధి మరియు సామాజిక న్యాయాన్ని కోసం మొదలైనవాటిని స్థాపించే మరియు నిర్వహించే వ్యవస్థ కావాలి. ఇలాంటి వ్యవస్థను ప్రభుత్వం అంటారు.

రాజ్యాంగం యొక్క అర్థం మరియు ప్రాముఖ్యత

ఒక దేశం అనుసరించే ప్రాథమిక చట్టం రాజ్యాంగం. ఇది ప్రభుత్వం భాగాలు, వాటి అధికారుల మరియు విధులను వివరిస్తుంది. రాజ్యాంగంలో పౌరుల హక్కులు మరియు విధుల గురించి కూడా ప్రస్తావించింది. రాజ్యాంగం ప్రభుత్వానికి మార్గ సూచిక వంటిది.

రాజ్యాంగం యొక్క గొప్పతనం: రాజ్యాంగం దేశం యొక్క ప్రాథమిక చట్టం అయినందున అది మహోన్నతమైనది. రాజ్యాంగం చట్టానికి అందరూ కట్టు బడి ఉన్నారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి పార్లమెంటు సభ్యులు, న్యాయమూర్తులు, అధికారులు అందరు రాజ్యాంగ పాలనలో భాగం.

1. రాజ్యాంగం ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తుంది.
2. ఇది ప్రభుత్వ విధానాలు మరియు కార్య విధానాలను నియంత్రిస్తుంది.
3. చట్టంముందూ అందరూ సమానమే అనే సూత్రాన్ని ఇది తెలియ చేస్తుంది వ ఎరియు ప్రజల హక్కులను రక్షిస్తుంది.

కార్యాచరణం: డా. అంబేడ్కర్ ఎవరు? ఆయనను మనం ఇప్పటికీ కృతజ్ఞతతో ఎందుకు గుర్తించుకొంటాం? గుంపులలో చర్చించండి.

భారత రాజ్యాంగ నిర్మాణం

భారత రాజ్యాంగంను రాజ్యాంగ సమావేశం అనే ప్రత్యేక సభ ద్వారా సిద్ధ పరచడమైనది. మొదటి సభలో డా. రాజేంద్ర ప్రసాద్‌ను అధ్యక్షుడిగా ఎన్నుకొన్నారు.

రాజ్యాంగ సభలో 299 మంది సభ్యులు ఉండేవారు. 1946లో దాని మొదటి సభ జరిగింది.

రాజ్యాంగ సభ తన పనిని వేగవంతం చేసే లక్షంతో కొన్ని కమిటీలను రూపొందించింది. రాజ్యాంగ ముసాయిదా కాఫీని తయారు చేసేందుకు 'రాజ్యాంగ ముసాయిదా కమిటీ'ని కూడా నియమించింది. కమిటీకి అధ్యక్షత వహించినవారు డా. బి.ఆర్. అంబేడ్కర్.



భారత రాజ్యాంగ రచన సభలో పాల్గొన్న మాహిళా సభ్యులు

NOT TO BE REPUBLISHED @SCERT

- సభ్యులు ముసాయిదా రాజ్యాంగాన్ని సమీక్షించి 2473 సవరణలు సూచించబడ్డాయి రాజ్యాంగ సభలో రాజ్యాంగముస్వాయిదాను మరియు సవరణలు వివరంగా చర్చించ బడ్డాయి. ఈ విధంగా రాజ్యాంగ రూప కల్పనకు 2 సంవత్సాల 11 నెలల 18 రోజులు పట్టినాయి.
- డా. అంబేడ్కర్ 15-08-1947 నుండి 6-10-1951 వరకు న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.

1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చినది. భారతదేశాన్ని **గణతంత్రరాజ్యంగా** ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఈ రోజున మనం గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పండుగగా జరుపుతుంటారు.



గణతంత్ర దినోత్సవం కవాతు న్యూఢిల్లీ

రాజ్యాంగ ప్రకారం 1951-52లో మొదటి సాధరణ ఎన్నికలు జరిగాయి. రాజ్యసభ మరియు లోక సభతో కూడిన మొదట ఎన్నికైన పార్లమెంటు 1952లో ఉనికిలోకి వచ్చింది.

భారత రాజ్యాంగం 395 అధికరణలు మరియు 22 బాగాలు మరియు 8 పరిశిష్ఠాల కలిగి ఉంది. సెప్టంబర్ 2023 వరకు రాజ్యాంగంలో 106 సార్లు సవరణలు జరిగాలు. ప్రస్తుతమన రాజ్యాంగంలో 471 విధానాలు 25 బాగాలు మరియు 12 పరిశిష్ఠలు కలవు.

NOT TO BE REPUBLISHED



భారత రాజ్యాంగం

పీఠిక

భారతదేశ ప్రజలైన మనం భారత దేశాన్ని ఒకే **సార్వభౌమ సమాజ వాది సర్వ ధర్మ సమభావవు ప్రజాసత్తాత్మక గణతంత్ర రాజ్యంగా**
నిర్మించడానికి మరియు దాని సమస్త పౌరులకు:

సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ **న్యాయం:**
విచార, అభివ్యక్తి విశ్వాసం, మత శ్రద్ధ
మరియు ఉపాసనా **స్వాతంత్ర్యం:**

స్థానమానం మరియు అవకాశాల **సమానత్వం** లభించునట్లు
చేయడానికి మరియు వ్యక్తీ గౌరవాలను,
(దేశ ఐక్యతను మరియు అఖండత్వాన్ని)
సునిశ్చితంచేసి, వారితో **సౌభ్రాతృత్వ** భావాలను
వృద్ధి చేయడానికి శ్రద్ధా పూర్వక సంకల్పం చేసినవారిగా.


మన రాజ్యాంగ సభలో 1949వ సంవత్సరం నవంబర్ నెల ఇరవై
ఆరవ తేదీన దీనమూలంగా **ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి,**
అధినియమాలు చేసి సమర్పించుకున్నాం.

© KTBS NOT TO BE REPUBLISHED

రాజ్యాంగం యొక్క ప్రధాన లక్షణాలు

1. **లిఖిత రాజ్యాంగం:** భారత రాజ్యాంగం లిఖిత రూపంలో ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైన రాజ్యాంగం. ఇది ప్రభుత్వ శాఖలైన, శాసనసభ, కార్యనిర్వాహక మరియు న్యాయ వ్యవస్థ యొక్క నిర్మాణం, అధికార మరియు విధిని వివరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఒకటే కాబట్టి రాజ్యాంగ పరిమాణం చాల పెద్దది.

2. **గణతంత్ర రాజ్యం:** భారతదేశం ఒక గణతంత్ర రాజ్యం అని రాజ్యాంగం చెప్పబడినదిభారతదేశంరాచరికపాలనకు బదులుగాఇదిపౌరులచేఎన్నుకోబడిన ప్రతినిధులచే నిర్వహించబడుతుంది. భారతదేశం అటువంటి రాజకీయ వ్యవస్థ కలిగిన 'ప్రజాస్వామ్య గణతంత్రం' అయినది.



డా. రాజేంద్రప్రసాద్
రాజ్యాంగ సభ ప్రథమ అధ్యక్షుడు రిపబ్లిక్ ఆఫ్ ఇండియా యొక్క మొదటి అధ్యక్షుడు



డా. బి.ఆర్. అంబేడ్కర్
రాజ్యాంగ ముసాయిదా సమితి, అధ్యక్షుడు



జవహరలాల్ నెహ్రూ
భారతదేశపు మొదటి ప్రధానమంత్రి

3. **ప్రాథమిక హక్కులు మరియు విధులు:** రాజ్యాంగం పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులను ఇచ్చింది. వాటిని ఉల్లంఘించేందుకు ఏ శాసనానికి గానీ, నియమాలకు గానీ, ఉపక్రమం చేసే అధికారం ఏ రాజ్యానికి లేదు. హక్కులు ఉల్లంఘిస్తే వాటిని రక్షించే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంది. పౌరులు తమకు నచ్చిన విధంగా తమ హక్కులను వినియోగించి సామాజిక అశాంతికి కారణం లేదా న్యాయవ్యవ స్థకు అంతరాయం కలిగించ కూడాదు. రాజ్యాంగలో పౌరులు నిర్వహించాల్సిన పదకొండు విధులను తెలియచేయడమైనది.

4. **సర్వధర్మ సమభావం (లౌకికవాదం):** రాజ్యాంగం 'సెక్యులరిజం' సూత్రాన్ని పాటిస్తుంది. ప్రభుత్వం పక్షపాతంలేకుండా అన్ని మతాలను సమానంగా చూడాలి. అంటే ప్రభుత్వం ఏ మతాన్ని దేశ మతంగా గుర్తించ కూడాదు. ఇది ప్రతిమనిషికి అతని ఆరాధన మరియు విశ్వాస స్వేచ్ఛను ఇచ్చింది. సామాజిక హితదృష్టితో మత స్వేచ్ఛను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి ఉంది. సార్వభౌమాధికారం అంటే నాస్తికత్వం లేదా దేవుడు మరియు మత సిద్ధాంతాల వ్యతిరేఖం కాదు.

© TRS NOT TO BE REPUBLISHED

5. **స్వతంత్ర న్యాయ వ్యవస్థ:** మన న్యాయ వ్యవస్థ స్వతంత్రమైనది మరియు సంపూర్ణ అధికారాన్ని కలిగివుంది. న్యాయ వ్యవస్థలో ప్రభుత్వం లేదా పార్లమెంటు జోక్యం చేసుకో లేవు. చట్టం ముందు అందరు సమానమేనని, అందరికి న్యాయం జరిగె అవకాశం ఉందన్న సూత్రాన్ని న్యాయవ్యవస్థ పాటిస్తుంది. సుప్రీంకోర్టు నిర్ణయానికి అందరూ కట్టు బడి ఉండాలి,అదే అంతిమ నిర్ణయం.

6. **వయోజన ఓటింగ్ విధానం:** ''వయోజన (18 సంవత్సరాలు పైబడినవారు) ఓటింగ్ విధానం'' అనే పదం వయోజన పౌరులు ఓటువేసి ప్రతినిధులను ఎన్నుకొనే ప్రక్రియను వయోజన ఓటింగ్ విధానం అంటారు. పౌరులందరూ వివక్షలేకుండా ఓటువేస్తారు.

7. **అస్పృశ్యత నిర్మూలన:** జన్మ ఆధారితమైన అస్పృశ్యత సమాజంలో ఒక దురాలోచన పద్ధతి. దీనిని నివారించేందుకు శతాబ్దాల నుండి అనేక మంది మహానీయులు ప్రయత్నిస్తూ వున్నారు. అయితే అది ఇంకా నిర్మూలన కాలేదు. భారత రాజ్యాంగం ఆదర్శ సమాజాన్ని స్థాపించటమే లక్ష్యంగా పెట్టుకొంది.

ఇది అందరికి సామాజిక మరియు ఆర్థిక భద్రతను అందించడం లక్ష్యంగా పెట్టుకొనే రాజ్యాన్ని సామాన్యంగా ఆదర్శ సమాజం అంటారు.

8. **ఎన్నికల వ్యవస్థ:** భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ గడిచిన ఆరు దశాబ్దాల నుంచి ఎన్నికలు సామాన్యంగా కాలానుగుణంగా జరుగుతూ వున్నాయి. ఈ కాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దేశంలో అంతర్భాగంగా పాతుకు పోయింది. దీని నిర్వహిణలో కొన్ని లోపాలు వున్నప్పటికి ఈ వ్యవస్థ సంతృప్తికరంగా వున్నది.

NOT TO BE REPUBLISHED © SCERT

కొత్తపదాలు

రాజ్యాంగ ముసాయిదా కమిటి : 'రాజ్యాంగ సభ'లో సమర్పించ బడిన రాజ్యాంగ ముసాయిదా ప్రతి.

ఆర్టికల్ : రాజ్యాంగంలో ఒక భాగం

పౌరసత్వం : ప్రజలపాలన, ప్రజాస్వామ్యం

అభ్యాసాలు

I. కింది ఖాళీని పూరించండి.

1. రాజ్యాంగ రచనా సమితి అధ్యక్షుడు _____
2. మన రాజ్యాంగం _____ నుంచి అమలులోకి వచ్చింది.
3. పార్లమెంట్‌లో రెండు సభలు _____ మరియు _____

II. సమూహాలలో చర్చించి సమాధానాలు చెప్పండి.

1. రాజ్యాంగం అంటే ఏమిటి? దినినుంచి మనకి కలిగే అనుకూలాలేవి?
2. రాజ్యాంగ సభ అధ్యక్షుడు ఎవరు?
3. రాజ్యాంగంలో డా. బి.ఆర్. అంబేడ్కర్ పోషించిన పాత్ర ఏమిటి?
4. భారత దేశాన్ని ఏ రోజు నుండి గణతంత్ర రాజ్యాంగా ప్రకటించబడింది?
5. వయోజన ఓటింగ్ విధానం అంటే ఏమిటి?
6. గణతంత్ర రాజ్యం అనగానేమి?
7. సర్వధర్మ సమభావనం అంటే ఏమిటి?

III. చర్చించండి.

1. ప్రస్తావనలో పేర్కొన్న సూత్రాలు మరియు ఆదర్శాలను చర్చించండి.



కార్యాచరణలు:

- మన రాజ్యాంగం మనకందరికి హక్కులను మరియు కర్తవ్యాలను ఇచ్చినది. హక్కులు మరియు విధులలో ముఖ్యమైనవి ఏవి? గుంపులలో చర్చించి మీ అభిప్రాయాలను పాయింట్లు (బిందువుల) రూపంలో ఉల్లేఖించండి.
- మన రాజ్యాంగం సభ సభ్యుల చిత్రాలను సేకరించండి.

✧✧✧✧

@KTBS NOT TO BE REPUBLISHED

అధ్యాయం-9	ప్రభుత్వ రకాలు

S2H5F8

ఈ అధ్యయనం తరువాత ఈ కింది అంశాలను తెలుసుకొంటారు:

సామర్థ్యాలు:

1. ప్రభుత్వం అర్థాన్ని తెలుసుకొంటారు.
2. ప్రజా ప్రభుత్వం గురించి తెలుసుకొంటారు.
3. సర్వాధికార ప్రభుత్వంను అర్థం చేసుకొంటారు.
4. మూడు ప్రభుత్వాల మధ్య తేడాలను గుర్తిస్తారు.

© KSBS NOT TO BE REPUBLISHED

ప్రభుత్వం అంటే ఏమిటి? ఒక రాష్ట్రం ప్రజలు సుఖ శాంతి మరియు ప్రశాంతమైన జీవనం గడపడానికి ఒక వ్యవస్థ అవసరం. అలాంటి వ్యవస్థను నియమానుసారంగా ముందుకు తీసుకెళ్ళే అధికారం గల వ్యవస్థను ప్రభుత్వం అని అంటారు. ఈ వ్యవస్థ ప్రజలకి అనుకూలమయే న్యాయనిర్ణయాలను రూపొందించి శాంతి భద్రతలను కాపాడె బాధ్యతను కల్గివుంటుంది.

ప్రభుత్వ రకాలు

1. ప్రజా ప్రభుత్వం
2. సర్వధికార ప్రభుత్వం
3. సమతావాధి ప్రభుత్వం

1. ప్రజాప్రభుత్వం: ప్రజా ప్రభుత్వంలో ప్రజలనుంచి ఎన్నుకొన్న ప్రతినిధులువుంటారు. దినినే ప్రజాప్రభుత్వం అంటారు. ప్రజలు ఎన్నుకోవడం ద్వారా. ప్రజలే సర్వాధికారాన్ని కలిగివుంటారు. నిజమైన ప్రజాప్రభుత్వం అనగా ప్రజలకి కావలసిన వ్యక్తి స్వాతంత్ర్యం కల్పించడం. స్వతంత్ర్యంగా సంఘాలను స్థాపించడం మెదలైన వ్యవస్థలను కల్పించడం. అబ్రహాం లింకన్ ప్రకారం ''ప్రజాప్రభుత్వం అనగా ప్రజలచేత. ప్రజలకోసం పనిచేసేది ప్రభుత్వం'' అని చెప్పారు.

ప్రజాప్రభుత్వంవున్న దేశాలు అనగా: భారతదేశం, అమెరికా మరియు ఇంగ్లాండ్‌తో సహా ప్రపంచంలో అనేక దేశాలు ప్రజాప్రభుత్వ పద్ధతిని అనుసరిస్తున్నాయి.



ఎన్నికలు జరిగే విధానం

2. **సర్వధికార ప్రభుత్వం:** ఈ వ్యవస్థలో దేశ సంపూర్ణ అధికారం ఒక వ్యక్తి లేదా ఒక చిన్న గుంపులో కేంద్రీకృత మై ఉంటుంది. ఒక వ్యక్తి లేక గుంపులోని వ్యక్తుల నిర్ణయాలే ఈ సర్వధికార ప్రభుత్వంలోవుంటాయి. ప్రజా ప్రభుత్వం స్వాతం త్రాన్ని అంధిస్తే సర్వధికార ప్రభుత్వం దినిని వ్యతిరేకిస్తుంది. సర్వాధికారం లో తమకు ఇష్టమైన విదానంలో ప్రభుత్వాన్ని నడపవచ్చును. ఈ ప్రభుత్వంలో న్యాయం ధర్మం, అర్థిక సామాజిక నియమాలు అన్ని సర్వధికారి నిర్ణయంతో నిర్ధారమవుతాయి. ఈ నిర్ణయాలను వ్యతిరేకించడం లేదా ప్రశ్నించే అధికారం ప్రజలకివుండదు.

© BSS NOT TO BE REPUBLISHED



సర్వాధికార ప్రభుత్వానికి హిట్లర్ పాలన ఉదాహరణ

3. సమాతావాది ప్రభుత్వం: సమాజంలో ఉత్పత్తి మూలాలైన భూమి, కార్తికులశ్రమ, పెట్టుబడులు సమాజానికి చేరిన సిద్ధాంతం మరియు ప్రతి వ్యక్తి తన శక్తికి అనుక్రమంగా పనిచేసి సంపాదించే తన అవసరాలను తీర్చుకోనే ప్రతిపాదనను చేసే ప్రభుత్వ వ్యవస్థను సమాతావాది ప్రభుత్వం అని అంటారు. ఇక్కడ ప్రవేట్ అస్తులకి తావువుండదు. సమానతత్వం అధారంపై నిలబంన సమాతావాధి ప్రభుత్వం మరియు సమాజంలో పేదలు శ్రీమంతులు అనే అసమానతలు లేని ప్రభుత్వం ఇది ప్రవేట్ అస్తులు క్రమంగా శ్రీమంతులు మరియు పేదవారు అనె అసమానతను అధికం చేస్తుంది. అంతిమంగా అధిక సంఖ్యలైన కార్మికులకి జయం లభిస్తుంది. అపుడు ఏవిధమైన తేడాలు లేని సమానం కల్గిన సమాజం నిర్మితమవుతుంది ఇక్కడ అందరు అందరికొసం కష్టపడే సంస్కృతి అందరిలో కలిగి అందరూ సుఖంగా జీవించే వ్యవస్థ నిర్మాణం అవుతుంది. ఈ వ్యవస్థ ప్రతిపాదకుడు జర్మని దేశ తత్వజ్ఞాని అయిన కార్ల్‌మార్క్స్.

NOT TO BE REPUBLISHED © KTRS

అభ్యాసం

I. ఈ కింది ఖాళీలను పూరించండి.

1. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు నడిపే ప్రభుత్వాన్ని _____ ప్రభుత్వం అంటారు.
2. మనం అందరం సమానం అనే భావన _____
3. ఒక వ్యక్తి లేక గుంపులో అభిప్రాయం _____ ప్రభుత్వ వ్యవస్థ.
4. సమాతావాది ప్రభుత్వ వ్యవస్థ ప్రతిపాదకుడు _____

II. ఈ కింది ప్రశ్నలకి జవాబులు వ్రాయండి.

5. ప్రభుత్వం అనగానేమి?
6. సర్వధికార ప్రభుత్వం అనగానేమి?
7. సమాతావాధి ప్రభుత్వం అనగానేమి?

III. గుంపులో చర్చించి ఉత్తరాలు వ్రాయండి.

8. భారతదేశం అతిపెద్ద ప్రజాప్రభుత్వ దేశం ప్రజా ప్రభుత్వంలో మూలభూత అంశాలను ఏవిధంగా అన్వయించుకొన్నారు అని ఉపాధ్యాయుల సహాయంతో చర్చించండి.
9. పౌరుడైన నీవు భవిష్యత్‌లో ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటే ఏవిధంగా పరిపాలిస్తావు. అనే విషయాన్ని మీ తరగతిలో పంచుకో.
10. మీ కిష్టమైన ప్రభుత్వ రకం ఏది? దేశ అభివృద్ధికి ఇది ఏవిధంగా పూరకంగా వుంటుందో గూర్చి వ్రాయండి.
11. సర్వధికార ప్రభుత్వం గురించి అధిక సమాచారాన్ని సంగ్రహించండి.



కార్యాచరణలు:

- ప్రజాప్రభుత్వం సర్వధికారి ప్రభుత్వం మరియు సమాతావాద ప్రభుత్వాల మధ్యగల తేడాలను పట్టిచేయండి.
- ప్రజాప్రభుత్వంలో ప్రజలే రాజులు ఈ వాక్యాన్ని మీరు సమర్థిస్తారా? తరగతిలో చర్చించండి.

✧✧✧✧

NOT TO BE REPUBLISHED © KSEEB

భూగోళశాస్త్రం

అధ్యాయం-10	గ్లోబ్ మరియు మ్యాప్స్

U7M6Q5

పాఠం పరిచయం:

భౌగోళికశాస్త్రాన్ని సరిగ్గా ఆర్థం చేసుకోవడానికి గోళం నమూనా (గ్లోబు) మరియు మ్యాప్‌లు ఉత్తమ అభ్యాస సాధనలు. భూమి మాదరి యొక్క అర్థం చేసుకోవడం మరియు ఉపయోగాలను తెలుసుకోవడం, భూపటాల అర్థం, రకాలు మరియు వాటి ఉపయోగాలు భూపటల రూపొందించడానికి మరియు చదవడానికి అవ సరమైన కీలక చిహ్నాలను ఈ పాఠంలో పరిచయం చేయడమైనవది.

సామర్థ్యాలు:

1. గ్లోబ్‌ను, దాని ప్రాముఖ్యత మరియు ఉపయోగాలను అర్థం చేసుకోవడం.
2. భూపటాల రకాలు మరియు వాటిని రూపొందించడానికి అవసరమైన భాగాల వాస్తవాలను తెలుసుకోవడం
3. మ్యాప్‌లో కలిగి ఉండే సంకేతాలు మరియు చిహ్నాలు మరియు వాటి ఉపయోగాలను అర్థం చేసుకోవడం.
4. భూపటాలలో భౌగోలిక చిహ్నాలుని అర్థం చేసుకోవడం వాటిని సేకరించడం.
5. భూపటాల చదివే నైపుణ్యాన్ని గ్రహించడం.

NOT TO BE REPUBLISHED © KTRS

1. నమూనా గోళం (గ్లోబ్)

అర్థం: సైన్స్ తరగతిలో మీరు ఆకారం మరియు పరిణామాలను గురించి అధ్యయనం చేసారు. భూమి జియోడ్ (Geoid) ఆకారంలో ఉంటుంది మరియు నమూనా గోళాల ద్వారా సూచిం ప బడుతుంది. కృత్రిమ ఉపగ్రహాలనుండి తీసిన ఛాయాచిత్రం భూమి యొక్క నిజమైన చిత్రం మరియు ఆకృతులను చూపుతుంది. కాని మనం దానిలో కొంత భాగాన్ని మాత్రమే చూడగలం. భూమి నమూనా గోళాన్ని త్రిప్పి చూడటం ద్వారా భూమి యొక్క పూర్తివీక్షణను పొందవచ్చు.



నమూనా గోళం (గ్లోబ్)

మాదరి గోళ లక్షణాలు

'గ్లోబ్' ఇది భూమి యొక్క మాదిరి, ఇది భూమి యొక్క నిజమైన ఆకారాన్ని చూపుతుంది మరియు పటంలో మాదరిగా సమతలంగా వుండదు. అలాగే అనేక లక్షణాలను సంబంధించిన సమాచారాన్ని ఇస్తుంది. ఇది సులభమైన అభ్యాస సాధనం. మీరు ఈ నమూనాను టేబుల్‌పై ఉంచి త్రిప్పవచ్చు మరియు భూమి యొక్క విభన్న భౌగోళిక పరికల్పనలను తెలుసుకోవచ్చు.

ఉపయోగాలు

అ. గ్లోబ్ భూమి ఆకారాన్ని తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

ఆ. భూమిపై ఉన్న ఖండాలు, సముద్రాలు మరియు మహాసముద్రాల స్థానం, పరిమాణాన్ని తెసుసుకోవడానికి ఉపయోగ పడుతుంది.

ఇ. అక్షాంశం మరియు రేఖాంశాల ద్వారా రాజకీయ సరిహద్దుల యొక్క ఖచ్చితమైన స్థానాన్ని తెలుసుకోవటానికి కూడా ఉపయోగ పడుతుంది.



భూమి చిత్రం (శాటిలైట్ ఆధారంగా)

ఈ. ఉత్తమ నమూనాగోళం భూ అక్షం వాలులు, భూమి యొక్క చలనాలు, వాటి రోజు వారీ మరియు వార్షిక చలనాలు వాటి పరిణామాలను అర్థం చేసుకోవడానికి సహాయం చేస్తుంది. ఉదా: పగలు, రాత్రి, ఋతువులు.

ఉ. గ్లోబు సహాయంతో భూమిపై గల వివిధ భౌగోళిక, సామాన్య సమాచారాన్ని తెలుసుకోవచ్చు.

అవి ఏవనగా పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, ఎడారులు, దీవులు, నదులు, గడ్డిభూములు మరియు అరణ్యాలు మొదలైనవి.

© SIERT NOT TO BE REPUBLISHED

2. పటాలు (నక్షలు)

గ్లోబ్స్ మనకు భూమి గూర్చి సమాచారాన్ని అందిస్తుయి. కాని స్థానం, దేశం, రాష్ట్రం మరియు ఇతర భౌగోళిక లక్షణాలు వివరణాత్మక సమాచారం పొందడానికి నక్షలు (మ్యాప్‌లు) అవసరం.


భూమి యొక్క పూర్తి లేదా పాక్షిక భాగం సమతలంపై ప్రమాణాన్ని(Scale)కి అనుగుణంగా రూపొందించేందుకు గీయబడిన ఆకృతే (చిత్రం) నక్షం. నక్షను తయారు చేసే విజ్ఞానం మరియు కళకు 'నక్షశాస్త్రం' (Topography) అంటారు వివిధ రకాలు మ్యాప్‌లను కలిపి రూపొందించిన పుస్తకంను అట్లాస్ మరియు నక్ష పుస్తకం అని అంటారు.

భూపటాల రకాలు

మ్యాప్‌లు వాటి ప్రమాణం మరియు ప్రయోజనం ఆదారంగా అనేక రకాలుగా వర్గీకరించబడ్డాయి.


i) ప్రామాణిక ఆధారిత పటాలు: ప్రామాణిక ఆధారంగా మ్యాప్‌లు రెండు రకాలుగా 'విభజింపబడ్డాయి.

(అ) **పెద్దప్రమాణపు నక్షలు:** అతి చిన్న ప్రాంతాన్ని సూచించే పెద్ద స్థాయి మ్యాప్‌లు. వాటిని రెవిన్యూ మరియు స్థళ స్వరూపలుగా విభజించవచ్చు రెవెన్యూ పటాలు వ్యక్తిగత ఆస్తి గురించి సమాచారాన్ని అందిస్తాయి. భూస్వరూప పటాలు (నక్షలు) స్థానం మరియు ప్రాంతం గురించి సమాచారాన్ని చూపుతాయి.



పెద్దప్రమాణపు భూపటం ప్రమాణం: 1:25,000

(ఆ) **చిన్నప్రమాణ పటాలు:** ఇవి విస్తృత ప్రాంతాన్ని సూచిస్తాయి. ప్రపంచం, ఖండాలు, దేశం మొదలైనవి. వీటిలో మ్యాప్‌లు మరియు అట్లాస్ పుస్తకాలు అని రెండు రకాలు.



చిన్న స్థాయి భూపటం

భూపటాలు అట్లాస్ కన్నా పెద్దవి. వీటిని తరగతి గదిలో బోధనోపకరణాలుగా ఉపయోగించవచ్చు. అవి రాజకీయ భాగాలు, భౌతిక లక్షణాలు మొదలైన సామాన్య, ప్రముఖ లక్షణాలను చూపుతాయి.

అట్లాస్‌లోని భూపటాలు చిన్నగా ఉన్నా అది మనకు వివరంగా సమాచారాన్ని ఇస్తుంది.

ii) ఉద్దేశ ఆధారిత భూపటాలు: ఇవి విషయాధార భూపటాలు. వాటిని ఈ కింది విధంగా విభజించవచ్చు.

(అ) **స్వాభావిక భూపటాలు:** ఇవి నైసర్గిక విషయాలకు సంబంధించినవి. భూమి యొక్క భౌతిక లక్షణాలైన పర్వతం, పీఠభూమి, మైదానం, నదిమొదలైన వాటిన చూపిస్తుంది.

(ఆ) **రాజకీయాపటాలు:** ఇవి రాష్ట్రం, దేశం, ఖండం వాటి స్థానం, వైశాల్యం మొదలగు వాటిని చూపిస్తాయి.

(ఇ) **పంపిణీ పటాలు:** ఈ పటాలు భూ వినియోగం, వాతావరణలోని ఉష్ణోగ్రత, వర్షపాతం, జనాభా, నేల, సహజవృక్ష సంపద, పంటలు, ఖనిజాలు, పారిశ్రామిక, రైలు మార్గాలు, రహదారులు, జలమార్గాలు మొదలైన వాటి పంపిణీని అర్థం చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

NOT TO BE REPUBLISHED @KTBS

భూ పటాల లక్షణాలు


తయారు చేసిన మరియు ఉత్తమ మ్యాప్‌లు శీర్షిక, ప్రమాణం, అక్షాంశం వ ఎరియు రేఖాంశం, దిశ మరియు సూచిక వంటి అవసరమైన సమాచారాన్ని కలిగి ఉండాలి.

1. **శీర్షిక:** శీర్షిక ప్రతి భూపటంకు తప్పని సరిగా శీర్షికను, కలిగి ఉండాలి ఇది మనకు ఏమి అవసరమో చెబుతుంది. ఉదా: భారతదేశం యొక్క భౌగోళిక లక్షణాలు, రాజకీయాలు మొదలైనవి.
2. **ప్రమాణం:** భూమిపై రెండు ప్రదేశాల మధ్య దూరాన్ని తెలుకోవడానికి ప్రమాణం మనకు సహాయ పడుతుంది. భూమిపై గల వాస్తవ దూరానికి భూపటంలోని దూరానికి వుండే పరిమాణమే ప్రమాణం. రెండు ప్రదేశాలు చాలా దగ్గరలో వున ్నట్లు అనిపించినా అవి భూమిపై చాలా దూరంగా ఉంటాయి.
3. **అక్షాంశ మరియు రేఖాంశం:** ఇవి ఊహా రేఖాలు భూపటంపై స్థళం యొక్క స్థానం. దూరాలు మరియు దిశలను గుర్తించడం కోసం సహాయపడతాయి.
4. **దిక్కు:** భూపటంలో 'N' అక్షరంలో గుర్తించ బడిన బాణం ద్వారా ఉర్తరం దిశసూచిం చ బడుతుంది. బాణం యొక్క తుది ఉత్తరం వైపు చూపుతుంది. ఉత్తరం వైపుగా ఉన్న గుర్తు ద్వారా ఇతర సంకేతాలను సులభంగా గుర్తించవచ్చు.
5. **సూచిక:** మ్యాప్‌ను సూచించడానికి మరియు గుర్తించడానికి ఉపయోగించే ఏదైన సూచకను 'నక్ష సూచిక' అంటారు. ఇది నక్ష యొక్క ప్రధాన లక్షణం, మ్యాప్‌లో చూపబడిన ప్రతి లక్షణాలను సూచిస్తుంది. వివిధ రంగుల మరియు భౌగోళిక చిహ్నాలు సూచికలో ఉపయోగించబడును. ఉదా– నీలిరంగు సముద్రాలకు, ఆకుపచ్చని రంగు మైదానాలను గుర్తించడం మొదలైనవి.

© KTBS NOT TO BE REPUBLISHED



ఉత్తరదిక్కు నిరూపణ



భూపటి సూచిక

భూపటాల ఉపయోగం: భూపటాలు మనకు అనేక విధాలుగా సహాయ పడతాయి.

- భూపటాలు మనకు నగరాలు, జిల్లాలు, దేశం ఖండం వంటి వాటి స్థలం, దిక్కులు తెలుసుకోడానికి సహాయ పడతాయి.
- భౌతిక లక్షణాలైన పర్వతాలు, పీఠభూమి, ఎడారులు, తీరప్రాంతాలు, ద్వీపాలువంటి వాటిని సూచించడానికి సహాయపడుతుంది..
- ప్రాదేశిక రవాణా (రోడ్డు, రైలు, వాయుమార్గాలు) సౌకర్యాలను తెలుసుకోవడానికి సహాయపడును.
- పంటలు, ఖనిజాలు, పరిశ్రమలు వంటివాటి పంపకాన్ని తెలుసుకోవడానికి సహాయపడును.
- యుద్ధం, రక్షణ సందర్భాలలో సైనికులకు అత్యంత ఉపయోగకరం
- యాత్రికులకు మార్గదర్శనం చేస్తాయి.
- భూపటాలు ప్రముఖ బోధనా, అభ్యసనా సాధనాలు. వీటిని మోయడం సులభం.

©KSEBS NOT TO BE REPUBLISHED

3. భౌగోళిక సంకేతాలు

ఒక సంకేతం అనేది ఒక వస్తువు యొక్క ఊహాకు చిహ్నం. భూపటంలో ఉపయోగించే సంకేతాలు ప్రపంచం మొత్తం ఒకే విధంగా ఉంటాయి. సంకేతాలు విభిన్న సమాచారాన్ని అందిస్తారు.


రంగులు: మీరు మ్యాప్‌ని చూసినప్పుడు మీకు వివిధ రంగులు కనిపిస్తాయి ఈ రంగులు మ్యాప్‌లలో వివిధ రకాల సహజ దృగ్విషయాలను చూపుతాయి. మ్యాప్‌లలో ఉపయోగించే ముఖ్యమైన రంగులు ఏవనగా.

అ) **నీలం:** నీటివనరులనుసూచిస్తుంది. మహాసముద్రం, సముద్రం, సరస్సులు మొదలైనవి.

ఆ) **ఆకు పచ్చ:** నేల మరియు లోతట్టు ప్రాంతాలను చూపుతుంది.

ఇ) **పసుపు:** ఎత్తైన ప్రాంతాలు లేదా మైదానాల కంటే ఎత్తుగా ఉండే నీటి ప్రాంతాలు భాగాలను చూపుతుంది.

ఈ) **బూడిదరంగు:** కొండలు మరియు పర్వతాలపైన ఉన్న తక్కువ భూగాలు, ఎత్తైన భాగాలను సూచిస్తాయి.




రంగు సంకేతాలు

ఉ) **ముదురు గోధుమ రంగు:** ఎత్తైన పర్వాతాలనుసూచిస్తుంది.

ఊ) **తెలుపు లేదా ఊదా రంగు:** మంచు ప్రాంతాలనుసూచిస్తుంది.

ఇవేకాక రాజకీయ చిత్రపటాలలో జిల్లా లేదా రాష్ట్రాలను వెంటనే గుర్తించడానికి వివిధ రంగులతో వాటిని చిత్రించటం జరుగుతుంది.




భోగోళిక సంకేతాలు

NOT TO BE REPUBLISHED @KTRS

గీతలు: చిత్రపటంలో రోడ్డు, రైలు, వాయుమార్గం మొదలైనవాటిని సూచించెందుకు వివిధ రకాల గీతలను వేర్వేరు రంగులతో గీయబడును. నలుపు రంగుతో సరిహద్దులు, ఎరుపురంగులతో రహదారులను సూచించడానికి వీటిని ఉపయోగించబడును.

4. చిత్రపటాన్ని చదవడం

చిత్రపటాన్ని చదివి అర్థం చేసుకోవడానికి కొన్ని అంశాలు తెలిసుండాలి. ఒక అర్థవంతమైన పదాన్ని రాయడానికి మీకు అక్షరమాల ఏవిధంగా తెలియాలో చిత్రంపటం చదవడానికి వివిధ రంగులు, రేఖలు, చిహ్నాలగురించి తెలిసుండాలి.



విశేష సూచన:

ప్రమాణం (మాపకం) ఆధారంగా కలబురగి, బాగలకోట జిల్లా కేంద్రాల మధ్య అంతరం 222కి.మీ. ఉంటుంది.

చిత్రపటాన్ని చదవడం ఒక నైపుణ్యం. మనమంతా చిత్రపటం పైగల స్థలాలు. వివిధ లక్షణాలను అర్థం చేసుకోవడానికి బాగా తెలిసిన సాధారణ సూచనలు కొన్ని తెలిసుండాలి. అవి ఈ విధంగావున్నాయి.

1) **స్థలం గుర్తించడం:** స్థలాలను తెలుసుకోడానికి మనం అక్షాంశం, రేఖాంశాలను తెలుసుకొని వుండాలి.

2) **దిక్కులను గుర్తించడం:** చిత్రపటంపై గల స్థలం దిక్కును తెలుసుకోడానికి ఉత్తరదిక్కు వైపుకు గల బాణం గుర్తును తెలుసుకుంటె మిగిలిన దిక్కులను తెలుసుకోవచ్చు.

3) **స్థలాల మధ్య దూరం తెలుసుకోవడం:** రెండు స్థలాల మధ్య అంతరం తెలుసుకోడానిక చిత్రపటంలో ఇచ్చిన మాపకం ఉపయోగపడుతుంది.

కొత్తపదాలు

భూమి నమూనా (గ్లోబు), చిత్రపటం, భౌగోళిక లక్షణాలు, అట్లాస్, మాపకం, సూచిక, శీర్షిక, చిహ్నం, రవాణా అనుసంధానం.

మీకిది తెలిసివుండాలి

- అత్యంత పురాతనమైన చిత్రపటం బాబిలోనియాలో (క్రీ.పూ. 2300) ఉంటే, గ్రీక్ ఖగోళ శాస్త్రజ్ఞుడు క్లాడియన్ టాలెమిగారి (క్రీ.శ. 90–168) అట్లాస్ మొట్టమొదటిది.
- విశాల ప్రదేశాలను చూపే చిత్రపటాలు చిన్నవిగా వుండి, చిన్న ప్రదేశాలను చూపే చిత్రపటాలు పెద్దవిగావున్నాయి.
- భూగోళశాస్త్ర అధ్యయనంలో చిత్రపటాలు ఉపయోగపడుతాయి. అవి బోధనా సాధనాలు.
- భూమి పైగల ఖచ్చితమైన దూరాన్ని తెలుసుకోడానికి మనం ప్రమాణాన్ని సెం.మీ. నుండి కి.మీ. కు లేదా అంగుళం నుండి మైలుకు పరివర్తించుకోవాలి.
- అయస్కాంత దిక్సూచిలోగల ముల్లు ఎప్పుడూ ఉత్తర దిక్కునే చూపుతుంది.

అభ్యాసాలు

I. కింది ఖాళీని పూరించండి.

1. భూమి మాదిరిని _____ అని పిలుస్తారు.
2. వివిధ రకాల పటాలను కలిపి తయారుచేసిన పుస్తకాన్ని _____ అంటారు.

©KTBS NOT TO BE REPUBLISHED

3. పటాలలో మైదానాలను గుర్తించడానికి _____

4. భూమిపైగల పరికల్పన రేఖలు _____ మరియు _____

II. సమూహాలలో చర్చించి సమాధానాలు చెప్పండి.

5. గ్లోబు యొక్క రెండు ఉపయోగాలు తెలుపండి?

6. చిత్రపటం అనగానేమి?

7. చిత్రపటాల వివిధ రకాలు ఏవి?

8. చిత్రపాటల రెండు ఉపయోగాలను తెల్పండి?

9. అట్లాస్ లేదా చిత్రపటం పుస్తకం అనగానేమి?

10. ప్రమాణం (మాపకం) అనగానేమి?

11. భౌగోళిక సంకేతాలు అనగానేమి?

12. చిత్రపటం యొక్క మూలాంశాలేవి?



కార్యాచరణలు:

- కాగితం, రబ్బరు బంతి లేదా ఇతర వస్తువులతో భూమి నమూనాను తయారుచేయండి.
- వివిధ రకాల చిత్రపటాలతో వాటి ప్రముఖ తేడాలను గుర్తించండి.
- భారతదేశ బాహ్యరేఖా చిత్రపటంలో సరైన రంగులను ఉపయోగించండి.
  - (అ) భారతదేశ భౌగోళిక లక్షణాలు గుర్తించండి.
  - (ఆ) భారతదేశం చుట్టూగల మహా సముద్రాలు, సముద్రాలకు రంగు వేసి, పేర్కొనండి.

✧✧✧✧

NOT TO BE REPUBLISHED @KTBS

అధ్యాయం-11	భూమి స్వరూపం

V6V1K5

పాఠ పరిచయం:

ఈ అధ్యాయంలో భూమిపై దాని వైవిద్యాలు భూస్వరూపాలు- పర్వతం, పీఠభూమి, మైదానం, ఎడారి, దీవులు, వాటి అర్థం, జన్మస్థలం మరియు ప్రాముఖ్యత, ప్రపంచంలోని ప్రధాన సహజ ప్రాంతాల గురించి పరిచయం చేయడం జరిగింది.

సామర్థ్యాలు:

1. భూ స్వరూపాలను అర్థం చేసుకోవడం.
2. భూమిపై గల ప్రధాన భూస్వరూపాలు జన్మస్థలాలు మరియు ప్రాముఖ్యతల గురించి తెలుసుకోవడం.
3. ప్రపంచంలోని ప్రదాన సహజ ప్రదేశాలను తెలుసుకోవడం.

@KTBS NOT TO BE REPUBLISHED

1. ప్రధాన భూస్వరుపాలు

మన చుట్టుపక్కల ఉన్నటువంటి భూమిని ఒకసారి పరిశీలిస్తే భూమి ఉపరితలం అంతా కూడా ఒకే రకంగా లేదని విషయాన్ని తెలుసుకోవచ్చు. కొన్ని స్థలాలలో గల భూభాగం ఎత్తుగా ఉంటే మరికొన్ని ప్రదేశాలలో అది తగ్గుగా, లోతట్టుగా ఉంటుంది. కొన్ని ప్రదేశాల్లో సంపూర్ణంగా సమతలంగా వుంటే మరికొన్ని ప్రదేశాల్లో కొండలు, లోయలతో కూడి ఉంటుంది. మరికొన్ని ప్రాంతాల్లో చాలా లోతట్టుగా ఉంటాయి. దాని వలన అనేక ఉపరితల లక్షణాలను చూడవచ్చు. అవి ఏమనగా పర్వతాలు, కొండలు, లోయలు, మైదానం ఎడారి భూములు మరియు ద్వీపాలు. వివిధ రకాల భూఉపరితలం పై గల లక్షణాలను 'భూ స్వరూపాలని' పిలవడమైనది.

ఏదైనా భౌగోళిక స్వరూపం శాశ్వతం కాదు, అది మార్పు చెందుతూ ఉంటుంది. నీవు చూస్తున్నటువంటి ఏదైనా భౌగోళిక స్వరూపం మూల స్వరూపాన్ని పొంది ఉండదు. భూమి పై గల ఆంతరిక మరియు బాహ్య శక్తుల కార్యకలాపాల వలన మార్పు చెందుతూ ఉంది.

భూస్వరుపాలు మూడు ప్రధాన రకాలుగా విభజించ బడ్డాయి.

అవి:

i. పర్వతాలు, ii. పీఠభూమి మరియు iii. మైదానాలు.


i. పర్వతాలు

పర్వతాలు అత్యంత ప్రముఖమైన మరియు స్ఫూర్తిదాయకమైన రూపాలు అవి భూమి చుట్టపక్కల ప్రాంతాలకంటే ఎక్కువ ఎత్తులో ఉంటాయి మరియు ఎత్తైన భూభాగాలు సముద్ర మట్టానికి వెయ్యి మీటర్ల ఎత్తులో వుండి, వాలులు మరియు శిఖరాలను కలిగి ఉంటాయి. పర్వతం యొక్క ఎత్తైన ప్రదేశంను 'శిఖరం' అంటారు.

కొండ కూడా భూమి సహజమైన ఎత్తైన ప్రదేశం. అయితే ఇవి పర్వతాల మాదరిగా ఎత్తులో వుండవు. కొండలు సామ్యాంగా 600 మీటర్ల ఎత్తులో వుంటాయి. వాటి అంచులు ఏటవాలుగావుండవు.

శిఖరాలు ఉన్న లేదా లేని పర్వతాల వరుసను 'పర్వతగొలుసు' శ్రేణి అంటారు. ఉదా: హిమాలయాలు, (ఆసియా) ఆల్ప్స్ (యూరోప్), ఆ్యండీస్ (ద.అమెరికా), రాకీ (ఉత్తర అమెరిక) మొదలైనవి.

© KSRB NOT TO BE REPUBLISHED



భూమిపైగల వివిధరకాల భూ స్వరూపాలు

పర్వతాల రకాలు

పర్వతాలు సాధారణంగా శిలాస్తరాలు ముడతల ద్వారా జ్వాలాముఖిలాంటి ఆంతరిక శక్తులచే నిర్మాణమై వుంటాయి. అవి కఠిన శిలలచే నిర్మితమై వుంటాయి. పర్వతాలు పురాతన లేదా ఇటీవల నిర్మితమైనాయి. హిమాలయాలు మరియు ఆల్ప్స్ పర్వతాలు ఇటీవల పర్వతాలు. అయితే అపలేషియన్ (ఉత్తర అమెరిక) మరియు ఆరావళి (భారత దేశం) శ్రేణులు ప్రాచీన పర్వతాలు. అత్యంత ఎత్తులో గల పర్వతాలు ఎత్తైన భాగాలు మంచుతో ఆవరించి వుంటాయి.

నిర్మాణాలధారంగా పర్వతాలను మూడు రకాలుగా విభజించవచ్చు. ఒకటి ముడత

అ) పర్వతాలు,

ఆ) ఖండ పర్వతాలు

ఇ) అగ్నిపర్వతాలు.

@KTBS NOT TO BE REPUBLISHED

ఆ) **ముడత పర్వతాలు:** ఇవి శిలా స్థలాలు ముదిరిపోవడం ద్వారా నిర్మాణం అవుతాయి అవి ఎత్తైన పర్వతాలు. ఉదా: హిమాలయాలు మరియు ఆల్ప్స్.

ఆ) **ఖండ పర్వతాలు:** రెండు సమాంతర శిలా స్థరాల మధ్య భాగము పైన ఏర్పడడం ద్వారా నిర్మాణం అవుతాయి. అవి అతి ఎత్తుగా ఉండవు. ఉదాహరణకు సి యర్ర నివెడ (ఉత్తర అమెరికా) మరియు వాస్‌జెస్ (Vasges) (యురోప్).

ఇ) **అగ్ని పర్వతాలు:** ఇవి జ్వాలాముఖి విస్పోట వస్తువుల ద్వారా నిర్మితమవుతాయి వీటి అడుగుభాగం విస్తారంగా ఉండి ఎత్తైన శంఖాకృతి శిఖరాలను కలిగి ఉం టుంది. ఉదాహరణకు జపాన్ లోని ఫ్యూజీయామ మరియు టాంజానియాలోని కిలిమంజారో.

పర్వతాల ప్రాముఖ్యత: పర్వతాలు అనేక ప్రాముఖ్యతను కలిగిన అవి ఏమనగా

- రెండు దేశాల మధ్య సహజ సరిహద్దులను కలిగి ఉంటాయి.
- జల విద్యుత్ శక్తి తయారికి నీటిని అందిస్తాయి.
- నదుల ఉగమ స్థానాలైనవి.
- వాతావరణం పై ఉత్తమ పరిమాణాన్ని ఏర్పరుస్తాయి.
- ఆకర్షణీయమైన దృశ్యాలను కలిగి ఉండి, పర్యాటకానికి అనుకూలంగా ఉంటాయి.
- ప్లాంటేషన్ లకు పూరకంగా ఉంటాయి.

ii. పీఠ భూములు:

ఇవి సమతలిపైన ఉపరితలాలు మరియు ఇరుకైన ప్రదేశాలతో కూడి ఉంటాయి. వీటిని పీఠభూములని కూడా పిలుస్తారు.

సామాన్యంగా పీఠభూములు చుట్టుపక్కల గల ప్రదేశాలు మిగిలిన దానికంటే ఎత్తుగా ఉండి. తక్కువ ప్రమాణం ఏటవాలును కలిగి ఉంటాయి. కొన్ని పీఠభూములు విశాలమైనవి మన భారతదేశంలోని **దక్కన్ పీఠభూమి** అందుకు ఒక ఉదాహరణ అయినది. కొన్ని పీఠభూములు సముద్రమట్టం నుండి అతి ఎక్కువ ఎత్తులో ఉంటాయి. ఉదాహరణకు టిబేట్ పీఠభూమి. ఇది ప్రపంచలోని అతి ఎత్తైన పీఠభూమిపై దీనిని ప్రపంచ పైకప్పు అని కూడా పిలవబడుతుంది.

@KTBS NOT TO BE REPUBLISHED

కొన్ని పీఠభూములు తక్కువ లోతట్టు ప్రదేశంలో కూడా కలవు. పీఠభూములు కఠిన శిలలచే ఏర్పడి ఉంటాయి. అలాంటి శిలలు సమృద్ధిమైన ఖనిజాలతో కూడి ఉంటాయి. కర్ణాటకలోని నైరుతి భాగం పీఠభూమి అయినది.

పీఠభూములు రకాలు:

పీఠభూములను మూడు రకాలుగా విభజించ వచ్చు.

అ) అంతర పర్వత పీఠభూములు,

ఆ) పర్వతపాద పీఠభూములు మరియు

ఇ) ఖండాంతర పీఠభూములు.

అ) **అంతర పర్వత పీఠభూములు:** చుట్టూ పర్వత పర్వతశ్రేణిలచే ఆవరించి బడి ఉంటాయి. ఉదాహరణకు టిబెట్ పీఠభూమి (ఆసియా), బోలీవియా పీఠభూమి (దక్షిణ అమెరికా).

ఆ) **పర్వత పాద పీఠభూములు:** ఒకవైపు పర్వతాలు ఉంది మరొకవైపు మైదానాలు లేదా సాగర సముద్రం తీరాలచే ఆవరించి బడి ఉంటాయి ఉదాహరణకు పెట్టగొనియా పీఠభూమి (దక్షిణ అమెరికా).

ఇ) **ఖండాంతర భూములు:** ఖండాంతర భాగం పైభాగం లేదా శిలా శిలాపాదం చే ఏర్పాటు ద్వారా నిర్మాణం అవుతాయి ఉదాహరణకు వాయువ్య దక్కన్ పీఠభూమి (భారత దేశం).

పీఠభూముల ప్రాముఖ్యత : పీఠభూములు

- ఖనిజ సంపద యొక్క భాండాగారాలు.
- జల విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడతాయి.
- సారవంతమైన నేలలు కలిగి వ్యవసాయానికి అనుకూలంగా వుంటాయి.
- జంతువులు పెంపకం కోసం ఉపయోగపడతాయి.

iii. మైదానాలు:

విశాలమైన సమతలం లేదా హెచ్చు తగ్గులతో గల భూ భాగాలను 'మైదానాలు' అంటారు. ఇవి చాలా ఆర్థిక ప్రాముఖ్యత ఉంది.

©KTRS NOT TO BE REPUBLISHED

చాలా మైదానాలు నదుల ద్వారా ప్రయాణించి, తీసుకొచ్చిన ఒండ్రు, మట్టి మరియు ఇసుక లాంటి వస్తువులు ప్రయాణించడం ద్వారా నిర్మితమైవుంటాయి. మరికొన్ని మైదానాలు హిమనది, పవనాలు మరియు అలల ద్వారా నిర్మితమై వుంటాయి. మీరు నదిలోయలు మరియు సముద్ర తీరాల పొడవుకు అనేక మైదానాలను చూడవచ్చు. ఉదా– గంగా నది మైదానం మరియు దాని ముఖద్వారం.

మైదానాల రకాలు : మూడు రకాల మైదానాలు నిర్మాణ మైదానాలు, కోత మైదానాలు మరియు అవక్షేపణ మైదానాలు.

అ) **నిర్మాణ మైదానాలు :** సముద్రపు అడుగు భాగం పైకి రావడం ద్వారా లేదా ఏదైనా ఒక భాగం తగ్గుదల నిర్మాణాల ఏర్పడటం ద్వారా ఇవి ఏర్పడుతాయి. ఉదా : యునైటెడ్ స్టేట్స్ (యుఎస్ఎ).

ఆ) **కోత మైదానాలు :** పర్వతం మరియు పీఠభూములు కోత మైదానాలుగా మారడంలో తగ్గు మైదానాలు కావడంవలన నిర్మించబడును. ఉదా– సైబీరియా పశ్చిమ భాగం.

ఇ) **అవక్షేపన మైదానాలు :** నది, హిమానీ నదం మరియు గాలి వంటి సహజ ఉపనదుల ద్వారా తీసుకువెళ్ళే ఒండ్రు అవక్షేపాలనుండి నిర్మించ బడ్డాయి.

ఉదా: సింధూ – గంగా మైదానాలు.

@KSEBS NOT TO BE REPUBLISHED

మైదానాల ప్రాముఖ్యత

- సారవంతమైన నేలలు మరియు చదునైన భూములను కలిగి ఉంటాయి.
- వ్యవసాయం మరియు పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడుతుంది.
- రవాణా అనుసంధానం మరియు అభివృద్ధి ప్రోత్సాహకరంగా ఉంది.

నాగరికతలు కేంద్రాలుగా పట్టణాలు మరియు నగరాల అభివృద్ధికి సహకరిస్తాయి.

ఎడారులు: ఉపరితల భౌగోళిక స్వరూపాలైన పర్వతాలు, పీఠభూములు మరియు మైదానాలు పరస్పరం భిన్నమైనవి. వాతావరణం లోని ప్రభావం వలన ఎడారి భూములు ఏర్పడుతాయి. ఇవి పగటి పూట అత్యంత వేడిగా మరియు రాత్రిపూట అత్యంత చల్లగా ఉంటాయి. అతి తక్కువ వర్షపాతం, అదికూడా పొడిగా ఉంటుంది. అందువలన ''ఎడారి ఒక విశాలమైన పొడి ప్రదేశం''. భూమిపై ఐదులో ఒక భాగం ఎడారులచే ఆవరించబడింది. ఎడారులు శిలామయ లేదా ఇసుక దిబ్బలుగా ఉండవచ్చు. అంటార్కిటిక మరియు యూరోప్‌లను మినహాయిస్తే మిగిలిన ఖండాలలో ఎడారులు కలవు. సహారా ఎడారి ప్రపంచంలోనే అత్యంత విశాలమైన ఎడారి ప్రదేశం.

కొన్ని ఎడారులలో ఓయాసిస్‌లు కలవు. ఎడారులలోని కొన్ని ప్రదేశాలలో భూగర్భజలాలు చెలిమి రూపంలో బయటకు రావడాన్ని ఓయాసిస్ అంటారు. ఇది అక్కడ మొక్కల పెరుగుదల మరియు మానవ వసతుల అభివృద్ధికి సహాయ పడును.

ఎడారుల ప్రాముఖ్యత : ఎడారులలో సంచార ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. తమ పశువులతో అటూ ఇటూ తిరుగుతారు. ఎడారి నేల అంత సారవంతమైనదికాదు. నీరు అందు బాటులో ఉన్న చోట పంటలు పండించుకోవచ్చు. ఉదా–ఈజిప్ట్‌లోని నైలు నదిలోయ కొన్ని ఎడారులు గొప్ప ఖనిజసంపదను కలిగి ఉన్నాయి. ఉదా–సౌదీ అరేబియా నిక్షేపాలు కువైట్లో పెట్రోలియం మొదలైనవి.




ఎడారి



ఒయాసిస్

దీవులు : ద్వీపం అంటే సముద్రం, మహాసముద్రం, సరస్సు లేదా నది చుట్టూ ఆవరించి ఉన్న చిన్న భూభాగం. ఇది ఒక విధమైన భూస్వరూపం. అతి చిన్న ద్వీపాలను చిరుద్వీపం (Islets) అంటారు. నది మరియు సరోవరాలు (సరస్సు) మధ్యగల ద్వీపాలను 'దివిపిసీమ'లని పిలుస్తారు. భౌగోళిక దృష్టిలో ద్వీపాల సమూహాన్ని 'ద్వీపస్తోమ' (సమూహం) అంటారు ఉదా: టియర్–డెల్ ఫాగో, ఇండోనేషియా.

© TBS NOT TO BE REPUBLISHED




ద్వీపాలు

ద్వీపాల-రకాలు: ద్వీపాలలో రెండు ప్రధాన రకాలున్నాయి. ఖండాంతర ద్వీపాలు మరియు మహా సముద్రదీపాలు. ఖండలోని ప్రధాన భూభాగం నుండి వేరు చేయ బడినవి ఖండాంతర ద్వీపాలు. **ఉదా:** గ్రీన్ ల్యాండ్, ఐస్లాండ్ ద్వీపాలు మొదలైనవి. మహాసముద్రాల మధ్యలో మహాసముద్ర ద్వీపాలు ఎక్కువగా, ఏర్పడి వుంటాయి. కాబట్టి వాటిని అగ్నిపర్వతాలు అంటారు. **ఉదా:** సుమత్రా. పగడపు దిబ్బలను పగడపు దీవులు అంటారు. ఉదా-లక్షద్వీప.


అండమాన్-నికోబార్ మరియు లక్షదీవులు భారతదేశంలోని ప్రధాన ద్వీపాలు, కర్ణాటక తీరంలో కొన్ని ద్వీపాలు కూడా ఉన్నాయి. **ఉదా:** సెయింట్ మేరీస్ ద్వీపం (కొబ్బరి ద్వీపం) మొదలైవి.

ద్వీపాల ప్రాముఖ్యత: దీవులు చాలా అనుకూలమైన వాతావరణాన్ని కలిగి ఉంటాయి మరియు ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రాలు. ఇక్కడ చేపలు పట్టడం ప్రజల ప్రధాన వృత్తి.

© KTBS NOT TO BE REPUBLISHED

2. ప్రపంచంలోని ప్రధాన సహజ ప్రాంతాలు

అర్థం: ఒకే రకమైన సహజ లక్షణాలగల భాగాలను కలిపి సహజ ప్రాంతాలు అంటారు. ప్రతి సహజ ప్రాంతం దాని స్వంత ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటుంది. వాతావరణం ఉపరితల లక్షణం, నేల, వృక్ష సంపద, మానవుని వృత్తి మొదలైనవి ప్రముఖ లక్షణాలు. ఇవి ఒకే ప్రదేశంలో గల వ్యత్యాసం వేర్వేరు ప్రాంతాల వ్యత్యాసం కంటే తక్కువుగా ఉంటుంది. అయితే అటువంటి ప్రాంతాల మధ్య ఖచ్చితమైన సరిహద్దులు వుండవు. వాటి వైశాల్యం మరియు పరిధిని అందాజు చేయవచ్చు.



ప్రపంచంలోని సహజ ప్రాంతాలు

@KVBS NOT TO BE REPUBLISHED

ప్రాముఖ్యత: ప్రపంచంలో వివిధ ప్రాంతాల సహజ వాతావరణాన్ని పోల్చడానికి మాన వ ప్రతిస్పందనను అర్థం చేసుకోవడానికి సహజ ప్రాంతాల అధ్యయనం చాల ఉపయోగకరంగా ఉంటుంది.

రకాలు: అత్యంత ముఖ్యమైన నిర్ణయాధికారం వాతావరణం పై ఆధారపడి ఉంటుంది. భూమి ఉపరితలాన్ని అనేక సహజ ప్రాంతాలుగా విభజించబడింది. ప్రధాన సహజ ప్రాంతాలు ఇలా ఉన్నాయి.

1) భూమధ్య రేఖా వృత్త ప్రదేశం లేదా అమెజాన్ ప్రదేశం.
2) ఉష్ణమండల గడ్డి భూమి లేదా సూడాన్ నమూనా
3) ఉష్ణమండల ఋతుపవన ప్రదేశాలు
4) ఉష్ణమండల సముద్ర తీర ప్రదేశం
5) ఉష్ణమండల ఎడారి ప్రాంతాలు లేదా సహరా మాదరి
6) సమశీతోష్ణమండల ఎడారి ప్రాంతాలు
7) మెడిటరేనియన్ ప్రాంతాలు

8) వెచ్చని సమ శీతోష్ణ మండల తూర్పు తీర ప్రదేశాలు (చైనా పశ్చిమ యూరోప్ మాదరి)

9) శీతల సమశీతోష్ణ మండల సముద్ర ప్రాంతాలు. (పశ్చిమ యూరోప్ మాదరి)

10) సమశీతోష్ణ వలయ గడ్డి భూములు (ప్రయరీలు మాదరి).

11) శీతల సమశీతోష్ణ వలయ తూర్పు తీరప్రదేశాలు. (సెయింట్ లారెన్స్ మాదరి)

12) చల్లని ఖండాంతర లేదా టైగా ప్రాంతాలు.

13) టండ్రా ప్రదేశాలు లేదా శీతల ఎడారులు

కొత్తపదాలు

భూమి నమూనా (గ్లోబు), చిత్రపటం, భౌగోళిక లక్షణాలు, అట్లాస్, మాపకం, సూచిక, శీర్షిక, చిహ్నం, రవాణా అనుసంధానం.

మీకిది తెలుసుండనీ:

- ❖ ఎవరెస్ట్ పర్వతం, ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం.
- ❖ ఆఫ్రికలోని పీఠభూమి బంగారం మరియు వజ్రాల గనులకు ప్రసిద్ధి చెందినది.
- ❖ గంగానది ముఖద్వారా భూమి ప్రపంచంలోనే అతి పెద్దది మరియు దానిని సుందర్బన్ అనిపిలుస్తారు.
- ❖ సమశీతోష్ణ మండలంలోని గడ్డి భూముల్లో ఆఫ్రికాలో స్టెప్పీలు, ఉత్తర అమెరికాలో ప్రయరీలు, దక్షిణ అమెరికాలో పంపాస్, ఆస్ట్రేలియాలో డౌన్స్ మరియు దక్షిణ ఆఫ్రికాలో వెల్డ్స్ అని పిలుస్తారు.

భారతదేశ వాయువ్య భాగంలో ఉష్ణవలయ థార్ ఎడారి కలదు.

© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

I. కింది ఖాళీని పూరించండి.

1. భూమి యొక్క పై పొరలను _____ అని అంటారు.
2. పర్వతపు అత్యంత ఎత్తైన శిఖరాన్ని _____ అంటారు.

3. హిమాలయ పర్వతం _____ రకమైన పర్వాతానికి ఉదాహరణ.

4. ఎడారులలో భూగర్భజలం చెలిమి రూపంలో బయటికి రావడాన్ని _____ అంటారు

5. నమలమైన పైభాగం మరియు నిరూరు ప్రక్కలతో కూడిన ప్రదేశాన్ని _____ అంటారు.

II. సమూహాలలో చర్చించి సమాధానాలు చెప్పండి.

6. పర్వతాలు అంటే ఏమిటి?

7. పర్వతశ్రేణి అంటే ఏమిటి?

8. పీఠభూమి అంటే ఏమిటి?

9. ప్రపంచంలో ఎత్తైన పీఠభూమి ఏది?

10. మైదానాలు అంటే ఏమిటి?

11. ఎడారి అంటే ఏమిటి?

12. భారతదేశానికి చెందిన ఏదైన ద్వీపం పేరు చెప్పండి?

13. సహజ స్వరూపాలు అనగానేమి?



కార్యాచరణాలు:

- వివిధ రకాల భూస్వరూపాల నమూనాలను తయారు చేయండి.
- ప్రపంచంలోని ప్రధాన పర్వతాలు, లోయ మరియు మైదానాల ఛాయా చిత్రాలను సేకరించండి.
- ప్రపంచపటంలో వివిధ ఖండాలలో కనిపించే ప్రముఖ పర్వతలు, పీఠభూమి మరియు మైదానాలను మీ ఉపాధ్యాయుల సహాయం తో గుర్తించండి.

NOT TO BE REPUBLISHED @KTBS